Published by Telangana

TS-25-0034017

# సత్యమేవ జయతే

తెలుగు దినపత్రిక

- ధర్మం నిలబడాలి, సత్యం గెలవాలి, సత్యం మాత్రమే గెలవాలి జైహింద్

సంపుటి : 01 సంచిక : 220 ప్రచురణ : తెలంగాణ, ఎడిటర్ : జె. భాస్కర్, సోమవారం 08-09-2025 పేజీలు : 12 వెల : 2/-

**విలేకరులు కావలెను**

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా "సత్యమేవ జయతే" తెలుగు దినపత్రికలో బ్యూరో మండలాల రిపోర్టర్గా పనిచేయుటకు జిల్లాల నియోజకవర్గ స్థాయిలో ఉత్సవంతులు అయిన యువతి యువకులు కావలెను కొత్త వారికి మరియు అనుభవం ఉన్నవారికి అవకాశం ఇవ్వబడును. రిపోర్టర్లుగా అపాయింట్మెంట్ అయిన తర్వాత వారికి లైన్ అకౌంట్ కూడా ఇవ్వబడును. సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ 9959479375

## స్థానిక సమరమే లక్ష్యం.. 15న కామారెడ్డిలో కాంగ్రెస్ భారీ బహిరంగ సభ




2లో

- బీసీలకు 42 శాతం రిజర్వేషన్లపై విజయోత్సవ వేడుక
- హాజరుకానున్న రాహుల్ గాంధీ, ఖర్గే, సీఎం సిద్ధరామయ్య

## రాహుల్ మాట వింటే దేశం నాశనమే..



2లో

- కేంద్రమంత్రి గిరిరాజ్ సింగ్ సంచలన వ్యాఖ్యలు
- శ్రీనగర్లో అశోక చక్రం ఫలకం ధ్వంసంపై రాజకీయ దుమారం
- రాహుల్ గాంధీ వల్లే దేశంలో అస్థిరత అంటూ గిరిరాజ్ సింగ్ ఆరోపణ

## కామారెడ్డిలో ఈ నెల 15న బిసి సభ నిర్వహించనున్నాం: మహేశ్ గౌడ్




2లో

# ఫిరాయింపు ఎమ్మెల్యేలకు స్పీకర్ నోటీసులు...

- రేవంత్ రెడ్డి కీలక సమావేశం
- సీఎం రేవంత్ రెడ్డితో భేటీ అయిన ఫిరాయింపు ఎమ్మెల్యేలు
- బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్లో చేరిన ఎమ్మెల్యేలకు స్పీకర్ నోటీసులు
- అనర్హత వేటుపై తదుపరి కార్యాచరణపై కీలక చర్చలు
- సమావేశానికి గైర్హాజరైన ఎమ్మెల్యే కడియం



తెలంగాణలో పార్టీ ఫిరాయింపుల వ్యవహారం మరోసారి వేడెక్కింది. బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్లో చేరిన ఎమ్మెల్యేలకు అసెంబ్లీ స్పీకర్ అనర్హత నోటీసులు జారీ చేసిన నేపథ్యంలో, ముఖ్యమంత్రి ఎ. రేవంత్రెడ్డి వారితో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఆదివారం జరిగిన ఈ భేటీలో తదుపరి అనుసరించాల్సిన వ్యూహంపై ఆయన సుదీర్ఘంగా చర్చించారు.

బీఆర్ఎస్ను వీడి కాంగ్రెస్ పార్టీలో చేరిన 10 మంది ఎమ్మెల్యేలకు స్పీకర్ నోటీసులు పంపిన విషయం తెలిసిందే. ఈ నోటీసులపై వివరణ ఇచ్చేందుకు తొలుత ఎమ్మెల్యేలు వారం రోజుల గడువు కోరారు. ఆ గడువు ముగియడంతో తదుపరి కార్యాచరణను నిర్ణయించుకునేందుకు వారంతా ముఖ్యమంత్రిని కలిశారు. అయితే, ఈ సమావేశానికి ఎమ్మెల్యే కడియం శ్రీహరి మినహా మిగిలిన తొమ్మిది మంది హాజరయ్యారు. ఇటీవల పార్టీ ఫిరాయింపులపై సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పు ఈ పరిణామాలకు మరింత ప్రాధాన్యతను చేకూర్చింది. ఈ నేపథ్యంలో స్పీకర్ నోటీసులను న్యాయపరంగా ఎలా ఎదుర్కోవాలి, ఎలాంటి వివరణ ఇవ్వాలనే అంశాలపై ఈ సమావేశంలో ప్రధానంగా చర్చ జరిగినట్లు సమాచారం



## జపాన్ ప్రధాని షిగేరు ఇషిబా రాజీనామా

టోక్యో : జపాన్ ప్రధాని షిగేరు ఇషిబా తమ పదవికి రాజీనామా చేశారు. ఈ మేరకు ఆయన తమ నిర్ణయాన్ని ఆదివారం ప్రకటించారు. జులైలో జరిగిన పార్లమెంటరీ ఎన్నికలలో అధికార లిబరల్ డెమోక్రాటిక్ పార్టీ (ఎల్డిపి) పరాజయం చెందింది. అప్పటి నుంచి కూడా ఆయనపై పార్టీ వర్గాల నుంచి ఒత్తిడి వస్తోంది. పరాజయానికి బాధ్యత వహించాలని పట్టుపడుతున్నారు. గత ఏడాది ఫుమియో కిషిదా రాజీనామా తరువాత జరిగిన అధికార పార్టీలో జరిగిన అంతర్గత ఎన్నికలలో విజయం సాధించి నేత అయిన ఇషిబా అక్టోబర్ నుంచి ఈ బాధ్యతలలో ఉన్నారు. అయితే జులైలో జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో పార్టీ ఓడింది. మైనార్టీ ప్రభుత్వం సాగుతోంది. ఈ దశలో అప్పటి నుంచి కూడా ఆయన రాజీనామాకు డిమాండ్ పెరుగుతూ వస్తోంది. ఉన్నట్టుండి పదవికి రాజీనామా చేస్తే రాజకీయ శూన్యత ఏర్పడుతుందని, దేశంలోనూ వెలుపల నుంచి కూడా తలెత్తిన కీలక సవాళ్లను తట్టుకోవడం కష్టం అవుతుందని చెపుతూ ఆయన జులై నుంచి కూడా రాజీనామాకు ససేమిరా అంటూ వచ్చారు. సోమవారమే పార్టీ కీలక భేటీ జరగాల్సి ఉంది. పార్టీ నాయకత్వానికి ముందస్తు ఎన్నికలు జరపాలా? లేదా ఆయనకు వ్యతిరేకంగా అవిశ్వాసం తీసుకురావాలా? అనేది ఈ భేటీలో నిర్ధారించాలని నిర్ణయించారు. అయితే ముందురోజే ఆయన తమ పదవికి

మిగతా 2లో



## పారిశుధ్య కార్మికుడు మృతి.. రూ.50 లక్షల ఎక్స్గ్రేషియా చెల్లించాలని కెటిఆర్ డిమాండ్

హైదరాబాద్: ములుగు మున్సిపాలిటీలో పనిచేస్తూ పెండింగ్ వేతనం రాకపోవడంతో కార్మికుడు మైదం మహేశ్ పురుగుల మందు తాగి ఇటీవల మృతిపై బిఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ ఆరా తీశారు. ఈ మేరకు రెడ్కో మాజీ చైర్మన్ ఏరువ సతీశ్రెడ్డి కెటిఆర్ ఆదేశాల మేరకు ఆదివారం మాధవరావుపల్లిలోని మృతుని ఇంటికి చేరుకొని పరామర్శించారు. అంతకు ముందు కెటిఆర్ పారిశుధ్య కార్మికుడి మరణం పైన తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ఐదు నెలలుగా జీతాలు అందక ములుగు మున్సిపాలిటీలో పనిచేస్తున్న కార్మికుడు మహేష్ ఆత్మహత్య చేసుకోవడం అత్యంత బాధాకరం అని, ఇది ముమ్మాటికీ ప్రభుత్వ హత్యే అని పేర్కొన్నారు. కార్మికులక

మిగతా 2లో



## ఉప రాష్ట్రపతికి నో సాలరీ..!

న్యూఢిల్లీ : ఉప రాష్ట్రపతి పదవికి దేశంలోనే రెండో అత్యున్నత రాజ్యాంగ అధికారిక పీఠంగా ఉంది. అయితే ఈ గౌరవప్రదమైన హోదాలోని వారికి భత్యాలు తప్పితే జీతం ఉండదు. దేశంలో ఇతర పదవులతో పోలిస్తే నెలనెల జీతం దక్కని పదవి ఇదొక్కటే అయింది. ఈ నెల 9వ తేదీన దేశ ఉపరాష్ట్రపతి పదవికి ఎన్నిక జరుగుతుంది. ఎన్డిఎ అభ్యర్థిగా సిపి రాధాకృష్ణన్, ప్రతిపక్షాల అభ్యర్థిగా జస్టిస్ పి సుదర్శన్ రెడ్డి బరిలో ఉన్నారు. ఈ దశలో ఈ పీఠంలోని వారు పొందే ఆర్థిక ప్రయోజనాల విషయం ప్రస్తావనకు వచ్చింది. ఉప రాష్ట్రపతి పదవి హోదా ద్వారా జీతం అందకపోయినప్పటికీ ఈ స్థానంలో ఉండే వారు ఎగువ సభ రాజ్యసభ్య ఎక్స్ అఫియో ఛైర్మన్గా జీతం పొందుతారు. ఉప రాష్ట్రపతి రాజ్యసభ సారథ్య బాధ్యతలలో ఉంటూ ఎంత జీతం పొందాలి. ఎటువంటి అలవెన్స్లకు అర్హులు అనే విషయం ఖరారు అవుతుంది. 1953 ఆఫీసర్స్ ఆఫ్ పార్లమెంట్ యాక్ట్ నిబంధనల పరిధిలో వీటిని ఖరారు చేస్తారని అధికారులు తెలిపారు. హోదా పరంగా ఉప రాష్ట్రపతి పదవి

మిగతా 2లో

## ట్రంప్ దుందుడుకు చర్యలు... ఐటీ సంస్థలకు కేంద్రం భరోసా



2

- అమెరికా ఔట్సోర్సింగ్పై ట్రంప్ విధానాలతో ఐటీ రంగంలో ఆందోళన
- రంగంలోకి దిగిన కేంద్రం..

## రష్యా క్యాన్సర్ వ్యాక్సిన్ సిద్ధం

2



# పారిశుద్ధ్య కార్మికుడు మృతి.. రూ.50 లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని కెటిఆర్ డిమాండ్

౦ కనీసం నెలనెలా జీతాలు కూడా చెల్లించలేని దుస్థితిని తెచ్చినందుకు ముఖ్యమంత్రి, మంత్రి సీతక్క క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. ములుగు నియోజకవర్గంలో జరిగిన ఈ దారుణ ఘటనకు మంత్రి సీతక్కతోపాటు.. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డే పూర్తి బాధ్యత వహించాలని అన్నారు. బాధితుడి కుటుంబాన్ని ఆదుకోవాల్సిందిపోయి, మంచినీళ్లు అనుకుని పురుగుల మందు తాగి మరణించారని ఓ వీడియాను సృష్టించి ప్రచారం చేసుకోవడం మరో దుర్మార్గం అని మండిపడ్డారు. ఇలాంటి చర్యలతో ప్రభుత్వ ఘోర వైఫల్యాన్ని, చేతకానితనాన్ని ప్రజాక్షేత్రంలో కప్పిపుచ్చలేరని అధికారపక్షానికి చెందిన నేతలు గుర్తుపెట్టుకోవాలని హెచ్చరించారు. ప్రతినెలా ఒకటో తేదీన వేతనాలు చెల్లిస్తామని ఎన్నికల్లో హామీ ఇచ్చి, నెలల తరబడి పెండింగ్ పెడితే పేద కార్మికులు ఎలా బతకాలో ముఖ్యమంత్రి, మంత్రి సమాధానం చెప్పాలని అడిగారు. మృతుని కుటుంబానికి వెంటనే 50 లక్షల రుపాయల ఎక్స్ గ్రేషియాతోపాటు.. అతని భార్యకు ప్రభుత్వ ఉద్యోగం ఇచ్చి ఆదుకోవాలని కోరారు. లేకపోతే బిఆర్ఎస్ పక్షాన బాధితుని కుటుంబంతోపాటు, కార్మికులకు న్యాయం జరిగే వరకూ పోరాటం కొనసాగిస్తామని హెచ్చరించారు. మృతుని కుటుంబం వద్దకు వెళ్లి పరామర్శించిన పార్టీ నేతలు, మహేష్ తల్లితో కెటిఆర్‌తో ఫోన్‌లో మాట్లాడించారు. ఈ సందర్భంగా కెటిఆర్ మైదం మహేశ్ చనిపోవడానికి గల కారణాలను మృతుని తల్లిని అడిగి తెలుసుకున్నారు. గత 6 నెలలుగా వేతనం రాకపోవడంతో మనస్థాపంలో మృతి చెందాడని ఆమె కెటిఆర్‌కు తెలిపారు. జీతం కోసం తిరిగి తిరిగి బాధకు గురైన తన కొడుకు మున్సిపాలిటీ వాళ్ళు స్మశాన వాటిక కోసం ఇచ్చిన గడ్డి మందును తాగి చనిపోయారని చెప్పారు. మహేష్ తల్లి మాటలు విన్న కెటిఆర్ మనసు చెలించిపోయి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. కుటుంబానికి బిఆర్ఎస్ పార్టీ తరుపున అండగా ఉంటామని హామీ ఇచ్చారు. కెసిఆర్ తరుపున ముగ్గురు ఆడబిడ్డలను ఆదుకుంటామని, పార్టీ తరుపున పిల్లల పేర్లపై ఆర్థిక సాయం అందిస్తామని చెప్పారు. రెండు రోజుల్లో సతీశ్‌రెడ్డితో సాయం అందిస్తానని, అధైర్యపడవద్దని ధైర్యం చెప్పారు. గతంలో ఇలాంటి ఇబ్బందులు ఉండేవా..? అని కెటిఆర్ అడిగిన క్రమంలో మహేశ్ తల్లి గతంలో ఇలా జీతం ఇబ్బందులు లేవని, ఆరు నెలల నుండి తన కొడుకు చేసిన కష్టం పైసల కోసం గోస పడ్డాడని తెలిపారు. ఇచ్చిన మాట ప్రకారం కెటిఆర్ ఆదేశాల మేరకు పార్టీ తరుపున సాయం అందిస్తామని, మహేశ్ కుటుంబానికి న్యాయం జరిగే వరకు ప్రభుత్వంతో కొట్లాడుతామని సతీష్ రెడ్డి తెలిపారు. ఆయన వెంట బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు సానికొమ్ము రమేశ్‌రెడ్డి, నాయకులు పోరిక పోమానాయక్, వేముపల్లి భిక్షపతి, పోరిక విజయ్‌రామ్‌నాయక్, గజ్జి నగేశ్, కోగిల మహేశ్, ఆకుతోట చంద్రమౌళి, గరిగె రఘు తదితరులు ఉన్నారు.

# ట్రంప్ దుందుడుకు చర్యలు... ఐటీ సంస్థలకు కేంద్రం భరోసా

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఔట్‌సోర్సింగ్‌పై కఠిన వైఖరి అవలంబించవచ్చనే భయాలు పెరుగుతున్న నేపథ్యంలో భారత్ కేంద్ర ప్రభుత్వం అప్రమత్తమైంది. సుమారు 300 బిలియన్ డాలర్ల విలువైన దేశీయ టెక్నాలజీ పరిశ్రమను, దానిపై ఆధారపడిన లక్షలాది ఉద్యోగాలను కాపాడేందుకు కేంద్ర ప్రభుత్వం పక్కా వ్యూహంతో ముందుకు వెళుతున్నట్లు కేంద్ర రైల్వే, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ స్పష్టం చేశారు. ఐటీ ఉద్యోగుల భవిష్యత్తుకు ఎలాంటి ముప్పు వాటిల్లకుండా చూసేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నామని ఆయన భరోసా ఇచ్చారు.
అమెరికాలోని ట్రంప్ మద్దతుదారులు 'మేక్ అమెరికా గ్రేట్ ఎగైన్ (%హీూ+ూ%)' నినాదంతో అవుట్‌సోర్సింగ్‌కు వ్యతిరేకంగా గళం విప్పుతున్నారు. దీనిపై ఓ జాతీయ మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో అశ్విని వైష్ణవ్ స్పందించారు. "భారత్‌లో గ్లోబల్ కేపబిలిటీ సెంటర్లు (జీసీసీలు), భారీ సేవా కార్యకలాపాలు నిర్వహిస్తున్న బహుళజాతి సంస్థలతో మేం నిరంతరం సంప్రదింపులు జరుపుతున్నాం. అదే సమయంలో అమెరికా, యూరప్, జపాన్, ఆగ్నేయాసియా దేశాల ప్రభుత్వాలతోనూ చర్చిస్తున్నాం. అత్యున్నత నాణ్యతతో కూడిన ఉపాధిని అందిస్తున్న ఈ కీలక పరిశ్రమ చెక్కుచెదరకుండా, మరింత వృద్ధి చెందేలా చూడటమే మా లక్ష్యం" అని ఆయన వివరించారు.
ఇటీవల, ట్రంప్ వాణిజ్య సలహాదారు పీటర్ నవారో చేసిన వ్యాఖ్యలు ఈ ఆందోళనలకు మరింత ఆజ్యం పోశాయి. విదేశీ రిమోట్ వర్కర్లపై టారిఫ్‌లు (పన్నులు) విధించాలని, అమెరికాకు రిమోట్‌గా సేవలు అందించే దేశాలు కూడా వస్తువుల మాదిరిగానే పన్నులు చెల్లించాలని ఆయన సోషల్ మీడియాలో పేర్కొన్నారు. ఇది నేరుగా భారతదేశ విదేశీ మారకద్రవ్య ఆర్జనపై తీవ్ర ప్రభావం చూపే ప్రమాదం ఉంది. ఈ నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం అప్రమత్తమైంది. భారత ఐటీ సేవల రంగంలో ప్రస్తుతం 56 లక్షల మందికి పైగా ఉద్యోగులు పనిచేస్తున్నారు. దేశ ఎగుమతి ఆదాయంలో ఈ రంగం వాటా చాలా కీలకం. అయితే, కేవలం సేవల ఎగుమతులపైనే ఆధారపడకుండా ప్రభుత్వం ప్రత్యామ్నాయ మార్గాలను కూడా బలోపేతం చేస్తోందని మంత్రి వైష్ణవ్ తెలిపారు. "దేశీయంగా ఎలక్ట్రానిక్స్ తయారీ రంగాన్ని శక్తిమంతం చేస్తున్నాం. స్మార్ట్‌ఫోన్ల తయారీలో మన వాటా గణనీయంగా పెరిగింది. ఎలక్ట్రానిక్స్‌కు సంబంధించిన అన్ని పరికరాలను ఒక్కొక్కటిగా దేశంలోనే తయారు చేసేలా సరఫరా గొలుసును స్థానికీకరిస్తున్నాం" అని ఆయన అన్నారు. ప్రస్తుతం ఉన్న ఐటీ ఉద్యోగాలను కాపాడుకుంటూనే, దేశంలోని నైపుణ్యం కలిగిన యువతకు తయారీ రంగంలో కొత్త అవకాశాలు సృష్టించడమే తమ ద్వంద్వ వ్యూహమని ఆయన స్పష్టం చేశారు. ప్రముఖ ఐటీ పరిశ్రమల సంస్థ నాస్కామ్ అంచనాల ప్రకారం, ఈ ఆర్థిక సంవత్సరంలో భారత టెక్నాలజీ రంగం 5.1 శాతం వృద్ధితో 282.6 బిలియన్ డాలర్ల ఆదాయాన్ని ఆర్జించనుంది. 2026 ఆర్థిక సంవత్సరం నాటికి ఇది 300 బిలియన్ డాలర్ల మైలురాయిని దాటుతుందని అంచనా. ఈ రంగంలో కొత్తగా 1,26,000 ఉద్యోగాలు కూడా రానున్నాయని నాస్కామ్ తన నివేదికలో పేర్కొంది.

# స్థానిక సమరమే లక్ష్యం.. 15న కామారెడ్డిలో కాంగ్రెస్ భారీ బహిరంగ సభ

త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని, బీసీ ఓటు బ్యాంకును తమ వైపు తిప్పుకోవడానికి అధికార కాంగ్రెస్ పార్టీ భారీ ప్రణాళిక రచించింది. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించే దిశగా ప్రభుత్వం తీసుకున్న చర్యలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లేందుకు ఈ నెల 15న కామారెడ్డిలో 'బీసీ డిక్లరేషన్ విజయోత్సవ సభ'ను అత్యంత ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించాలని నిర్ణయించింది. ఈ సభ ద్వారానే స్థానిక ఎన్నికల ప్రచారానికి శంఖారావం పూరించాలని భావిస్తోంది. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ, పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్, కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్యలను ముఖ్య అతిథులుగా ఆహ్వానించనున్నారు. లక్ష మందికి పైగా జనసమీకరణ చేసి, ఈ సభను విజయవంతం చేయాలని రాష్ట్ర నాయకత్వం లక్ష్యంగా పెట్టుకుంది. సభా నిర్వహణ ఏర్పాట్లపై చర్చించేందుకు శుక్రవారం రాత్రి హైదరాబాద్‌లో ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ నివాసంలో ముఖ్య నేతలు సమావేశమయ్యారు. ఈ భేటీలో పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్, మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, సీతక్క పాల్గొని జన సమీకరణ, సభా ఏర్పాట్లపై చర్చించారు. దీనికి కొనసాగింపుగా ఆదివారం కామారెడ్డి పట్టణంలో మరో ముఖ్యమైన సన్నాహక సమావేశం జరగనుంది. ఈ సమావేశంలో ఉమ్మడి నిజామాబాద్ జిల్లాతో పాటు సమీపంలోని కరీంనగర్, మెదక్, సిద్దిపేట జిల్లాల మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, డీసీసీ అధ్యక్షులు పాల్గొంటారు. అనంతరం పీసీసీ అధ్యక్షుడు, మంత్రులు సభ నిర్వహణకు అనువైన స్థలాన్ని పరిశీలించనున్నారు. గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్‌పై కామారెడ్డి నుంచి రేవంత్ రెడ్డి పోటీ చేశారు. ఆ సమయంలో కామారెడ్డిలో జరిగిన కాంగ్రెస్ సభలోనే కర్ణాటక సీఎం సిద్ధరామయ్య 'బీసీ డిక్లరేషన్' ప్రకటించారు. అధికారంలోకి వస్తే కులగణన చేపట్టి, బీసీలకు రిజర్వేషన్లు పెంచుతామని హామీ ఇచ్చారు. ఆ హామీకి అనుగుణంగానే, రాష్ట్రంలో కులగణన చేపట్టి బీసీ రిజర్వేషన్లను 42 శాతానికి పెంచుతూ ప్రభుత్వం ఆర్డినెన్స్‌ను గవర్నర్ ఆమోదానికి పంపింది. ఏ వేదికపై అయితే హామీ ఇచ్చారో, అదే వేదికపై నుంచి విజయోత్సవ సభ జరపడం ద్వారా బీసీ వర్గాలకు బలమైన సందేశం పంపవచ్చని కాంగ్రెస్ భావిస్తోంది.

# కాంగ్రెస్ పాలనలో దీనస్థితికి గురుకులాలు: హరీష్ రావు



హైదరాబాద్: కాంగ్రెస్ పాలనలో గురుకుల విద్యావ్యవస్థ దీనస్థితికి చేరడం శోచనీయం అని మాజీ మంత్రి, బిఆర్ఎస్ ఎంఎల్ఎ హరీష్‌రావు పేర్కొన్నారు. విష జ్వరాలు, పాముకాట్లు, ఎలుక కాట్లు, కుక్కకాట్లు, ఫుడ్ పాయిజనింగ్‌తో విద్యార్థులు ఆస్పత్రుల పాలై ప్రాణాలు కోల్పోయే పరిస్థితి దాపురించిందని ఎక్స్ వేదికగా ఆగ్రహం వ్యక్తం చేశారు. గురుకులాల్లో పనిచేస్తున్న 2500 మంది కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ సిబ్బందికి రెండు నెలల నుంచి జీతాలు ఇవ్వని దుస్థితి ఉందని అన్నారు. ఉపాధ్యాయుల దినోత్సవం నాడు ఆడంబరంగా ప్రకటనలు చేయడం కాదు..ముందు వారికి సకాలంలో జీతాలు చెల్లించాలని సిఎం రేవంత్ రెడ్డిని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా తానే ఇక నుండి గురుకులాలను పర్యవేక్షిస్తానని చెప్పిన మాటలు నీటి మూటలు అయ్యాయి..కల్తీ ఆహారం పెడితే జైలుకే అని ఇచ్చిన ప్రకటనలు గాలి మాటలయ్యాయని విమర్శించారు. కెసిఆర్ హయాంలో గురుకుల విద్యా వ్యవస్థ దేశానికి ఆదర్శంగా నిలిస్తే, రేవంత్ రెడ్డి పాలనలో నరక కూపాలుగా మారాయని ఆరోపించారు. నాడు 294గా ఉన్న గురుకులాల సంఖ్యను 1024కి పెంచిన ఘనత కెసిఆర్‌ది అని పేర్కొన్నారు. గురుకులాల్లో లక్ష 90 వేలుగా ఉన్న విద్యార్థుల సంఖ్యను ఆరున్నర లక్షలకు పెంచి కెసిఆర్ నాణ్యమైన విద్యను అందించారని అన్నారు. విద్యపై చేసే వ్యయాన్ని క్యాపిటల్ ఇన్వెస్ట్‌మెంట్‌గా భావించిన కెసిఆర్ గురుకులాలకు అత్యంత ప్రాధాన్యత ఇచ్చారని తెలిపారు. కానీ, కాంగ్రెస్ 22 నెలల పాలనలో గురుకులాల ఖ్యాతి అధఃపాతాళానికి దిగజారిందని, ఇది మీ అసమర్థత పాలనకు మరో నిదర్శనం అని వ్యాఖ్యానించారు. గురుకులాలంటే సిఎం రేవంత్‌రెడ్డికి ఎందుకు అంత చిన్న చూపు..? అని అడిగారు. ఇప్పటికైనా కళ్ళు తెరిచి గాడిదప్పిన గురుకుల విద్యా వ్యవస్థపై శ్రద్ధ వహించాలని, తక్షణమే గురుకులాల సమస్యలను పరిష్కరించాలని అన్నారు. 2500 మంది కాంట్రాక్ట్, ఔర్ సోర్సింగ్ సిబ్బందికి పెండింగ్ జీతాలను చెల్లించాలని హరీష్‌రావు బిఆర్ఎస్ పక్షాన డిమాండ్ చేశారు.

# వరంగల్‌లో భారీ వర్షం



వరంగల్ ఉమ్మడి జిల్లాలో ఆదివారం ఉదయం భారీ వర్షం కురిసింది. వరంగల్, హనుమకొండ జిల్లా కేంద్రాలు వరదలతో నీట మునిగి పోయాయి. రెండు గంటల పాటు ఏకధాటిగా కురిసిన భారీ వర్షానికి వరంగల్ మహానగరంతోపాటు రూరల్ జిల్లాల్లో వరదలు ఏరులై పారాయి వరంగల్ నగరంలోనీ హనుమకొండ వరంగల్ జిల్లా కేంద్రాల్లోని చౌరస్తాలు లోతట్టు ప్రాంతాలు అంబేద్కర్ భవన్ ప్రాంతంతో పాటు వరంగల్ లోని అండర్ బ్రిడ్జి ప్రాంతం భారీ వరదలతో నీట మునిగిపోయాయి అండర్ బ్రిడ్జికి భారీగా వరద నీరు చేరడంతో ఐదు ఫీట్ల వరకు నీరు చేరి చేరింది. అందులో నుండి ఆర్టీసీ బస్సులు ఆటోలు వెళ్లడానికి ప్రయత్నం చేయగా బస్సు మధ్యలోనే ఆగిపోయింది దాంతో బస్సులో ఉన్న ప్రయాణికులు బయటికి వెళ్లలేని పరిస్థితులు ఉండగా ఇంతే జార్ గంజి పోలీసులకు సమాచారం అందిటంతో వారు హుటాహుటినా ఆ ప్రాంతానికి చేరుకొని ప్రయాణికులను ఛాతి వరకు నిండుకొని ఉన్న నీళ్ల నుండి తాళ్ల సహాయంతో బయటకు పంపించారు. వరంగల్ చౌరస్తాతో పాటు, హంటర్ రోడ్డు, హనుమకొండ చౌరస్తా, కాకాజీ కాలనీ రోడ్లన్నీ వర్దనీటితో మునిగిపోయాయి. హనుమకొండ, వరంగల్, కాజీపేట ట్రై సిటీలోని భారీ అంతస్తులోని సెల్లార్ల లోకి భారీగా నీరు చేయడం వల్ల సెల్లార్లో ఉన్న వాహనాలన్నీ నీట మునిగిపోయాయి. ఆదివారం కురిసిన భారీ వర్షానికి ఎలాంటి ప్రాణం నష్టం జరిగనప్పటికీ ఆస్తి నష్టం భారీ ఎత్తున జరిగినట్లు వ్యాపార వాణిజ్య వర్గాలు పేర్కొంటున్నాయి. ఇలా ఉండగా వరంగల్ ఉమ్మడి జిల్లాలోని నర్సంపేట ములుగు మహబూబాద్ జనగామ పరకాల ప్రాంతాల్లో ఉదయం మోస్తరు వర్షం కురిసింది.

## జపాన్ ప్రధాని షిగేరు ఇషిబా రాజీనామా

రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. ఆదివారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి తమ నిర్ణయం వెలువరించారు. పార్టీ వర్గాలే ఇక నాయకత్వ ఖాళీ భర్తీ విషయాన్ని నిర్ణయించుకోవల్సి ఉంటుంది. తనకు సంబంధించి సోమవారం ఎటువంటి నిర్ణయం అవసరం లేదని తెలిపారు. పార్టీలో వర్గపోరు పెరిగినందున దీనిని నివారించేందుకు ఆయన ఏమి చేయలేని పరిస్థితిలో ఉన్నందునే పదవి నుంచి వైదొలిగినట్లు స్పష్టం అయింది. దేశ అత్యంత కీలక పార్లమెంటరీ ఎన్నికలలో ఇషిబా సంకీర్ణ ప్రభుత్వం ఎగువ సభలో స్పష్టమైన మెజార్టీ సాధించలేకపోయింది. తరువాత దిగువసభకు జరిగిన ఎన్నికల్లోనూ సరైన ఫలితం రాకపోవడంతో ఆయన ప్రభుత్వం డోలాయమాన స్థితిలో కూరుకుంది. శనివారం ఇషిబా తమ రాజకీయ భవితవ్యం గురించి దేశ వ్యవసాయ శాఖ మంత్రి షిజిరో కోయిజుమితో, మాజీ ప్రధాని యోషిడే సుగాతో విస్తృత చర్చలు జరిపారు. ఈ సందర్భంగా తన రాజకీయ గురువు అయిన సుగా సూచనల మేరకు ఇషిబా పదవి నుంచి వైదొలిగారు. జపాన్ ఇప్పుడు అమెరికా భారీ సుంకాలు, ఆర్థిక రంగంపై ప్రభావం, పెరుగుతున్న ధరలు, ప్రత్యేకించి వరి ధాన్యం విధానం సంస్కరణలు, ఈ ప్రాంతంలో తలెత్తుతున్న ఉద్రిక్తతలు వంటి పలు సవాళ్లను ఎదుర్కొంటోంది. ఇప్పుడు వచ్చిపడే నాయకత్వ సమస్య పరిస్థితిని మరింతగా దిగజార్చే అవకాశం ఉంది.

## రష్యా క్యాన్సర్ వ్యాక్సిన్ సిద్ధం

మాస్కో : ప్రాణాంతక క్యాన్సర్ నివారక మందు ఎంటెరోమిక్స్ వ్యాక్సిన్‌ను రష్యా శాస్త్రజ్ఞులు రూపొందించారు. ప్రయోగశాల పరీక్షలకు దీనిని సిద్ధం చేశారు. ఎంఆర్ఎన్ఎ టెక్నాలజీ ఆధారంగా ఈ టీకాను తయారు చేసినట్లు శాస్త్రజ్ఞులు తెలిపారు. కొవిడ్ 19 టీకాను కూడా ఈ పద్ధతిలోనే కరోనా దశలో విజయవంతంగా రూపొందించారు. మనిషి శరీరంలో క్యాన్సర్ కణాలను దెబ్బతీసేందుకు వీలుగా ఈ టీకా ప్రోటీన్లను ఉత్పత్తి చేస్తుంది. మనిషి కణజాలంలోని క్యాన్సర్ కారక కణాలను గుర్తించి, వాటిపై దాడికి ఈ వ్యాక్సిన్ ద్వారా వీలేర్పడుతుంది. కణజాలాల్లోని శక్తివంతమైన రోగనిరోధక శక్తిని ప్రాతిపదికగా చేసుకుని రూపొందించే శాస్త్రీయ పద్ధతిని ఎంఆర్ఎన్ఎ టెక్నాలజీగా వ్యహరిస్తారు. ప్రస్తుతానికి క్లినికల్ టెస్టులకు దీనిని పంపించారు.
అక్కడ కూడా దీని పనితీరు బాగా ఉంటే, దీనిని రష్యా ప్రభుత్వం ఉచితంగా ప్రజలకు అందించేందుకు ఏర్పాట్లు చేసుకుంది. క్యాన్సర్ టీకా గురించి రష్యాకు చెందిన ఔషధ అధికారిక ఫెడరల్ మెడికల్ అండ్ బయోలాజికల్ ఏజెన్సీ (ఎఫ్ఎంబిఎ) అధికార ప్రకటన వెలువరించింది. సంవత్సరాల తరబడి సాగిన పరిశోధనల తరువాత ఈ టీకాను రూపొందించినట్లు సంస్థ డైరెక్టర్ వెరోనిక స్కదర్‌త్సోవ తెలిపారు. ట్రయల్స్‌లో సంతృప్తికర ఫలితాలు వచ్చాయని వివరించారు. ప్రత్యేకించి క్యాన్సర్ కణాలను లక్షంగా చేసుకునే ఈ టీకా పనిచేస్తుంది. క్రమపద్ధతిలో ఈ టీకాను అన్ని రకాల క్యాన్సర్ వ్యాధిగ్రస్తుల చికిత్సకు వాడేందుకు వీలుంటుంది.

## ఉప రాష్ట్రపతికి నో సాలరీ..!

కీలకమే . అయితే ఈ స్థానం ద్వారా రెగ్యులర్ సాలరీ పొందేందుకు వీలుండదు. రాజ్యసభ ఛైర్మన్ హోదాలో నెలకు రూ 4 లక్షల జీతం వస్తుంది. అనుకోని పరిస్థితుల్లో ఎవరైనా ఆపద్ధర్మ ఉపరాష్ట్రపతి బాధ్యతల్లోకి వస్తే అటువంటి వారికి రాష్ట్రపతితో సమానంగా నెలవారిగా రూ 5లక్షల జీతం అందుతుంది. అయితే రాజ్యసభ ఛైర్మన్‌గా ఉండటానికి వీల్లేదు. జీతం సంగతి పక్కన పెడితే ఉప రాష్ట్రపతికి ఉచిత బస, వైద్య చికిత్సల ఏర్పాట్లు, రైలు విమాన ప్రయాణాలు, ల్యాండ్‌లైన్, మొబైల్ కనెక్షన్లు పొందవచ్చు. వ్యక్తిగత సెక్యూరిటీ , సహాయక సిబ్బందిని ఏర్పాటు చేసుకోవచ్చు. ఇక మాజీ ఉప రాష్ట్రపతికి నెలకు రూ 4 లక్షల వరకూ .జీవితాంత పెన్షన్ , టైప్ 8 బంగళా, ఓ పిఎస్, అదనపు పిఎస్, సొం సహాయకుడు, ఓ వైద్యుడు, నర్సింగ్ అధికారి, నలుగురు వ్యక్తిగత సహాయకుల ఏర్పాటుకు వీలుంటుంది.

## కామారెడ్డిలో ఈ నెల 15న బిసి సభ నిర్వహించనున్నాం: మహేశ్ గౌడ్

హైదరాబాద్: కామారెడ్డి గడ్డమీద బిసిలకు 42 శాతం రిజర్వేషన్లు ప్రకటించామని టిపిసిసి చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ తెలిపారు. హామీ ప్రకారం మూడు బిల్లులు చేసి కేంద్రానికి పంపామని అన్నారు. కామారెడ్డిలో ముఖ్య నాయకులతో కాంగ్రెస్ సన్నాహక సమావేశం, బిసి డిక్లరేషన్ విజయోత్సవ సభ ఏర్పాట్లపై సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి మంత్రులు పొన్నం ప్రభాకర్, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, సీతక్క, కొండా సురేఖ, వాకిటి శ్రీహరి హాజరయ్యారు. ఈ సందర్భంగా మహేశ్ మీడియాతో మాట్లాడుతూ.. కామారెడ్డిలో ఈ నెల 15న బిసి సభ నిర్వహించనున్నామని తెలియజేశారు. బిసిలకు 42 శాతం రిజర్వేషన్ అమలుకాకుండా బిజెపి చేస్తోందని, బిజెపి ఎప్పుడూ మతం, దేవుడి పేరు చెప్పి రాజకీయం చేస్తోందని మండిపడ్డారు. కేంద్రమంత్రి బండిసంజయ్, ధర్మపురి అర్వింద్ బిసిల గురించి మాట్లాడటం లేదని విమర్శించారు. అవినీతి సొమ్ము వాటాల పంపకాల్లో తేడా రావడంతో ఎమ్మెల్సీ కవిత బయట పెట్టిందని, ఇదే విషయం ఐదేళ్ల క్రితం చెప్పి ఉంటే కవితను ప్రజలు నమ్మేవారని మహేశ్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు.

## ఉక్రెయిన్‌పై 800కు పైగా డ్రోన్లు, డెకోయ్‌లతో రష్యా ఎటాక్..



%కీవ్: రష్యా ఆదివారం ఉక్రెయిన్ రాజధాని కీవ్‌పై డ్రోన్లు, క్షిపణులతో దాడులు చేసింది. యుద్ధం మొదలయినప్పటి నుంచి ఇదే అతి పెద్ద వైమానిక దాడి అంటున్నారు. ఈ దాడిలో కనీసం ఇద్దరు చనిపోగా, కీలకమైన ప్రభుత్వ భవనాల కప్పు నుంచి పొంగలు లేస్తున్నాయి. రష్యా 805 డ్రోన్లు, డెకోయ్‌లతో ఈ దాడి చేసిందని అధికారులు తెలిపారు. అంతేకాక రష్యా 13 వివిధ రకాల క్షిపణులను కూడా ప్రయోగించింది. కాగా ఉక్రెయిన్ 747 డ్రోన్లు, నాలుగు క్షిపణులను కూల్చేసింది. కాగా దాడిలో ఇద్దరు చనిపోయారని, 15 మంది గాయపడ్డారని ఉక్రెయిన్ అధికారులు తెలిపారు. యుద్ధం ముగిసిన తర్వాత ఉక్రెయిన్ 'భరోసా దళం'గా దళాలను మోహరిస్తామని 26 ఉక్రెయిన మిత్ర దేశాలు ప్రతిజ్ఞ చేసిన తర్వాత, యుద్ధాన్ని ఆపమని యూరోపియన్ నాయకులు రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌పై ఒత్తిడి పెంచిన తర్వాత ఈ దాడి జరిగిందన్నది గమనార్హం. ఇదిలావుండగా శాంతి ఒప్పందం కోసం పుతిన్‌తో చర్చలు జరుపుతానని, కలుస్తానని ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్స్కీ అన్నారు. యుద్ధాన్ని ముగించేందుకు రష్యా మీద ఆంక్షలు విధించాలని కూడా అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌ను కోరారు.

## అలైన్‌మెంట్ మారాలంటే ప్రభుత్వం మారాలేమో!: రాజగోపాల్‌రెడ్డి

తనకు అన్యాయం జరిగినా ఊరుకున్నానని, కాని ప్రజలకు అన్యాయం జరిగితే మాత్రం ఊరుకోనని, ఎంతదూరమైనా వెళతాననిమునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి అన్నారు. ట్రిపుల్ ఆర్ రద్దయినా సరే భూ నిర్వాసితులకు అన్యాయం జరగనివ్వనని భరోసా ఇచ్చారు. యాదాద్రి భువనగి రి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేం ద్రంలోని రా ఘవేంద్ర ఫంక్షన్ హాలులో త్రిపుల్ ఆర్ దక్షిణ భాగానికి సంభంధించిన భూ నిర్వాసితులతో ఆదివారం ఎమ్మెల్యే రాజ్‌గోపాల్‌రెడ్డి సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దక్షిణ భాగం అలైన్‌మెంట్ మారితే ఉత్తర భాగం మారాలి, ఉత్తర భాగం మారాలంటే ప్రభుత్వమే మారాలేమో అని సంచలన వ్యాఖ్యలు చేశారు. ప్రజలే తన బలం.. బలగమని వారి కోసం ఎ లాంటి పోరాటానికైనా సిద్ధమని, అందుకు ప్రజలు కూడా సిద్ధంగా ఉండాలని కోరారు. నేను అధికార పార్టీ ఎమ్మెల్యేనైనా సరే ప్రజలకు మాత్రం అన్యాయం జరగనివనన్నారు. నేను లాలూచీపడి సిఎం దగ్గరకు వెళ్లి పదవి ఇస్తుంటే చప్పుడు చేయకుండా కూర్చోనని, నాకు ఈ ప్రాంత ప్రజలే ముఖ్యమని సిఎంకు చెబుతానని చెప్పారు. భూమికి, రైతుకు మధ్య భావోద్వేగ అనుబంధం ఉంటుందని, అది వి డదీయలేనిదని, భూమి అంటే వ్యవసాయం ఒక్కటే కాదని అది స్టేటస్ అని అన్నారు. త్రిపుల్ ఆర్‌లో మునుగోడు ప్రజలే ఎక్కువ భూమిని కోల్పోతున్నారని, ఈ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళతానని, అవసరమైతే కేంద్ర మంత్రులను కలుస్తానని చెప్పారు. మీకు న్యాయం జరిగే వరకు మీతో కలిసి పోరాడుతానని రైతులకు భరోసా ఇచ్చారు.

## వీరశైవ లింగాయత్ సమాజం అధ్యక్షుడిగా

## ఉప్పు వినోద్ కుమార్






సత్యమేవ జయతే టేక్మాల్:టేక్మాల్ మండల పరిధిలోని బొడ్మట్ పల్లి వీరశైవ లింగాయత్ సమాజం ఆదివారం నూతన కమిటీని ఎన్నుకుంది. సమాజం అధ్యక్షుడిగా ఉప్పు వినోద్ కుమార్ ,ఉపాధ్యక్షులుగా పట్లోళ్ల సాయి ప్రసాద్, ప్రధాన కార్యదర్శిగా ముద్దపురం నాగప్ప, సహాయ కార్యదర్శి గా ఉప్పు నరసప్ప,కోశాధికారి గా గటంగారి ఈశ్వరప్ప,కార్యవర్గ సభ్యులుగా ఉప్పు ఆనంద్ కుమార్, ఉప్పు అరవింద్ , ముద్దపురం మల్లేషం, ముద్దాపురం రవి, ముద్దాపురం శ్రావణ్, ముద్దపురం వీరప్ప, ఉప్పు శరణప్ప, ముద్దాపురం సందీప్, ఉప్పు శివకుమార్, బద్ధ చంద్రప్ప, పారిశెట్టి విజయ్, ఉప్పు వీరన్న, జంగం వీరయ్య స్వామి, జంగం రాజు, ముద్దపురం చిన్న వీరప్ప, ఘటం గారి రజిత, ఘటం గారి యశ్వంత్, ఉప్పు బసవరాజ్, ఉప్పు రవీందర్, పట్లల్ల శ్రావణ్ కుమార్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈకార్యక్రమంలో సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### గిరిగేట్ పల్లి మద్యపాన  నిషేధం..

### గిరిగేట్ పల్లి గ్రామంలో మద్యం విక్రయిస్తే

### 5 లక్షల జరిమానా.వారి పై చర్యలు..

### మద్యం బాటిల్ ల ను పగలగొట్టిన  మహిళలు..







.సత్య మేవ జయతే వికారాబాద్ జిల్లా... వికారాబాద్ మున్సిపల్ పరిధిలోని వార్డ్ నెంబర్ 10. 11. లో మద్యపానం నిషేధం పై సమావేశం జరిగింది ఈ సమావేశానికి గ్రామ పెద్దలు యువ జన సంఘాలు మహిళా సంఘాలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు వార్డ్ నెంబర్ 10.11.    మద్యం అమ్మిన వారికి ఐదు లక్షల జరిమానా విధిస్తామని తెలిపారు. గ్రామంలో మద్యంతో ఎన్నో కుటుంబాలు రోడ్డు పాల్ అవుతున్నాయని అందుకే గ్రామంలో మద్యపానం నిషేధం చేస్తున్నామని మహిళా సంఘాలు  యువ జన సంఘాలు ప్రకటన చేశారు. నేటి నుంచి ఎవరి షాపులో మద్యం కనిపించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని వారు తీర్మానం చేశారు..

## అలయ్ బలయ్ కార్యక్రమం స్పీకర్ ను

## ఆహ్వానించిన బండారు దత్తాత్రేయ....



సత్య మే వ జయతే వికారాబాద్ జిల్లా...తెలంగాణ రాష్ట్ర శాసన సభాపతి శ్రీ గడ్డం ప్రసాద్ కుమార్ గారిని అలయ్ బలయ్ కార్యక్రమానికి ఆహ్వానించిన హర్యానా రాష్ట్ర మాజీ గవర్నర్ శ్రీ బండారు దత్తాత్రేయ గారు.ఆదివారం స్పీకర్ గారిని అధికార నివాసంలో కలిసిన దత్తాత్రేయ గారు అక్టోబర్ 3 న హైదరాబాద్ ఎగ్జిబిషన్ గ్రౌండ్లో నిర్వహిస్తున్న అలయ్ బలయ్ కార్యక్రమంలో పాల్గొనాల్సిందిగా ఆహ్వాన పత్రికను అందించారు...

# తిప్పనగుళ్ల  హైదర్ చెరువు కెనాల్

# కాలువను వెంటనే మరమ్మతులు చేపట్టాలి.




**రైతులకు నష్టపరిహారం చెల్లించాలి.**

**రామాయంపేట నుండి నిజాంపేట్ , నస్కల్ వెళ్లే దారిలో తాత్కాలిక రోడ్ పనులు వెంటనే చేపట్టాలి.**

**మెదక్ మాజీ ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి.**

సత్యమేవ జయతే మెదక్నిజాంపేట మండల పరిధిలోని తిప్పనగుళ్ల గ్రామంలో గల హైదర్ చెరువు కాలేశ్వరం ప్రాజెక్ట్ కెనాల్ కాలువను ఆదివారం మాజీ ఎమ్మెల్యే బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పద్మ దేవేందర్ రెడ్డి,  పరిశీలించారు. హైదర్ చెరువుకు కాలేశ్వరం ప్రాజెక్టు కెనాల్ ద్వారా సాగునీరు వచ్చేవి.గత మూడు సంవత్సరాల క్రితం పుష్కలంగా పంటలు పండేవి,గత వారం రోజులుగా కురిసిన భారీ వర్షాలకు కెనాల్ కాలువ తెగిపోవడంతో రైతుల పంట పొలాలు నీట మునిగి  పంట నష్టం వాటిలింది అన్నారు. ఈ సందర్భంగా పద్మాదేవేందర్ రెడ్డి మాట్లాడుతూ ..కాలేశ్వరం ప్రాజెక్టు కెనాల్ ద్వారా హైదర్ చెరువుకు నీళ్లు వచ్చేవని భారీ వర్షాలకు హైదర్ చెరువు నుండి కెనాల్ కు నీళ్లు రివర్స్ పోవడం ద్వారా కాలువ తెగిపోవడం జరిగింది అన్నారు. రైతుల పంట పొలాలు ముని పోడమే కాకుండా చెరువులో నీళ్లు లేకుండా పోతున్నాయని ఆరోపించారు.ఇరిగేషన్ అధికారులకు అడిగితే మాకు సంబంధం లేదని కాలేశ్వరం ప్రాజెక్టు వాళ్లకు సంబంధం అనడంతో కాలేశ్వరం ప్రాజెక్ట్ అధికారులతో మాట్లాడి త్వరగా తెగిపోయిన కాలువ పనులను పునరుద్ధరించాలని సూచించారు. ఇట్టి విషయాన్ని ప్రజావాణి ద్వారా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తామన్నారు. భారీ వర్షాలకు బ్రిడ్జిలు కల్వర్టులు దెబ్బ తినడంతో రామయంపేట నుండి సిద్దిపేటకు వెళ్లేదారి లో నందిగామ బ్రిడ్జి కృంగిపోవడంతో ప్రత్యామ్నాయంగా కల్వకుంట నుండి పులిమామిడి ప్రగతి ధర్మారం నుండి వెళ్లే పరిస్థితి నెలకొందన్నారు.నిజాంపేట నుండి నస్కల్ గ్రామానికి వెళ్లే ప్రధాన రహదారి బ్రిడ్జి కూలిపోయి వారం రోజులు గడుస్తున్నా అధికారులు పట్టించుకోవడం లేదని ఈ రెండు మూడు రోజులలో దెబ్బతిన్న బ్రిడ్జి కల్వర్టుల  పనులు ప్రారంభించక పోతే బిఆర్ఎస్ పార్టీ పక్షాన పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమం చేపడతామని  ప్రభుత్వానికి హెచ్చరించారు.వర్షాల కారణంగా నష్టపోయిన రైతులకు,పంట పొలాలలో ఇసుక మెటలు పెట్టడం ద్వారా నష్టపోయిన రైతులను వెంటనే ప్రభుత్వం ఆదుకొని నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు.మాజీ ఎమ్మెల్యే వెంట మండల పార్టీ అధ్యక్షులు సుధాకర్ రెడ్డి, మాజీ సర్పంచ్ గోపరి నర్సింలు,మాజీ కోఆప్షన్ సభ్యులు అబ్దుల్ అజీజ్,మాజి సొసైటీ చైర్మన్ పప్పుల. కిష్టారెడ్డి, నాయకులు వెంకటస్వామి గౌడ్, రంజిత్ గౌడ్ ,నాయిని లక్ష్మణ్, నరేందర్ నాయక్, మొగులస్వామి, రమేష్, వెంకటరెడ్డి, తదితరులు ఉన్నారు...

# రాజీవ్ గృహకల్పాలో

# మోగిన సంక్షేమ సంఘం ఎన్నికల నగార..






కుత్బుల్లాపూర్,అక్టోబర్ 7, సత్యమేవ జయతే ప్రతినిధి:- జగద్గిరిగుట్ట డివిజన్ రాజీవ్ గృహకల్పా సముదాయంలో స్థానిక సంక్షేమ సంఘం ఎన్నికల నగార మోగింది. అందులో భాగంగా ఈ నెల 7,8 తేదీల్లో నామినేషన్ల దాఖలు,9వ తేది నామినేషన్ల ఉపసంహరణ, 14వ తేదీన ఎన్నికల ప్రక్రియ మరియు గెలుపొందిన అభ్యర్థుల  ప్రకటన జరుగుతుంది. అందులో భాగంగా సంక్షేమ సంఘం ఎన్నికలకు సంబంధించి ఆదివారం నామినేషన్ల ప్రక్రియ మొదలైంది. భాగంగా ఆదివారం స్థానిక నివాసి తల్లోజు శ్రీనివాస్ ఆచారి అధ్యక్ష పదవికి,లక్ష్మణ్ ప్రధాన కార్యదర్శి పదవికి నామినేషన్లు దాఖలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... సంక్షేమ సంఘం ఎన్నికల్లో స్థానిక కాలనీ ప్రజలు ఆశీర్వదించి గెలిపిస్తే ప్రధానంగా రాజీవ్ గృహకల్ప సముదాయంలో చాలకాలంగా నెలకొన్న నీటి సమస్యను పరిష్కారించి ప్రతి ఇంటికి నీరు అందేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. నెలరోజుల్లోపు నీటి సమస్యకు శాశ్వత పరిష్కార దిశగా ప్రయత్నిస్తామని హామీ ఇచ్చారు.దాంతో పాటు కాలనిలో నెలకొన్న డ్రైనేజీ, విద్యుత్ వీధిదీపాల సమస్య పరిష్కార దిశగా పనిచేస్తామని అన్నారు. అంతేకాకుండా ఆలయాల అభివృద్ధి, ఆర్టీసీ బస్సు సౌకర్యం కలిపిస్తామని హామీ ఇచ్చారు. ఒకవేళ ఇచ్చిన హామీలను ఆరు నెలల్లోపు పరిష్కరించని యెడల  స్వచ్ఛందంగా అధ్యక్ష్య, కార్యదర్శుల పదవికి  రాజీనామా చేస్తామని బహిరంగంగా ప్రకటించారు. కాబట్టి నమ్మకంతో తమ క్యార్డర్ ని గెలిపించాలని కాలనీ ప్రజలను అభ్యర్థించారు.



## మక్తా హనుమాన్ యూత్

## విఘ్నేశ్వరుని లడ్డు వేలం పాటల విజేతలు..

సత్యమేవ జయతే - శేరిలింగంపల్లి

శేరిలింగంపల్లి : శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి.. మియాపూర్ డివిజన్ పరిధిలోని మక్తా మహబూబ్ పేట్ లోని  హనుమాన్ యూత్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో కొలువైన గణనాధుని వద్ద గురు వారం సాయంత్రం నిత్య పూజలు అందుకున్న లడ్డూ ప్రసాదం ల వేలం పాటలు పోటా పోటీగా నడిచాయి స్వామి వారి మొదటి పెద్ద లడ్డూ ను హనుమాన్ యూత్ అసోసియేషన్ సభ్యులు 2,50,000 లకు దక్కించుకోగా రెండవ లడ్డూ ను 1,32,000 లకు సారా జీవన్, సంతోష్ లు వారి మాతృమూర్తి సారా నవనీత వారి కుటుంబ సభ్యులు  వేలం పాట లో పాల్గొని స్వామి వారి లడ్డూ ను చేజిక్కించు కొన్నారు. 1983 నుండి అనవాయితీ గా ప్రతీ సంవత్సరం విఘ్నేశ్వర స్వామి నవరాత్రుల మహెూత్సవం ను ఘనంగా భక్తి శ్రద్ధలతో నిర్వహిస్తున్నామని తెలియ జేశారు. స్వామి వారి లడ్డూ ప్రసాదం ను దక్కించుకున్న వారికి వారి కుటుంబ సభ్యులకు విఘ్నాలు తొలగించి విజయాలు సాధించేలా స్వామీ వారి కృపా కటాక్షముల ఉండాలని ఆకాంక్షించారు. వారికి శాలువా లతో సత్కరించి అభినందనలు తెలిపారు. అలాగే స్వామి వారి మెడలో



వేసిన కండువా, పట్టు పంచే, కలశం ను పి. రాజేష్ గౌడ్  15,100 కు వేలంపాట పాడి తీసుకున్నారు. వారిని కమిటీ సభ్యులు శాలువా తో సత్కరించి, స్వామి వారి ఆశీస్సులు ఎల్లవేళల వారి కుటుంబ సభ్యులకు ఉండాలి అని ఆకాంక్షించారు.

# వృద్ధులు వితంతువులు వికలాంగుల పెన్షన్లు పెంచాలని డిమాండ్





### నేడు చలో కలెక్టరేట్ మహా ధర్నా..

### పి ఆనంద్ మాదిగ మహాజన సోషలిస్టు పార్టీ జిల్లా అధ్యక్షులు వికారాబాద్ జిల్లా....

సత్య మేవ జయతే వికారాబాద్ జిల్లా... వృద్ధులు వితంతువులు ఒంటరి మహిళలు వగైరా చేయుత పెన్షన్లను 2000 నుండి 4000కు పెంచాలని వికలాంగుల పెన్షన్ 4000 నుండి 6000 కు పెంచాలని పూర్తి కండరాల క్షీణిత కలిగిన వారికి 15 వేల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ(08-09-2025) సోమవారం ఉదయం 11.00 గంటలకి చేయుత పెన్షన్ దారులు మరియు వికలాంగులు, వితంతువులు, ఒంటరి మహిళల చే వికలాంగుల హక్కుల పోరాట సమితి, ఆధ్వర్యంలో వందలాదిమందిచే చలో కలెక్టర్ కార్యక్రమం విజయవంతం చేసుకోవడంలో భాగంగా స్థానిక వికారాబాద్ పట్టణంలో వివిధ వార్డులలో( రాజీవ్ నగర్ కాలనీ మరియు గంగారం ఆలంపల్లి కాలనీలో ) ప్రచారం నిర్వహించడం జరిగింది.

ఈ సందర్భంగా పి ఆనంద్ మాదిగ మాట్లాడుతూ రేవంత్ రెడ్డి అధికారంలోకి రాకంటే ముందు వృద్ధులు వితంతువులు ఒంటరి మహిళలు వికలాంగుల పెన్షన్ పెంచుతామని హామీ ఇచ్చి 20 నెలలు గడిచిన వృద్ధులు వితంతువులు వికలాంగుల పెంచాల్సిన పెన్షన్ పెంచకుండా ఎన్నో కార్యక్రమాలకు నిధులు వెచ్చిస్తున్న రేవంత్ రెడ్డి గారికి పెన్షన్ దారుల పైన ఉన్నటువంటి బాధ్యత అనేది ఏ మాత్రం లేదనే విషయం అర్థమవుతుంది అందుకే గౌరవ శ్రీ మందకృష్ణ మాది గారు వేలాది మందితో మహాధర్నా కార్యక్రమాలకు పిలిపి ఇవ్వడం జరిగింది దాంట్లో భాగంగానే రేపు కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమాన్ని నిర్వహించి ప్రభుత్వ పెద్దలకు కనువిప్పు కలిగింపజేసి పెన్షన్లు సాధించుకుంటామని అప్పటికిని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించకుంటే ఈ నిరసన కార్యక్రమాలు ఉధృతం చేసి పెన్షన్లు పెంచే విధంగా మీ వైఖరి మారేవరకు పోరాటం ఆగదని భవిష్యత్తులో తీసుకునే ఉద్యమ కార్యచరణలో భాగంగా జరగనున్న పరిణామాలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి బాధ్యత వహించాల్సి వస్తుందని హెచ్చరిస్తూ తక్షణమే పెంచుతామన్న పెన్షన్లను పెంచి ఎన్నికలకు వెళ్లాల్సిందిగా గుర్తు చేస్తున్నాం.

ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి సుభాష్ మాదిగ, మహాజన సోషలిస్టు పార్టీ జిల్లా కార్యదర్శి డప్పు మహేందర్ మాదిగ చేత పెన్షన్దారులు తదితరులు పాల్గొన్నారు..

## ఇందిరమ్మ ఇల్లు నిరుపేదలకు గొప్ప వరం లాంటిది







సత్యమేవ జయతే వికారాబాద్ టౌన్ తెలంగాణ శాసనసభ సభాపతి వికారాబాద్ శాసనసభ్యులు శ్రీ. గడ్డం ప్రసాద్ కుమార్ గారి ఆదేశాల మేరకు వికారాబాద్ మున్సిపల్ లోని వార్డు నెంబర్ 7 గుడుపల్లి గ్రామానికి సంబంధించిన ఇందిరమ్మ గృహ నిర్మాణ ప్రోసిడింగ్ కాపీలను లబ్ధిదారులకు అందజేసిన వికారాబాద్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు, మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ శ్రీ అర్థ.సుధాకర్ రెడ్డి గారు ఈ సందర్భంగా ప్రతి గ్రామంలో ఇల్లు లేని నిరుపేదలకు ఇంటి నిర్మాణానికి కాంగ్రెస్ ప్రభుత్వం 5 లక్షల రూపాయలు ఇంటి నిర్మాణం కోసం అందించడం జరుగుతుందని ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని పేదల పక్షపాతి అయినటువంటి కాంగ్రెస్ ప్రభుత్వన్ని ప్రజలందరూ ఆశీర్వదించి అండగా ఉండాలని ఈ సందర్భంగా తెలియజేశారు ఈ కార్యక్రమంలో నాయకులు చిగుర్లపల్లి బందయ్య, జమీల్, రామకృష్ణారెడ్డి, లాలయ్య, రాములు తదితరులు పాల్గొన్నారు

## మీ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్ళి పరిష్కారిస్తా: ఎమ్మెల్యే శ్రీ యెన్నం శ్రీనివాస్ రెడ్డి గారు







సత్యమేవ జయతే - మహబూబ్ నగర్ మహబూబ్ నగర్ : ముదిరాజ్ లో సమస్యలు తప్పకుండా ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్ళి పరిష్కారిస్తామని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే శ్రీ యెన్నం శ్రీనివాస్ రెడ్డి గారు స్పష్టం చేశారు. ముదిరాజ్ లకు బిసి డి నుంచి బిసి ఎ లోకి మార్చాలని స్థానిక అంబెడ్కర్ కళాభవన్ లో తెలంగాణ ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన మహిళా గర్జన సభకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత పది సంవత్సరాలుగా ముదిరాజ్ రిజర్వేషన్ సమస్యను గత ప్రభుత్వం పట్టించుకోకుండా విస్మరించిందన్నారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పార్లమెంటు ఎన్నికల సందర్భంగా నారాయణ పేట వేదిక గా రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారు ముదిరాజ్ లను బిసి డి నుంచి బిసి ఎ లోకి మార్చుతామని హామీ ఇచ్చారని గుర్తు చేశారు. కావున మీ సమస్య వీలైనంత త్వరగా సాకారం అవుతుందని ఆయన చెప్పారు. మన ముదిరాజ్ బిడ్డ శ్రీ వాకిటి శ్రీహరి గారు ఇప్పుడు రాష్ట్ర మంత్రిగా ఉన్నారు. గౌరవ మంత్రి గారితో చర్చించి సూచనలు సలహాలు తీసుకొని ముందుకు పోతామన్నారు. మీ సమస్యలను పరిష్కరించేందుకు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులను , ఎమ్మెల్యేలను కలుపుకొనిపోయి వీలైనంత త్వరగా పరిష్కారించేందుకు నా బాధ్యత గా కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. చిన్నారుల సాంస్కృతిక కార్యక్రమాలు అతిథులను అలరించాయి. ముదిరాజ్ కార్పోరేషన్ చైర్మన్ బోర్రా జ్ఞానేశ్వర్ ముదిరాజ్ , టి పిసిసి ప్రధాన కార్యదర్శి సంజీవ్ ముదిరాజ్ , కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎన్ పి వెంకటేష్, రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు దోరెపల్లి లక్ష్మి రవీందర్, మైత్రి యాదయ్య, మత్స్యకారుల సంఘం అధ్యక్షులు గోనెల శ్రీను, ముదిరాజ్ సంఘం పట్టణ మహిళా అధ్యక్షురాలు సునీత, నాయకులు ఎన్ శ్రీనివాసులు, వెంకటయ్య, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ఐక్యతే మా నినాదం : ఎమ్మెల్యే శ్రీ యెన్నం





సత్యమేవ జయతే - మహబూబ్ నగర్ మహబూబ్ నగర్ : మహబూబ్ నగర్ లో కుల మతాలకు అతీతంగా అందరూ సుఖసంతోషాలతో కలిసి మెలిసి జీవిస్తూ ఐక్యమత్యంతో ఉండాలన్నదే మా ఆకాంక్ష అని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే శ్రీ యెన్నం శ్రీనివాస్ రెడ్డి గారు స్పష్టం చేశారు. గడియారం చౌరస్తా వద్ద మిలాద్ ఉన్ నబీ వేడుకల సందర్భంగా ముస్లిం సోదరులు నిర్వహించిన భారీ ఊరేగింపు కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అనంతరం నగరంలోని అంబెడ్కర్ చౌరస్తా వద్ద ఖౌమి ఏక్తా కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్వాగత వేదిక దగ్గర ఆయన భారీగా తరలివచ్చిన ఊరేగింపు కు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెరవెనుక ఎందరు ఎన్ని కుట్రలు చేసినా కలిసి మెలిసి సోదర భావంతో ఒకే కుటుంబంలోని అన్నదమ్ముల మాదిరిగా చాలా సంతోషంగా, ప్రశాంతంగా వేడుకలు నిర్వహించుకున్నాం అని అన్నారు. ఎవరైనా కావాలని నగరంలో కుల మతాల మధ్య చిచ్చుపెట్టే ప్రయత్నం చేసినా వారిని కలిసి తరిమికొట్టుతామని ఆయన హెచ్చరించారు. అధికారులు మొన్న జరిగిన వినాయక చవితి ఉత్సవాలను కాని, నేడు జరుగుతున్న ఈ మిలాద్ ఉన్ నబీ ఊరేగింపుకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అద్భుతంగా ఏర్పాట్లు చేశారన్నారు . ఈ సందర్భంగా అధికారులను అభినందిస్తున్నాను అని ఆయన చెప్పారు. అనంతరం ముస్లిం యువకుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన షర్బత్ ను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మైనారిటీ ఫైనాన్స్ కార్పోరేషన్ చైర్మన్ ఓబేదుల్లా కొత్వాల్, టి పిసిసి ప్రధాన కార్యదర్శి సంజీవ్ ముదిరాజ్, టి పిసిసి అధికార ప్రతినిధి జహీర్ అక్తర్,మాజీ మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్, డిసిసి ఉపాధ్యక్షులు సత్తూరు చంద్రకుమార్ గౌడ్, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, ఇంతియాజ్ ఇసాక్, అవేజ్, నాయకులు రఫీక్ పటేల్, ఫయాజ్, అజ్మత్ అలి, ఫైసల్, అక్బర్ తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ కలప వ్యాపారాన్ని అరికట్టాలి.



సత్యమేవ జయతే - జోగిపేట్జోగిపేట్ : అడవులు రక్షణకు ప్రభుత్వాలు పనిచేస్తుంటే, అక్రమార్కులు మాత్రం ధనార్జిని ధ్యేయంగా అక్రమ కల్ప వ్యాపారం నిర్వహిస్తున్నారు. ఆందోల్ జోగిపేట్ మండల పరిధిలోని సంగుపేట్, పోతిరెడ్డిపల్లి శివారులో అక్రమంగా రవాణా జరుగుతున్న సంబంధిత అధికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని ఆయా గ్రాముల ప్రజలు అర్పిస్తున్నారు. ప్రభుత్వం పర్యావరణ పరిరక్షణకు హరితహారం లో భాగంగా చెట్లు నాటుతుంటే కాసులకు అలవాటుపడ్డ అక్రమార్కులు చెట్లను నరికి అక్రమ కల్ప వ్యాపారం నిర్వహిస్తున్న అటవీ శాఖ అధికారులు, రెవెన్యూ అధికారుల పర్యవేక్షణ లేక కలప వ్యాపారులకు సహకరిస్తున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి అక్రమ కల్ప వ్యాపారాన్ని అరికట్టి చెట్లు నరకకుండా చర్యలు తీసుకోవాలని ఆయ గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

## నాగార్జునసాగర్ జలాశయం 14 గేట్లను ఎత్తి నీటి విడుదల



సత్యమేవ జయతే - నాగార్జునసాగర్నాగార్జునసాగర్ : నాగార్జునసాగర్ జలాశయానికి వరద ప్రవాహం కొనసాగుతుంది. ఎగువ భాగం నుంచి వచ్చిన వరద ప్రవాహంతో జలాశయం నిండుకుండను తలపిస్తుంది. ఈ సందర్భంగా అధికారులు 14 గేట్లను 5 అడుగుల మేర ఎత్తి దిగువకు నీటిని విడుదల చేస్తున్నారు. నాగార్జునసాగర్ పూర్తిస్థాయి నీటి మట్టం 590 అడుగులు కాగా ప్రస్తుత నీటి మట్టం 589.80 అడుగుల వరకు నీరు నిల్వ ఉంది.జలాశయం నీటినిల్వ 312.04 టీఎంసీలకు ప్రస్తుతం 311.44 టీఎంసీల నీరు నిల్వ ఉంది. సాగర్కు 1,67,702 క్యూసెక్కుల నీరు వస్తుండగా అంతే స్థాయిలో దిగువకు విడుదల చేస్తున్నారు. నాగార్జునసాగర్ కుడి కాల్వకు 9,500 క్యూసెక్కులు, ఎడమ కాలువకు 8,454 క్యూసెక్కులు, పవర్ హౌస్కు 32, 967 క్యూసెక్కులు విడుదల చేస్తున్నారు.

ఛలో హైదరాబాద్ కార్యక్రమానికి బయలుదేరిన ఐఎఫ్టియు నాయకులు

- సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగే ఐఎఫ్టియు రాష్ట్ర సదస్సుకు బయలుదేరిన నాయకులు

- ఐఎఫ్టియు రాష్ట్ర సహాయ కార్యదర్శి జమ్మిచెడు కార్తీక్ ఆధ్వర్యంలో

- గద్వాల్ జిల్లా వ్యాప్తంగా ఉన్న గ్రామపంచాయతీ మల్టీపర్పస్, వర్కర్స్ హైదరాబాద్ కార్యక్రమానికి బయలుదేరి వెళ్లడం జరిగింది

- జమ్మిచెడు కార్తీక్



సత్యమేవ జయతే - జోగులాంబ గద్వాల్ జోగులాంబ గద్వాల్ : కాంట్రాక్ట్ కార్మికులతో పాటు ఆ సాంగ్ అంగన్వాడీ మిడ్ డే మీల్స్ గ్రామపంచాయతీ మున్సిపాలిటీ కార్మికుల ప్రభుత్వాలు వెట్టి చాకిరి చేయిస్తూ శ్రమ దోపిడీకి పాల్పడుతుందని అన్నారు.

కార్యక్రమంలో వివిధ మండలాల నాయకులు గోవిందు పరంజ్యోతి వెంకటేశు బుడ్డన్న భజరమ్మ తాయమ్మ తిమ్మప్ప ఆంజనేయులు యోహాను తాయప్ప వెంకన్న సామేలు ఆనందు బజారి చెన్నయ్య యాకోబు జగదీష్ పాల్గొన్నారు.

## మైలార్‌దేవ్‌పల్లిలో భారీ అగ్నిప్రమాదం.. ఎగిసిపడ్డ అగ్నికీలలు



సత్యమేవ జయతే - హైదరాబాద్ హైదరాబాద్ : నగర పరిధిలోని మైలార్‌దేవ్‌పల్లిలో ఆదివారం సాయంత్రం భారీ అగ్నిప్రమాదం సంభవించింది. టాటానగర్‌లో ఉన్న ఓ పరిశ్రమలో మంటలు ఎగిసిపడ్డాయి. అప్రమత్తమైన స్థానికులు అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించారు. ఘటనాస్థలానికి చేరుకున్న అగ్నిమాపక సిబ్బంది, పోలీసులు కలిసి ఎగిసిపడుతున్న మంటలను అదుపు చేశారు. దట్టమైన పొగలు కమ్ముకోవడంతో స్థానికులు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. భారీగా ఆస్తి నష్టం సంభవించింది. అగ్నిప్రమాదానికి గల కారణాలు తెలియాల్సి ఉంది. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

## ఫుట్‌పాత్‌లపై వ్యాపారాలు కొనసాగిస్తే చర్యలు.. ట్రాఫిక్ పోలీసుల హెచ్చరిక



సత్యమేవ జయతే - హైదరాబాద్ హైదరాబాద్ : ఫుట్‌పాత్‌పై వ్యాపారాలు కొనసాగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఈస్ట్‌జోన్ ట్రాఫిక్ ఏసీపీ అనుమల శ్రీనివాస్ హెచ్చరించారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు కాచిగూడ ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ ఏ.శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఆదివారం కాచిగూడ రైల్వేస్టేషన్ ప్రాంతాల్లో ఫుట్‌పాత్‌పై ఉన్న ఆక్రమణలను ఈస్ట్‌జోన్ ట్రాఫిక్ ఏసీపీ, ట్రాఫిక్ సిబ్బందితో తొలగించారు.

అనంతరం ఈస్ట్‌జోన్ ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాస్ మాట్లాడుతూ.. ఫుట్‌పాత్‌లను ఆక్రమించుకొని వ్యాపారాలు కొనసాగిస్తే కేసులు నమోదు చేసి, నెల రోజుల జైలు శిక్ష విధించబడుతుందని పేర్కొన్నారు. అక్రమ పార్కింగ్‌తో స్థానికులు, వాహనదారులు, బాటసారులు, ఇబ్బందులు పడుతారని పేర్కొన్నారు. పాదచారులకు ఇబ్బంది కలిగించే విధంగా ఫుట్‌పాత్‌లపై వ్యాపారాలు చేసుకునే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజల సౌకర్యార్థం కోసం రోడ్లపై వ్యాపారాలు చేయకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడితే 8712660646కు సమాచారం అందించాలని సీఐ విజ్ఞప్తి చేశారు.

## రేపు సీపీగెట్ ఫలితాలు విడుదల.. చెక్ చేసుకోండి ఇలా..




సత్యమేవ జయతే - హైదరాబాద్ హైదరాబాద్ : రాష్ట్రంలోని తొమ్మిది యూనివర్సిటీల్లో ఎంఏ, ఎంకాం, ఎమ్మెస్సీ తదితర కోర్సుల్లో ప్రవేశానికి ఉస్మానియా యూనివర్సిటీ సీపీగెట్ నిర్వహించిన విషయం తెలిసిందే. ఈ సీపీగెట్ ఫలితాలను సోమవారం ఉన్నత విద్యామండలి చైర్మన్ బాలకిష్టారెడ్డి విడుదల చేయనున్నారు. ఈ ఫలితాల విడుదలకు సంబంధించి ఏర్పాట్లు పూర్తయ్యాయి. ఆగస్టు 6 నుంచి 11 వరకు నిర్వహించిన ఈ పరీక్షలకు 45,477 మంది హాజరైనట్లు అధికారులు వెల్లడించారు. ఉస్మానియా, తెలంగాణ, పాలమూరు, మహాత్మాగాంధీ, శాతవాహన, కాకతీయ, చాకలి ఐలమ్మ, జేఎన్టీయూ యూనివర్సిటీల్లో 32 సబ్జెక్టుల్లో ప్రవేశాలకు సీపీగెట్ నిర్వహించారు. ఫలితాలను తెలుసుకునేందుకు హాల్ టికెట్ నంబర్, రిజిస్ట్రేషన్ నంబర్, పుట్టిన తేదీ తప్పనిసరి. ఫలితాల కోసం ఈ లింక్‌ను క్లిక్ చేయండి. https://cpget.tgche.ac.in/

# బీమా లాభం అంతంతే!






**- జీఎస్టీ ఎత్తేసినా పాలసీదారులకు పూర్తిస్థాయిలో దక్కని ప్రయోజనం**

**- కంపెనీలకు కొత్తగా ఐటీసీ నష్టాలు.. భర్తీకి కొనుగోలుదారులపైనే భారం**

**- బేస్ ప్రీమియం ధరలు 5% పెరగొచ్చు..**

**ఆర్థిక, బీమా రంగ నిపుణుల ఆందోళన**

సత్యమేవ జయతే - హైదరాబాద్

హైదరాబాద్ : ఆరోగ్య, జీవిత బీమా పాలసీలపై ఇప్పటివరకూ ఉన్న 18 శాతం వస్తు, సేవల పన్ను (జీఎస్టీ)ను మినహాయిస్తూ జీఎస్టీ పాలక మండలి కీలక నిర్ణయం తీసుకోగా ఇది చారిత్రాత్మకమని కేంద్రంలోని మోదీ సర్కారు ప్రచారం చేసుకొంటున్నది. కానీ, తాజా నిర్ణయంతో బీమా పాలసీలు కొనే కోట్లాదిమందికి దక్కే ప్రయోజనం అంతంతేనని తెలుస్తున్నది. బీమాపై జీఎస్టీని పూర్తిగా తొలగించినప్పటికీ పాలసీదారులకు ఆ స్థాయిలో ప్రయోజనం చేకూరబోదని పరిశ్రమ వర్గాలే చెప్తున్నాయి మరి. ఈ క్రమంలోనే బీమా బేస్ టారిఫ్ రేట్లు 3 నుంచి 5 శాతం పెరగవచ్చని హెచ్చరిస్తున్నారు. దీంతో ఇప్పుడు దీనిపై పెద్ద ఎత్తునే చర్చ జరుగుతున్నది. లైఫ్, హెల్త్ ఇన్సూరెన్స్ పాలసీలపై ఇప్పటివరకూ 18 శాతం జీఎస్టీ అమల్లో ఉండేది. దీనిని ప్రస్తుతం పూర్తిగా మినహాయించారు. అంటే జీఎస్టీ సున్నా శాతానికి చేరిందన్నమాట.

ఈ నెల 22వ తేదీ నుంచి ఈ నిర్ణయం అమల్లోకి రానున్నది. తాజా నిర్ణయంతో బీమా పాలసీలు చవగ్గా అందుబాటులోకి వస్తాయని.. మరింత మంది సామాన్యులు పాలసీలు తీసుకునేందుకు ఆసక్తి చూపిస్తారని.. ఇది వారిపై ఆర్థిక భారం తగ్గిస్తుందని కేంద్రంలోని పెద్దలు చెప్తున్నారు. అయితే బీమాపై జీఎస్టీని జీరోకి చేర్చినంత మాత్రాన పూర్తిగా ఈ ప్రయోజనాలు పాలసీదారులకు అందుతాయని చెప్పలేమని బీమా, ఆర్థిక రంగా నిపుణులు చెప్తున్నారు. కంపెనీలకు ఇన్‌పుట్ ట్యాక్స్ క్రెడిట్ (ఐటీసీ) ప్రయోజనాలు అందకపోవడమే దీనికి కారణమని విశ్లేషిస్తున్నారు.

**- ఏమిటీ ఐటీసీ?**

ప్రస్తుతం బీమా కంపెనీలు పాలసీలను అమ్మేటప్పుడే కొనుగోలుదారుల నుంచి 18 శాతం జీఎస్టీని వసూలు చేస్తున్నాయి. అలాగే ఈ సంస్థలు తాము పెట్టుకున్న కార్యాలయాలకు చెల్లిస్తున్న అద్దెకు, ఏజెంట్లకు ఇస్తున్న కమీషన్లకు, మార్కెటింగ్ తదితర కార్యకలాపాలకుగాను అన్ని దశల్లో ప్రభుత్వానికి జీఎస్టీని చెల్లిస్తూపోతున్నాయి. చివరకు ఈ మొత్తాన్ని పాలసీ అమ్మకాల ద్వారా వచ్చే జీఎస్టీ ఆదాయంలో మినహాయించుకొని మిగిలిన దాన్నే సర్కారుకు చెల్లిస్తున్నాయి. ఈ సర్దుబాటు సౌకర్యమే ఐటీసీ.

**- పాలసీలు మరింత ప్రియం**

జీఎస్టీ ఎత్తివేతతో ఐటీసీ క్లెయిములకు ఆస్కారమే లేకుండా పోతున్నది. దీంతో తమ వ్యాపార కార్యకలాపాలకు చేసే చెల్లింపుల భారం ఇకపై కంపెనీలపైనే పడబోతున్నది. అందుకే ఈ భారాన్ని పాలసీదారులపైనే కంపెనీలు వేసే వీలుందని ఇండస్ట్రీ విశ్లేషకులు చెప్తున్నారు. ఇదే జరిగితే పాలసీల బేస్ ప్రీమియం ధరలు 3 నుంచి 5 శాతం పెరగవచ్చని అంటున్నారు. కాబట్టి పాలసీదారులు చెల్లించే మొత్తాలు తగ్గినా.. ప్రీమియంపై జీఎస్టీ ఎత్తివేత పూర్తి ప్రయోజనం మాత్రం అందకపోవచ్చనే పేర్కొంటున్నారు.

ఉదాహరణకు.. గతంలో బేస్ ప్రీమియం నెలకు (జీఎస్టీని మినహాయించి) రూ.3,000 అనుకొంటే, ఇప్పుడు తాజా నిర్ణయంతో అది రూ.3,150 వరకు పెరగొచ్చని అంచనా. ఇదే విషయాన్ని హెచ్‌డీఎఫ్‌సీ ఎర్గో ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ అండ్ సీఎఫ్‌వో సమీర్ షా ఊటంకించారు. 'బీమాపై జీఎస్టీని ఎత్తివేసినప్పటికీ, ఐటీసీపై ఆందోళనలు నెలకొన్నాయి. దాని ప్రభావం వినియోగదారులపై ఉంటుంది' అని ఆయన తెలిపారు.

**- బేస్ టారిఫ్ పెరగొచ్చు**

బీమాపై జీఎస్టీని ఎత్తేయడంతో కంపెనీలు ఐటీసీ నష్టాలను భర్తీ చేసుకోవడానికి బేస్ టారిఫ్‌లను 3 నుంచి 5 శాతం పెంచే అవకాశం ఉన్నది. దీంతో ప్రీమియంలో పెరుగుదల కనిపించవచ్చు.

- కొటక్ ఇన్‌స్టిట్యూషనల్ ఈక్విటీస్ రీసెర్చ్

**- ప్రయోజనానికి కత్తెర**

పాలసీదారులకు జీఎస్టీ లాభం అంతంతే. ఇన్సూరెన్స్ కంపెనీలు బేస్ టారిఫ్‌లను పెంచే అవకాశాలే ఎక్కువగా కనిపిస్తున్నాయి.

- టిజో జోసెఫ్, సీఎఫ్‌వో, ఆనంద్ రాఠీ ఇన్సూరెన్స్ బ్రోకర్స్

**- బీమా సంస్థలు ఆలోచించాలి**

ఐటీసీ నష్టపరిహారం విషయంలో బీమా కంపెనీలు సానుకూలంగా నిర్ణయం తీసుకోవాలి. లేకపోతే జీఎస్టీ ఎత్తివేత పూర్తి ప్రయోజనాలు పాలసీదారులకు అందవు.

- రూరాష్ ఫైనాన్షియల్స్ ఎండీ రంజిత్

- బత్తుల విక్రమ్

## పూలే మార్ట్ ప్రైవేట్ లిమిటెడ్.. ప్రధాన కార్యాలయాన్ని సందర్శించిన వికారాబాద్ జిల్లా కుల గొల్ల కురుమ పెద్దలు&కంగ్టి ఎంపీడీఓ సత్తయ్య గారు



సత్యమేవ జయతే - సంగారెడ్డి సంగారెడ్డి : ఈ సందర్భంగా పూలే మార్ట్ ప్రైవేట్ లిమిటెడ్ మానేజింగ్ డైరెక్టర్ మరియు నేటివ్ ఇండియన్స్ ఫోరమ్ జాతీయ అధ్యక్షులు మాట్లాడుతూ..పూలే మార్ట్ ప్రైవేట్ లిమిటెడ్.. ప్రధాన కార్యాలయాన్ని సందర్శించి నన్ను సన్మానించి శుభాకాంక్షలు తెలియజేసిన వికారాబాద్ జిల్లా కుల గొల్ల కురుమ సంఘం పెద్దలు %c% కంగ్టి ఎంపీడీఓ సత్తయ్య గారికి ధన్యవాదములు తెలిపారు. బిసి ఎస్సిలు వ్యాపార రంగంలో రాణించాలని ఆర్థికంగా అభివృద్ధిచెంది నిలదొక్కుకోవాలని వారు అన్నారు. పూలే మార్ట్ యొక్క ప్రధాన ఎజెండా లక్ష్యము ఆశయము పేదలు బీసీ లు ఎస్సీ ఎస్టీ లు వ్యాపారం చేసి అభివృద్ధి చెందాలనే ఉద్దేశంతోనే పూలే మార్ట్ స్థాపించమన్నారు పల్లె నుండి పట్టణం వరకు పూలే మార్ట్ ల ను స్థాపించి బిసి ఎస్సి ఎస్టీ మైనార్టీల ఆర్థిక అభివృద్ధి కోసం కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో నేటివ్ ఇండియన్స్ ఫోరమ్ సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు బత్తుల విక్రమ్, సత్యమ్,గొల్ల శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## పోటెత్తిన భారీ అలలు.. తొలిసారి లాల్‌బగుచా రాజా నిమజ్జనం ఆలస్యం..!



సత్యమేవ జయతే - హైదరాబాద్ హైదరాబాద్ : గణేశ్ నవరాత్రులు ముగియడంతో దేశవ్యాప్తంగా నిమజ్జనాలు సంబరంగా జరిగాయి. అయితే.. ముంబైలోనే కాకుండా యావత్ భారతమంతా ప్రసిద్ధి చెందిన 'లాల్‌బగుచా రాజా' నిమజ్జనం మాత్రం ఆలస్యం అవుతోంది. షెడ్యూల్ ప్రకారం సెప్టెంబర్ 7 ఆదివారం ఉదయం 9 గంటలకు విగ్రహం గంగమ్మ ఒడికి చేరాలి. కానీ, సముద్రపు అలలు భారీగా వస్తుండడంతో లాల్‌బగుచా రాజాను తరలిస్తున్న పడవ నీటి మధ్యలో చిక్కుకుపోయింది. దాంతో.. నిమజ్జన ప్రక్రియను నిలిపివేశారు. నవరాత్రుల తర్వాత ఈ వినాయకుడు గంగమ్మ ఒడికి ఆలస్యం కావడం చరిత్రలో ఇదే మొదటిసారి.

శనివారం రాత్రి భక్తులు వీడ్కోలు పలుకగా లాల్‌బగుచా రాజాను నిమజ్జనానికి తరలించారు. దారుల వెంబడి భక్తుల నీరాజనాల మధ్య ఘనంగా శోభాయాత్ర నిర్వహించారు. ఆదివారం ఉదయం గిర్గామ్ చౌపట్టీ బీచ్ వద్దకు గణేశుడు చేరుకున్నాడు. అక్కడి నుంచి పెద్ద పడవ (ర్యాఫ్ట్)లో విగ్రహాన్ని ఎక్కించారు. అయితే.. అప్పటికే అలలు భారీ ఎత్తుతో వస్తున్నాయి. దాంతో.. లాల్‌బగుచా రాజా విగ్రహాన్ని తీసుకెళ్తున్న పడవ కొంతమేర నీట మునిగింది. 20 మంది వాలంటీర్లు, జాలరులు విగ్రహం ఉన్న తెప్ప అటూఇటూ జరగకుండా

సత్యమేవ జయతే



## పోచయ్య నివాళులు అర్పించిన మాజీ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్...



సత్య మేవ జయతే వికారాబాద్ జిల్లా.. ఆదివారం వికారాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని కొత్తగడి కి చెందిన డాక్టర్ రామచంద్రయ్య గారి తండ్రి పోచయ్య మరణించడంతో వారి నివాసానికి వెళ్లి, భౌతిక కాయానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన వికారాబాద్ జిల్లా బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ వెంటఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు, డాక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

## నూతన డాక్యుమెంట్ రైటర్ ప్రారంభించిన వికారాబాద్ టౌన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సుధాకర్ రెడ్డి..



సత్య మేవ జయతే వికారాబాద్ జిల్లా.. వికారాబాద్ మున్సిపల్ లోని ఆర్డిఓ ఆఫీస్ ముందు రోహిత్ కమ్యూనికేషన్స్ నూతన డాక్యుమెంట్ రైటర్ కార్యాలయాన్ని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించిన వికారాబాద్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు, మాజీ మున్సిపల్ ఫోర్ లీడర్ అర్ధ. సుధాకర్ రెడ్డి గారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మల్లారెడ్డి గారు, ప్రభాకర్, రఫీ, విజయ్, యాదవ రెడ్డి, ఇక్బాల్ తదితరులు పాల్గొన్నారు

## త్వరలో ఓల్డ్ సిటీలో మెట్రో పనులకు శ్రీకారం

**చకచకా సాగుతున్న రోడ్డు విస్తరణ పనులు**

**ప్రభావిత ఆస్తుల సంఖ్య 886కు కుదింపు**

**ఇప్పటికే 550కి పైగా ఆస్తుల కూల్చివేత పూర్తి**

**రూ.433 కోట్ల నష్టపరిహారం చెల్లింపు**

**మెట్రో స్తంభాలు, స్టేషన్ల నిర్మాణాల పనులకు సన్నాహాలు ముమ్మరం**



హైదరాబాద్: హైదరాబాద్ మెట్రో రైల్ పాతనగరం కారిడార్ నిర్మాణ పనులకు త్వరలోనే శ్రీకారం చుట్టనున్నారు. అవసరమైన పనులు కీలక దశకు చేరుకున్నాయని హైదరాబాద్ ఎయిర్ పోర్ట్ మెట్రో లిమిటెడ్ ఎండి ఎన్‌విఎస్‌రెడ్డి వెల్లడించారు. మొ త్తం ఏడున్నర కిలోమీటర్ల ఈ కారిడార్‌లో ప్రభావిత ఆస్తుల స్వాధీనం, వాటి కూల్చివేతలు, రోడ్డు విస్తరణ పనులు రైట్ ఆఫ్ వే కు సరిపడేదశకు వచ్చాయన్నారు. విస్తరణ పను లు శరవేగంగా చేస్తున్నామని, వీలైనంత త్వర గా పాత నగరం ప్రజల చిరకాల స్వప్నమైన మెట్రో రైల్ పట్టాలెక్కించడానికి శాయశక్తులా కృషి చేస్తున్నామని ఆయన చెప్పారు. మొద ట్లో ప్రభావిత ఆస్తుల సంఖ్య 1100గా అంచ నా వేసినప్పటికీ, వినూత్న ఇంజినీరింగ్ పరిష్కారాలను అమలు చేయడం వల్ల వాటి సం ఖ్య ఇప్పుడు 886కి వచ్చిందన్నారు. ఇప్పటికే దాదాపు 550పైగా ఆస్తుల కూల్చివేతలు పూ ర్తవుతున్నాయని, మిగతా ఆస్తులను కూడా విస్తరణకు అనువుగా కూల్చివేసే పనులు జరుగుతున్నట్టు మెట్రో ఎండీ తెలిపారు. ప్రభావిత ఆస్తులకు సంబంధించిన యజమానులకు ఇ ప్పటి వరకు రూ.433 కోట్ల నష్టపరిహారం చెల్లించినట్టు చెప్పారు. వర్షాలు, అనేక పండుగలు, మొహర్రం వంటి సందర్భాలలో కూడా స్థానికులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పనులు నిర్వహిస్తున్నామన్నారు.

ప్రభావిత ఆస్తులకు సంబంధించిన సంక్లిష్టమైన విద్యుత్ కేబుళ్లు కూల్చివేత, విస్తరణ పనులకు సవాళ్లుగా నిలిచినప్పటికీ, వాటిన్నిటినీ అధిగమించి ముందుకు వెళ్తున్నామని ఎండి చెప్పారు. మెట్రో స్తంభాలు, స్టేషన్ల నిర్మాణానికి సంబంధించిన సన్నాహక పనులు ముమ్మరంగా జరుగుతున్నట్టు ఎన్‌విఎస్ రెడ్డి వెల్లడించారు. ఇందుకు ప్రధానంగా అవసరమైన డిజిపిఎస్ సర్వే, భూగర్భంలో వివిధ యుటిలిటీలు, భూ సామర్థ్యం, మట్టి పరీక్షలు, అలైన్మెంట్ వెంబడి ఉన్న సున్నితమైన కట్టడాల పరిరక్షణ తదితర ఈ నాలుగు అంశాలపై ఇప్పుడు దృష్టి పెట్టామని, వీటన్నిటితో ప్రాజెక్టు నిర్మాణం సజావుగా జరిగేలా కృషి చేస్తున్నామని మెట్రో ఎండి స్పష్టం చేశారు. సాధారణ పరికరాలను ఉపయోగించే సాంప్రదాయ సర్వేకు భిన్నంగా ఖచ్చితత్వం ఇంకా పెంచేలా 'డిఫరెన్షియల్ గ్లోబల్ పొజిషనింగ్ సిస్టమ్' (డిజిపిఎస్) సర్వే విధానాన్ని ఉపయోగిస్తున్నట్టు ఎన్‌విఎస్ రెడ్డి తెలిపారు. ఇది అధునాతన సర్వే వ్యవస్థ వేగవంతమైన బహుముఖ కోణంలో డిజిటల్ రూపంలో ఫలితాలను చూపెడుతుందన్నారు. డిజిపిఎస్ నుండి పొందిన డేటాను పాత నగరంలో గతంలో చేసిన డ్రోన్ సర్వే నుండి పొందిన డేటాతో అనుసంధానించడం జరిగిందని, ఈ కసరత్తు వల్ల ప్రాజెక్ట్ అమలు మరింత వేగవంతం అవుతుందన్నారు. మొత్తం 7.5 కిలోమీటర్ల విస్తీర్ణాన్ని కొన్ని భాగాలుగా విభజించి అవసరమైన ప్రదేశాలలో కంట్రోల్ పాయింట్లను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. హై-ప్రెసిషన్ గ్లోబల్ నావిగేషన్ శాటిలైట్ సిస్టమ్స్ (జిఎన్ఎస్ఎస్) రిసీవర్లను, నిర్దేశిత ప్రదేశాలను ఖచ్చితంగా నిర్ణయించడానికి ఉపయోగిస్తున్నామన్నారు. ఉపగ్రహాల నెట్ వర్క్ ద్వారా పొందిన సిగ్నళ్ల ఆధారంగా ఈ స్థానాలను ఖచ్చితంగా గుర్తిస్తామని, ఇవి మెట్రో పనుల సర్వే, మ్యాపింగ్ లో కీలకమైనవి అవుతాయని చెప్పారు.

# ఇందిరమ్మ ఇండ్ల పేరుతో మట్టి దందా






సత్యమేవ జయతే - నర్సాపూర్ నర్సాపూర్ : ఇందిరమ్మ ఇండ్ల పేరిట కొందరు అక్రమార్కులు మట్టి దందాకు తెర లేపారు. ఇందిరమ్మ ఇండ్లకు మట్టిని తరలిస్తున్నామని చెబుతూ ఆ మట్టిని బయటకు విక్రయించి జేబులు నింపుకుంటున్నారు. వివరాల్లోకి వెళితే కాళేశ్వరం కాలువ కోసం తీసిన మట్టి అక్రమార్కుల పారిట వరంగా మారింది. మెదక్ జిల్లా నర్సాపూర్ మండల పరిధిలోని మహమ్మదాబాద్, జక్కపల్లి గ్రామ శివారులో కాళేశ్వరం ప్రాజెక్ట్ ప్యాకేజ్ 18లో భాగంగా గత బీఆర్ఎస్ హయాంలో కాళేశ్వరం కాలువ కోసం మట్టిని తోడి ఇరువైపులా కుప్పలుగా వేయడం జరిగింది. ఇదే అదునుగా చూసిన కొందరు అక్రమార్కులు ఇందిరమ్మ ఇండ్ల కంటూ మట్టిని తీసుకెళ్తూ సొమ్ము చేసుకుంటున్నారు. కాళేశ్వరం కాలువ నిర్మాణ పనుల కోసం వేసిన రోడ్డును అక్రమార్కులు యదేచ్ఛగా వాడుకుంటూ ట్రాక్టర్ జేసీబీల సహాయంతో మట్టిని తరలిస్తూ వ్యాపారం చేస్తున్నారు. అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో దొరికిందే సందంటూ అక్రమార్కులు మట్టిని తరలిస్తూ వేల రూపాయల దండుకుంటున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి అక్రమార్కుల ఆగడాలకు అడ్డుకట్ట వేసి కాళేశ్వరం మట్టిని కాపాడాలని స్థానికులు కోరుతున్నారు.

# గోదావరి తాగునీటి పథకానికి నేడే సిఎం శ్రీకారం

**%రూ.7,360 కోట్లతో ప్రాజెక్టు ఉస్మాన్ సాగర్, హిమాయత్ సాగర్ జలాశయాల నుంచి మూసీకి పునరుజ్జీవం**

**రెండేళ్లలో ప్రాజెక్టు పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్న ప్రభుత్వం**

**ఓఆర్ఆర్ ఫేజ్2లో భాగంగా ఇప్పటికే 15 రిజర్వాయర్ల నిర్మాణం**

**నేడు ప్రారంభించనున్న రేవంత్ రెడ్డి**



హైదరాబాద్: మూసీ పునరుజ్జీవన పథకంలో భాగంగా ఉస్మాన్ సాగర్, హిమాయత్ సాగర్ చెరువులను మంచినీటితో నింపేందుకు ఉద్దేశించిన గోదావరి డ్రింకింగ్ వాటర్ స్కీమ్ ఫేజ్ 2, 3 పథకానికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సోమవారం శంకుస్థాపన చేయనున్నారు. రూ.7360 కోట్లతో ప్రభుత్వం హామ్ విధానంలో ఈ ప్రాజెక్టును చేపడుతోంది. ఇందులో ప్రభుత్వం 40శాతం పెట్టుబడి పెట్టనుండగా, కాంట్రాక్ట్ కంపెనీ 60 శాతం నిధులు సమకూరుస్తుంది. రెండేళ్లలో ఈ ప్రా జెక్టును పూర్తి చేయాలని ప్రభుత్వం నిర్ణయించిం ది. ప్రాజెక్టులో భాగంగా మల్లన్నసాగర్ రిజర్వాయర్ నుంచి 20 టీఎంసీల నీటిని తరలిస్తారు. అందులో ఉస్మాన్ సాగర్, హిమాయత్ సాగర్ జలాశయాలు నింపి మూసీ పునరుజ్జీవనానికి 2.5 టీఎంసీలు కేటాయిస్తారు. మిగతా 17.50 టీఎంసీలు హైదరాబాద్ తాగునీటి అవసరాలకు వినియోగిస్తారు. మార్గమధ్యలో ఉన్న 7 చెరువుల ను నింపుతారు. డిసెంబర్ 2027 నాటికి హైదరాబాద్ తాగునీటి అవసరాలు తీర్చేందుకు, ప్రతి రో జు నల్లా నీటిని సరఫరా చేసేందుకు ఈ ప్రాజెక్టు ను లక్ష్యంగా ఎంచుకున్నారు.

ఓఆర్ఆర్ ఫేజ్2లో భాగంగా జిహెచ్ఎంసీ, ఓఆర్ఆర్ పరిధిలోని ము న్సిపాలిటీలు, మున్సిపల్ కార్పొరేషన్లు, గ్రామ పం చాయితీలకు తాగునీటి సరఫరా చేపట్టిన ప్రాజెక్టును ముఖ్యమంత్రి ప్రారంభిస్తారు. రూ.1200 కోట్లతో చేపట్టిన ఈ ప్రాజెక్టు ద్వారా 71 రిజర్వాయర్లు నిర్మించారు. వీటిలో కొత్తగా ఇటీవల నిర్మించిన 15 రిజర్వాయర్లను ముఖ్యమంత్రి ప్రారంభిస్తారు. సరూర్ నగర్, మహేశ్వరం, శంషాబాద్, హయత్‌నగర్, ఇబ్రహీంపట్నం, ఘట్‌కేసర్, కీసర, రాజేంద్రనగర్, షామీర్‌పేట్, మేడ్చల్, కుత్బుల్లాపూర్, ఆర్‌సీ పూరం, పటాన్‌చెరు, బొల్లారం మొత్తం 14 మండలాల్లోని 25 లక్షల మందికి తాగునీరు అందుతుంది. కోకాపేట్ లేఅవుట్ సమగ్ర అభివృద్ధి %-% నియో పోలీస్- సెజ్ కు తాగునీటితో పాటు మురుగునీటి వ్యవస్థను అభివృద్ధి చేసే రూ.298 కోట్ల ప్రాజెక్టుకు ముఖ్యమంత్రి శంకుస్థాపన చేస్తారు. రెండేళ్లలో పూర్తయ్యే ఈ ప్రాజెక్టుతో 13 లక్షల మంది లబ్ధి పొందుతారు.

# నేడు కాంగ్రెస్ విస్తృత స్థాయి సమావేశం



/హైదరాబాద్/ప్రత్యేక ప్రతినిధిః స్థానిక సంస్థల ఎన్నికలు, బిసి రిజర్వేషన్లు, నామినేటెడ్ పోస్టుల భర్తీ, పార్టీ కమిటీలు, జై బాపు, జై భీం, జై సంవిధాన్ కార్యక్రమ నిర్వహణ, ఈ నెల 15న కామారెడ్డిలో నిర్వహించబోయే బహిరంగ సభ ఏర్పాట్లపై చర్చించేందుకు ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ప్రత్యేకంగా సమావేశం కానున్నది. ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు బి. మహేష్ కుమార్ గౌడ్ అధ్యక్షతన జరిగే పార్టీ రాష్ట్ర విస్తృత స్థాయి సమావేశానికి ఏఐసిసి నాయకురాలు, పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జి మీనాక్షి నటరాజన్, పార్టీ రాష్ట్ర కార్యవర్గం, జిల్లా పార్టీ అధ్యక్షులు, కార్పోరేషన్ల చైర్మన్లు హాజరుకానున్నారు. ఇదిలాఉండగా స్థానిక సంస్థల ఎన్నికలకు ముందే నామినేటెడ్ పోస్టులను భర్తీ చేయాలన్న ఆలోచనతో నాయకత్వం ఉంది.

అయితే పెండింగ్‌లో ఉన్న అన్ని పోస్టులను మొత్తం ఒకేసారి ఇవ్వకుండా దశల వారీగా ఇవ్వాలని నేతలు భావిస్తున్నారు. ఒకేసారి ఇచ్చినట్లయితే, పదవులు రాని వారు నిరుత్సాహంతో పార్టీ అభ్యర్థుల విజయానికి కృషి చేయకుండా తప్పించుకునే అవకాశం లేకపోలేదన్నది వారి అభిమతం. ఈ నెల 15న కామారెడ్డిలో నిర్వహించబోయే బహిరంగ సభను విజయవంతం చేసేందుకు చేపట్టాల్సిన ఏర్పాట్లపైనా చర్చించనున్నారు. లక్ష మందితో బహిరంగ సభ నిర్వహించాలని నిర్ణయించారు. బిసి రిజర్వేషన్ల కోసం లోగడ కామారెడ్డిలో బిసి డిక్లరేషన్ ప్రకటించినందున, ఇప్పుడు మళ్ళీ అక్కడి నుంచే బిసి రిజర్వేషన్లను చట్ట పరంగా ఇవ్వలేకపోయినా, పార్టీ పరంగా ఇస్తామని హామీ ఇచ్చేందుకు ఏర్పాట్లు చురుగ్గా సాగుతున్నాయి.

కామారెడ్డిలో నిర్వహించే బహిరంగ సభకు హాజరుకావాల్సిందిగా ఏఐసిసి అగ్రనేత రాహుల్ గాంధీని పార్టీ రాష్ట్ర ఎంపిలు ఆహ్వానించారు. ఇంకా ఏఐసిసి అధ్యక్షుడు మల్లిఖఆర్జున ఖర్గేను, ఏఐసిసి నాయకుడు కెసి వేణుగోపాల్‌ను తదితరులను ఆహ్వానించారు. స్థానిక సంస్థల సమరంలో మెజారిటీ సీట్లు కైవసం చేసుకోవాలని కాంగ్రెస్ పట్టుదలగా ఉంది. స్థానిక ఎన్నికల్లో మెజారిటీ సీట్లు సంపాదించడం ద్వారా ప్రభుత్వం చేపట్టిన పథకాల పట్ల ప్రజలు సంతృప్తిగా ఉన్నారని, వారంతా తమతోనే ఉన్నారని చెప్పుకోవడానికి అవకాశం ఉంటుందని కాంగ్రెస్ భావిస్తోంది.

# ఎర్రబారిన నెలరాజు.. ఆకాశంలో భలే బ్లడ్‌మూన్

**రాత్రి 8.58 గంటలకు ఆరంభమైన సంపూర్ణ చంద్రగ్రహణం**

**11.41 గంటలకు బ్లడ్‌మూన్‌గా మారిన చందమామ**

**తెల్లవారు జామున 2.25గంటలకు విడిచిన గ్రహణం**



న్యూఢిల్లీ : ఖగోళ అత్యద్భుత ఘట్టంగా ఆదివారం సంపూర్ణ చంద్ర గ్రహణం ఆవిష్కృతం అయింది. భారతదేశంలో ఆదివారం రాత్రి 8.58 గంటలకు గ్రహణం ఆరంభమైంది. ఖగోళ పరిశోధనలకు అరుదైన అవకాశంగా గ్రహణం నిలిచింది. ఇదే దశలో తరతరాల సాంప్రదాయాలు, ప్రజల విశ్వాసాల క్రమంలో ఆదివారం సాయంత్రం నుంచే గ్రహణం పట్ల జాగ్రత్తలు తీసుకుంటూ జనం గడిపారు. పలు చోట్ల రాత్రి పది తరువాత జన సంచారం తగ్గింది. ఈ గ్రహణకాలం మొత్తం నిడివి 82 నిమిషాలుగా ఖరారు అయి ఉంది. రాత్రి పూట 11.41 ప్రాంతంలో చంద్రుడికి సూర్యుడికి మధ్య భూమి నీడ అడ్డుపడిన దశలో చంద్రుడు ఎరుపు రంగులో కన్పించిన ఘట్టం బ్లడ్‌మూన్‌గా వ్యవహరిస్తారు.

తెల్లవారుజామున 2.25 వరకూ ఈ గ్రహణం ఉంటుందని ప్లానిటోరియం అధికారులు తెలిపారు. భారత్‌తో పాటు న్యూజిలాండ్, ఆస్ట్రేలియా, యూరప్‌దేశాల్లో ఈ చంద్ర పరిణామం కన్పించింది. చంద్రుడు 82 నిమిషాల పాటు పూర్తిగా భూమి నీడలో ఉండే క్రమంలో చంద్రమండల వెలుపలి ఎరుపు పొరలు బ్లడ్‌మూన్‌కు ప్రతీకలు అయ్యాయి. ఈ గ్రహణం భారత్‌లోని అన్ని ప్రాంతాల్లోనూ నెలకొంది. అయితే మబ్బులు పట్టిన దశలో చంద్రుడి గ్రహణ దృశ్యాలను మామూలు కంటితో చూడలేకపోయారు.

# మైండ్ చురుగ్గా ఉండేందుకు అద్భుతమైన ప్రాణాయామం..



ఈ ప్రాణాయామం మానసిక ఆరోగ్యాన్ని పెంపొందిస్తుంది. ఒత్తిడిని తగ్గిస్తుంది. అలాగే నాడీ వ్యవస్థను శాంతపరుస్తుంది. దీని రెగ్యులర్ అభ్యాసం అధిక రక్తపోటు, నిద్రలేమి, మైగ్రేన్, ఒత్తిడి, కోపం, మానసిక రుగ్మతల నుంచి ఉపశమనాన్ని అందిస్తుంది. అలాగే ఇది సహనం, మానసిక ప్రశాంతత, నిర్ణయం తీసుకునే సామర్థ్యం, ఏకాగ్రతను పెంపొందించడంలో సహాయపడుతుంది. ఈ ప్రాణాయామం చేయడానికి.. వర్షం కారణంగా వాతావరణం మళ్లీ మారిపోయింది. వర్షాకాలం వచ్చినప్పుడల్లా చాలా మందిలో మూడ్ మారిపోతుంది. చాలా మందికి ఈ సమయంలో పనిలో నీరసంగా, సోమరితనంగా అనిపిస్తుంది. ఈ కాలంలో ప్రజల కార్యకలాపాలు తగ్గుతాయి. అలాంటప్పుడు మిమ్మల్ని మీరు చురుకుగా ఉంచుకోవడం చాలా కష్టం. శారీరక శ్రమ లేకపోవడం కూడా ఆరోగ్యానికి హాని కలిగిస్తుంది. అటువంటి పరిస్థితిలో కొన్ని సాధారణ ప్రాణాయామం మీరు చురుకుగా ఉండటానికి సహాయపడుతుంది. మిమ్మల్ని చురుకుగా ఉంచే రెండు ప్రాణాయామ భంగిమల గురించి తెలుసుకోండి.

**ఈ ప్రాణాయామాలు సోమరితనం నుండి బయటపడటానికి సహాయపడతాయి:**నాడిశోధన ప్రాణాయామ: ఈ ప్రాణాయామం మానసిక ఆరోగ్యాన్ని పెంపొందిస్తుంది. ఒత్తిడిని తగ్గిస్తుంది. అలాగే నాడీ వ్యవస్థను శాంతపరుస్తుంది. దీని రెగ్యులర్ అభ్యాసం అధిక రక్తపోటు, నిద్రలేమి, మైగ్రేన్, ఒత్తిడి, కోపం, మానసిక రుగ్మతల నుంచి ఉపశమనాన్ని అందిస్తుంది. అలాగే ఇది సహనం, మానసిక ప్రశాంతత, నిర్ణయం తీసుకునే సామర్థ్యం, ఏకాగ్రతను పెంపొందించడంలో సహాయపడుతుంది. ఈ ప్రాణాయామం చేయడానికి మీరు మీ వెన్నెముక నిటారుగా,. భుజాలు సడలించి పద్మాసన స్థితిలో కూర్చోండి. ఇప్పుడు మీ కుడి బొటన వేలితో మీ కుడి ముక్కు రంధ్రాన్ని మూసివేసి, ఎడమ ముక్కు రంధ్రం ద్వారా లోతైన శ్వాస తీసుకోండి. తర్వాత కుడి నాసికా రంధ్రం ద్వారా నిదానంగా శ్వాస వదలాలి. అప్పుడు మీ కుడి చేతి ఉంగరపు వేలితో మీ ఎడమ ముక్కు రంధ్రాన్ని మూసివేసి, కుడి నాసికా రంధ్రం ద్వారా లోతైన శ్వాస తీసుకోండి. అలాగే ఎడమ నాసికా రంధ్రం ద్వారా ఊపిరి పీల్చుకోండి. ఈ ప్రాణాయామం 4 నుండి 5 నిమిషాలు చేయండి. ఇది సోమరితనం నుంచి బయటపడటానికి సహాయపడుతుంది.ఈ ప్రాణాయామం శరీరంలోని టాక్సిన్స్‌ను బయటకు పంపడానికి సహాయపడుతుంది. శ్వాసను సులభతరం చేయడానికి మరియు శరీరానికి శక్తినివ్వడానికి, రక్తాన్ని శుద్ధి చేయడానికి కూడా సహాయపడుతుంది. అలాగే ఈ ప్రాణాయామం అలసటను తగ్గించి శరీరాన్ని చురుగ్గా ఉంచడంలో సహాయపడుతుంది. ఈ ప్రాణాయామం చేయడానికి పద్మాసన స్థితిలో కూర్చుని ఆపై మీకు నచ్చిన భంగిమలో మీ చేతులను మీ మోకాళ్లపై ఉంచండి. ఇప్పుడు లోతైన శ్వాస తీసుకోండి. నెమ్మదిగా ఊపిరి పీల్చుకోండి. దీన్ని కనీసం 20 నుంచి 30 సార్లు రిపీట్ చేయండి. ఈ ప్రాణాయామం మీ సోమరితనాన్ని వదిలించుకోవడానికి సహాయపడుతుంది. ఇలా క్రమం తప్పకుండా ప్రాణాయామం, యోగాభ్యాసం చేయడం వల్ల సోమరితనం తొలగిపోవడమే

# ఈ రకమైన చాక్లెట్ తింటే.. మెదడు, గుండె ఆరోగ్యంగా పని చేస్తాయి!!



కొంత మందికి చాక్లెట్స్ అంటే చాలా ఇష్టం. చిన్న వారి నుంచి పెద్ద వారి వరకూ చాక్లెట్లను ఇష్టంగా తింటారు. కొంత మంది అయితే అదే పనిగా తింటూంటారు. కానీ ఏదైనా అతిగా అయితే అనారోగ్య సమస్యలు తలెత్తే అవకాశం ఉంది. అలాగే చాక్లెట్స్ కూడా మితంగా తినొచ్చు. కానీ మరీ ఎక్కువగా తినకూడదు. దీంతో ఎక్కువగా నోటి, దంత సమస్యలు తలెత్తుతాయి. కానీ వీటి వల్ల ఆరోగ్య ప్రయోజనాలు కూడా ఉన్నాయండోయ్.క్రమం తప్పకుండా ఒక చిన్న ముక్క డార్క్ చాక్లెట్ తింటే.. ఆరోగ్యాన్ని సొంతం చేసుకోవచ్చు. డార్క్ చాక్లెట్ లో కూడా మనకు మంచి చేసే పోషకాలు ఉన్నాయి. ఇందులో ఉండే విటమిన్లు, యాంటీ యాక్సిడెంట్లు, ఖనిజాలు శరీరానికి ఎంతో హెల్ప్ చేస్తాయి. అయితే ఈ డార్క్ చాక్లెట్ ను ఎలా తీసుకోవాలి? ఏ విధంగా తీసుకుంటే మనల్ని రక్షిస్తుందో ఇప్పుడు తెలుసుకుందాం.

**మెదడు ఆరోగ్యం:**టీ, కాఫీలతో ఇలాంటి ఆహార పదార్థాలు తీసుకుంటున్నారా.. అయితే మీకు ఈ జబ్బులు రావడం గ్యారెంటీ! డార్క్ చాక్లెట్ తినడం వల్ల జ్ఞాపక శక్తి పెరగడంతో పాటు.. మెదడు చురుకుగా పని చేస్తుంది. ఈ చాక్లెట్ లో ఉండే ఫ్లవనాయిడ్స్ మెదడు ఆరోగ్యంలో కీలక పాత్ర పోషిస్తాయి. మెదడు కణాలు దెబ్బతినకుండా చూస్తాయి.

**డయాబెటీస్ కంట్రోల్ లోకి వస్తుంది:**అదేంటి చాక్లెట్ తీపి కదా.. తింటే డయాబెటీస్ పెరుగుతుంది అని అనుకుంటున్నారా. అయితే డార్క్ చాక్లెట్ మాత్రం.. రక్తంలోని షుగర్ స్థాయిలను తగ్గిస్తుంది. అలాగే తరచూ తింటూ ఉంటే టైప్-2 డయాబెటీస్ రాకుండా బాగా వర్క్ అవుతుందని అంటున్నారు నిపుణులు. చర్మానికి రక్షణగా:డార్క్ చాక్లెట్ చర్మ రక్షణకు చాలా బాగా పని చేస్తుంది. ఇందులో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు.. స్కిన్ హెల్దీగా ఉండేలా చూస్తుంది. అలాగే డార్క్ చాక్లెట్ తినడం ఇష్టం లేని వారు ఫేస్ ప్యాక్ గా కూడా వేసుకోవచ్చు. ఇలా చేస్తే ముఖంపై ఉన్న మృత కణాలు తొలగిపోతాయి. అలాగే ఇందులో అధికంగా ఫ్లేవనాయిడ్స్ ఉంటాయి కనుక.. యూవీ కిరణాల నుంచి కూడా చర్మాన్ని రక్షిస్తుంది.

**మూడ్ ని మార్చుతుంది:**ఒక్కోసారి మనకు చాలా ఆందోళనకు గురి అవుతూ ఉంటాయి. వర్క్ టెన్షన్ లేదా ఇంట్లోని ఇబ్బందుల కారణంగా సతమతమవుతూ ఉంటాయి. మనసు చిక్కాకుగా అనిపిస్తుంది. ఇలాంటి సమయంలో డార్క్ చాక్లెట్ తింటే తేలికగా అనిపిస్తుంది. ఈ చాక్లెట్ ఎండార్ఫిన్స్ ఉత్పత్తిని చేస్తాయి. వీటి కారణంగా వెంటనే మూడ్ మారి, యాక్టీవ్ గా అవుతారు.

**గుండె ఆరోగ్యంగా ఉంటుంది:** డార్క్ చాక్లెట్ తినడం వల్ల గుండె కూడా ఆరోగ్యంగా ఉంటుంది. ఇందులో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు రక్త ప్రసరణను మెరుగు పరుస్తుంది. దీని వల్ల రక్త పోటు వచ్చే రిస్క్ తగ్గుతుంది. అలాగే రక్త నాళాలు మెరుగ్గా పని చేస్తాయి. క్రమం తప్పకుండా డార్క్ చాక్లెట్ ను ఓ చిన్న ముక్క తింటే గుండె జబ్బులు వచ్చే అవకాశం తక్కువగా ఉంటుంది.

# ప్రతి అమ్మాయి 25 ఏళ్ల తర్వాత ఈ ఆహారాలు తప్పక తీసుకోవాలి.. లేదంటే మునుముందు ఆ సమస్యలు తప్పవు

ఆడ పిల్లలు కౌమార దశలో ఆరోగ్య ఆహారం తీసుకోకుంటే జీవితాంతం అనారోగ్య సమస్యలు వెంటాడుతాయి. ముఖ్యంగా 25 ఏళ్ల వయస్సులో చదువు, వృత్తి, వివాహం మొదలైనవన్నీ వారి జీవితంలో ముఖ్యమైన భాగంగా మారతాయి. ఈ వయసులో కొందరు అమ్మాయిలు మాస్టర్స్ డిగ్రీ చదివితే, మరికొందరేమో ఉద్యోగాలు చేస్తుంటారు. మరికొందరు పోటీ పరీక్షలకు సిద్ధమవుతుంటారు. బిజీ లైఫ్‌లో పోషకాహారానికి దూరం అవుతుంటారు. ఈ వయసులో అమ్మాయిల ఆరోగ్యాన్ని మంచి..

ఆడ పిల్లలు కౌమార దశలో ఆరోగ్య ఆహారం తీసుకోకుంటే జీవితాంతం అనారోగ్య సమస్యలు వెంటాడుతాయి. ముఖ్యంగా 25 ఏళ్ల వయస్సులో చదువు, వృత్తి, వివాహం మొదలైనవన్నీ వారి జీవితంలో ముఖ్యమైన భాగంగా మారతాయి. ఈ వయసులో కొందరు అమ్మాయిలు మాస్టర్స్ డిగ్రీ చదివితే, మరికొందరేమో ఉద్యోగాలు చేస్తుంటారు. మరికొందరు పోటీ పరీక్షలకు సిద్ధమవుతుంటారు. బిజీ లైఫ్‌లో పోషకాహారానికి దూరం అవుతుంటారు. ఈ వయసులో అమ్మాయిల ఆరోగ్యాన్ని మంచి స్థితిలో ఉంచడానికి, హార్మోన్ల సమతుల్యతను కాపాడుకోవడానికి, ఎనర్జిటిక్‌గా ఉండటానికి పోషకాహారం తీసుకోవాలి. పీరియడ్స్, మూడ్ స్వింగ్స్ నుంచి కూడా రక్షిస్తుంది. అమ్మాయిల ఆరోగ్యం పదిలంగా కాపాడుకోవడానికి 25 ఏళ్ల తర్వాత ఏయే ఆహారం తీసుకోవాలో పోషకాహార నిపుణులు సూచిస్తున్నారు. అవేంటో తెలుసుకుందాం..

**ఆరోగ్యకరమైన కార్బోహైడ్రేట్లు...** కార్బోహైడ్రేట్లు శక్తిని ఇవ్వడంలో కీలక పాత్ర పోషిస్తాయి. స్త్రీలలో కండరాల కంటే కొవ్వు కణాలు ఎక్కువగా ఉంటాయి. దీని కారణంగానే వారు బరువు త్వరగా పెరుగుతారు. శారీరక శ్రమ చేసేవారిలో కొవ్వు వేగంగా పెరగదు. శరీరాన్ని శక్తివంతంగా ఉంచడానికి కాంప్లెక్స్ పిండి పదార్థాలు తీసుకోవాలి. కాంప్లెక్స్ పిండి పదార్థాలు తృణధాన్యాలు, వోట్స్, హోల్ వీట్ పాస్తాలో సమృద్ధిగా ఉంటాయి.

**ఆరోగ్యకరమైన కొవ్వులు...** శరీరానికి ఆరోగ్యకరమైన కొవ్వు కూడా అవసరం. అసంతృప్త కొవ్వు ఆరోగ్యకరమైనదిగా పరిగణించబడుతుంది. సాల్మన్ ఫిష్, బాదం, వాల్‌నట్స్, ఇతర నట్స్, ఆలివ్ ఆయిల్, ఫిష్ ఆయిల్‌లో అసంతృప్త కొవ్వులు ఉంటాయి.

ఆరోగ్యకరమైన కొవ్వులు తీసుకోవడం వల్ల శరీరంలో సెరాటోనిన్ అనే హ్యాపీ హార్మోన్ స్థాయి పెరుగుతుంది. ఇది మనసు సంతోషంగా ఉండేలా చేస్తుంది. దీనితో పాటు రక్త ప్రవాహాన్ని మెరుగుపరుస్తుంది. గుండె ఆరోగ్యాన్ని కూడా కాపాడుతుంది. చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గిస్తుంది. ఎముకల నొప్పిని నివారిస్తుంది.

**ఐరన్...** సాధారణంగా అమ్మాయిలలో పీరియడ్స్ కారణంగా ఐరన్ లోపం ఎక్కువగా కనిపిస్తుంది. కాబట్టి వారు ఐరన్ రిచ్ ఫుడ్స్ తీసుకోవాలి. బీట్‌రూట్, ఉసిరి, పాలకూర, దానిమ్మ వంటి వాటిల్లో ఐరన్ పుష్కలంగా ఉంటుంది.

**ఫైబర్..** ఫైబర్ జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. సగానికి పైగా వ్యాధులు జీర్ణక్రియ సరిగా జరగకపోవడం వల్లనే వస్తాయి. చాలా మంది పచ్చి కూరగాయలు లేదా సలాడ్ తినడం ఇష్టపడరు. అయితే మీ ఆరోగ్యం బాగుండాలంటే పచ్చి కూరగాయలను తప్పకుండా తినండి. ఆడపిల్లల ఆరోగ్యానికి చాలా ముఖ్యమైన ఫైబర్ వీటిలో చాలా ఉంటాయి.



# ఆదమరిస్తే అలర్జీ!

అలర్జీ.. ఎప్పుడో ఒకప్పుడు, ఎవరో ఒకరిని ఇబ్బందిపెట్టే సమస్యే. బయటికి వెళ్లినప్పుడు కొందరికి దురద, దద్దుర్లు లాంటివి వస్తుంటాయి. మరికొందరిని అకారణంగానూ వేధిస్తుంటాయి. కాబట్టే, చికిత్స కోసం వైద్యుడి దగ్గరికి వెళ్లినప్పుడు.. ఏం న్నారన్నది ఆరా తీస్తారు. మీరు తీసుకున్న ఆహారంలోని ఏదో ఒక పదార్థం మీ శరీరానికి పడకపోయి ఉండొచ్చనే అంచనాకు వస్తారు. ఇలా, పడని పదార్థాలు లేదా మూలకాలు వివిధ అవయవాలలోకి ప్రవేశించినప్పుడు.. నిరసనగా మన శరీరం చూపించే ప్రతి చర్యనే అలర్జీ అంటారు. కొందరికి పుట్టుకతో అలర్జీలు వస్తాయి. అసలు అలర్జీలకు కారణాలేంటి? ఎన్ని రకాలు? వాటి లక్షణాలేంటి? .. ఈ వారం 'ఊపిరి'లో తెలుసుకుందాం.మన శరీర తత్వానికి సరిపడని పదార్థాలు తిన్నా, తాగినా, పీల్చినా, తాకినా.. మనకు సరిపోని ప్రాంతంలో ఎక్కువసేపు గడిపినా.. అలర్జీ రావచ్చు. కొన్ని పుష్పాల పుప్పొడి, ఫంగస్ కూడా కొందరికి ఇబ్బంది కలిగిస్తాయి. నూటికి 35శాతం మందిలో.. ఈ పడని పదార్థాలు శరీరంలోకి వెళ్లి మలమూత్ర విసర్జన ద్వారా బయటికి రాకుండా.. రక్తంలో కలిసిపోతాయి. దీనివల్ల శరీరం లోపల గాయాలు, పుండ్లు ఏర్పడతాయి. వైద్య పరిభాషలో ఇదే.. అలర్జీ. ఈ మార్పు అవయవంలోని ఏ భాగంలో ఏర్పడితే.. ఆ భాగం తీవ్రంగా ప్రభావితం అవుతుంది. ఊపిరితిత్తుల్లోకి పోతే దగ్గు, చర్మంపై సోకితే దురద, ముక్కులోకి దూరితే తుమ్ములు ఉక్కిరిబిక్కిరి చేస్తాయి.

**అలర్జిక్ మార్చ్, అటోపిక్ మార్చ్ ..**

తల్లిదండ్రుల్లో ఏ ఒక్కరికి ఈ సమస్య ఉన్నా పుట్టబోయే బిడ్డకు అలర్జీ వచ్చే ఆస్కారం 50 శాతం వరకూ ఉంది. ఇద్దరికీ ఉంటే 70 శాతం మేర ఉంటుంది. అలా పుట్టిన పిల్లలు ఐదు నుంచి పదేండ్ల లోపు కానీ, పదిహేను నుంచి ఇరవై ఏండ్ల లోపు కానీ.. అలర్జీలకు గురికావచ్చు. వీటినే 'చైల్డ్‌హుడ్ అలర్జీస్' అంటారు. కొంతమందికి బాల్యంలో ఎలాంటి అలర్జీలు లేకపోయినా.. 40 నుంచి 60 ఏండ్ల వయసులో బయట పడవచ్చు. చిన్నప్పుడే బిడ్డలో అలర్జీ లక్షణాలు కనిపించినా నిర్లక్ష్యం చేస్తారు కొందరు. సరైన చికిత్స అందించకుండా తాత్కాలిక ఉపశమనం కోసం మందులు, ఇన్‌హేలర్స్ వాడితే.. పెద్దగా లాభం ఉండదు. అంతేకాదు, అలర్జీ తాలూకు గాయం ఒక అవయవం నుంచి మరో అవయవానికి వ్యాపిస్తుంది. కొన్ని రోజుల తరువాత సైనసైటిస్‌గా స్థిరపడే ఆస్కారం ఉంది. ఇలా ఒక అవయవం నుంచి మరో అవయవానికి అలర్జీ మారడాన్ని 'అలర్జిక్ మార్చ్ లేదా అటోపిక్ మార్చ్' అంటారు.

**7 నుంచి 9 రకాలు**

ఆయా అవయవాలపై చూపే ప్రభావం ఆధారంగా అలర్జీలు ఏడు నుంచి తొమ్మిది రకాలు. అందులోనూ ఎక్కువగా కనిపించేవి ఐదు రకాల అలర్జీలే. ఆ లక్షణాలను గుర్తించి తగిన చికిత్స తీసుకుంటే సరిపోతుంది. నిర్లక్ష్యం చేసినకొద్దీ ఇబ్బందే. చిట్కా వైద్యాలను నమ్ముకుంటే బాధపడాల్సి వస్తుంది.



**1. అలర్జిక్ ఆస్తమా– ఉబ్బసం**

అలర్జిక్ ఆస్తమా ఊపిరితిత్తులకు అలర్జీ రావడం వల్ల సోకుతుంది. దీనివల్ల రోగి శ్వాస సంబంధ సమస్యను ఎదుర్కొంటాడు.

**లక్షణాలు**

పొడి దగ్గు.
దగ్గుతో పాటు తెమడ పడటం.
ఆయాసం.
ఛాతీ బరువుగా ఉండటం.
గొంతులో దురదగా అనిపించడం.

నిర్ధారణ పద్ధతులు

1. గ్లోబల్ గోల్డ్ స్టాండర్డ్ అలర్జీ స్కిన్ టెస్టింగ్ చాలాచోట్ల అందుబాటులో ఉన్నది. దీనిద్వారా రెండేండ్ల చిన్నారి నుంచి ఎనభై ఏండ్ల వారి వరకూ.. ఎవరికైనా పరీక్షలు చేయవచ్చు.

2. ఫాడియో టాప్ బ్లడ్ మెథడ్%ొా%.దీని ద్వారా కూడా అలర్జీ నిర్ధారణ చేయవచ్చు. సుమారు 180 రకాల అలర్జన్స్, 100 ఆహార పదార్థాలు, 80 పర్యావరణ పదార్థాలను ఈ రెండు పద్ధతుల్లో పరీక్షించవచ్చు. అరగంటసేపు జరిగే ఈ పరీక్ష అనంతరం రోగికి ఎలాంటి ఆహార పదార్థాలు పడటం లేదు, ఎలాంటి పర్యావరణ పరిస్థితులు సరిపోవడం లేదు అన్నది తెలిసిపోతుంది.

**2. అలర్జిక్ రైనైటిస్**

అలర్జిక్ రైనైటిస్.. అలర్జీ ముక్కులోకి విస్తరించడం వల్ల వస్తుంది.

**లక్షణాలు**

ముక్కులో దురద.
ఎక్కువగా తుమ్ములు.
ముక్కు కారడం.

**3. అలర్జిక్ సైనసైటిస్**

అలర్జిక్ సైనసైటిస్ అనేది.. ముఖ భాగంలో ఉన్న ఎముక రంధ్రాలలో అలర్జీ కేంద్రీకృతమైనప్పుడు ఇబ్బంది పెడుతుంది. ఎముక లోపల నీళ్లు ఉండిపోవడం వల్ల ఇన్ఫెక్షన్ వచ్చి.. మొదట పచ్చని చీముగా, తరువాత చిక్కటి చీముగా మారి జిగురులా ఉండిపోతుంది.

**లక్షణాలు**

తీవ్రమైన తలనొప్పి.
కళ్లు లాగడం.
చికాకు పెరగడం.
ఫోకస్ తగ్గడం.

**4. అలర్జిక్ అర్టికేరియా**

చర్మం అలర్జీకి ఇది మరో పేరు.

లక్షణాలు

చర్మం ఎండిపోవడం.
ఆ తరువాత దురద ఏర్పడటం.
దద్దుర్లుగా మారడం.
సమస్య తీవ్రమైనప్పుడు పెదవులు వాచిపోవడం.
ముఖం వాచిపోవడం.
మర్మావయవాలు వాచిపోవడం.

అప్పటికీ చికిత్స తీసుకోకపోతే అనాఫలాక్సిస్ అనే ప్రాణాంతకమైన పరిస్థితులను ఎదుర్కోవాల్సి వస్తుంది. అనాఫలాక్సిస్ తీవ్రమైన అలర్జీ. ఐదు నిమిషాల్లోపు చికిత్స అందకపోతే రోగి మృత్యువాత పడవచ్చు. ఇది నూటికి 1-2శాతం మందికి ఉండే అవకాశం ఉంది. సాధారణ అలర్జీలను నిర్లక్ష్యం చేస్తే కనుక.. అవి తీవ్ర రూపం ధరించి అనాఫలాక్సిస్ దశకు చేరుకునే ఆస్కారం ఎక్కువ. అంతవరకూ రాకుండా జాగ్రత్తపడాలి. నిపుణులైన వైద్యులను సంప్రదించాలి.

**5. అలర్జిక్ కోలైటిస్**

పేగుల్లో అలర్జీ కేంద్రీకృతం కావడం వల్ల అలర్జిక్ కొలైటిస్ ఏర్పడుతుంది.

**లక్షణాలు**

తీవ్రమైన కడుపు నొప్పి.
తిన్న వెంటనే కడుపు నొప్పి.
కడుపు ఉబ్బరం
ఆకలి మంద గించిపోవడం.
..ఇలాంటి వ్యాధులను ఎండోస్కోపి పరీక్ష ద్వారా కూడా మనం గుర్తించలేం.

**ప్రధాన కారకాలు..**

హౌజ్ డస్ట్ మైట్ కంటికి కనపడని 8 కాళ్ల సూక్ష్మక్రిమి..70 నుంచి 80శాతం మందికి అలర్జీలు రావడానికి ఇదే కారణం. పార్థీనియం-వయ్యారి భామ మొక్క పుప్పొడి సుమారు 50-60 శాతం అలర్జీలకు మూలం. బొద్దింకలు-బొద్దింకల విసర్జన వలన 30-40శాతం ఆస్తమా రోగులు అలర్జిక్ రైనైటిస్ వంటి రుగ్మతలకు గురయ్యే అవకాశం ఉంది. ఆల్టర్‌నేరియా-ఇది ఫంగస్ జాతికి చెందినది. సుమారు 50 నుంచి 60 శాతం అలర్జీలు దీనివల్ల వచ్చే అవకాశం ఉంటుంది.

**చికిత్స విధానం**

అలర్జన్స్ స్పెసిఫిక్ సబ్‌లింగ్వల్ ఇమ్యునో థెరపీ ఐదేండ్ల లోపు నుంచి ఎనభై ఏండ్ల వారికి అలర్జీ నిర్ధారణ ఆధారంగా నాలుక కింద రెండు చుక్కలు వేసి.. రెండేండ్ల వరకు చికిత్స అందిస్తే 50-60శాతం అలర్జీలు తగ్గే అవకాశం ఉంది.

**యాంటీ ఐజీఈ థెరపీ**

ఆస్తమా తీవ్రంగా ఉన్నవారికి లేదా అలర్జిక్ రైనైటిస్, అలర్జిక్ అర్టికేరియా ఉన్నవారికి, రక్తంలో సీరం ఐజీఈ అలర్జీ శాతం ఎక్కువ ఉన్నవారికి ఇంజక్షన్ రూపంలో ఇస్తారు.

**ఔషధాలు**

అలర్జీల ఆధారంగా రోగికి అవసరమైన మందులను ఏడాది కాలంపాటు ఇవ్వడం జరుగుతుంది.

**కరోనా వ్యాక్సిన్ వల్ల**

2020 ఆగస్టులో కేంద్ర ప్రభుత్వం జారీచేసిన మార్గదర్శకాల్లో.. అలర్జీ ఉన్నవారు కరోనా వ్యాక్సిన్ తీసుకోకపోవడం మంచిదని సూచించారు. దీనివల్ల కొందరిలో ఆయా అలర్జీలు తీవ్రరూపం దాల్చే ప్రమాదం ఉన్నట్టు మార్గదర్శకాల్లో పేర్కొన్నారు. కొవిడ్ తీవ్రతకు గురైనవారిలో శ్వాసకోశ సమస్యలు ఉన్నవారే అధికం. రోగ నిరోధక శక్తిని పెంచే ఆహారంతో, ఆరోగ్యకర జీవనశైలితో, అప్రమత్తతతో.. అన్నిటికీ మించి మంచి వైద్యంతో ఈ రుగ్మతను తేలికగా అధిగమించవచ్చు.

# రక్తం పీల్చేసే.. తలసేమియా!

రక్తం..
శరీరాన్ని నడిపిస్తుంది. రక్త ప్రసరణ నిరంతర ప్రక్రియ. శరీరం చేసే పని.. ఖర్చయిన రక్తాన్ని బట్టి కొత్త రక్తం ఉత్పత్తి అవుతుంది. కానీ.. కొందరు చిన్నపిల్లల్లో రక్తం నీళ్లు తాగినట్లే ఖర్చవుతుంది. ఉత్పత్తి కూడా మందగిస్తుంది. మరి బతికేది ఎట్లా? శరీరం పనిచేసేది ఎట్లా? నిరంతరాయంగా రక్తం ఎక్కించడం ఒక్కటే మార్గం. మే 8న అంతర్జాతీయ తలసేమియా దినోత్సవం సందర్భంగా దీని గురించి తెలుసుకుందాం!అవయవాలన్నీ సక్రమంగా పని చేయాలంటే రక్తం అవసరం. మానవ జీవక్రియలన్నీ రక్త ప్రసరణ ఆధారంగానే జరుగుతాయి. ఎర్ర రక్తకణాలైనా.. తెల్ల రక్తకణాలైనా సమాన స్థాయి లో ఉంటేనే ఆరోగ్యంగా ఉంటా రు. అయితే కొందరి శరీరంలో ఎర్ర కణాలు తగ్గుతాయి. అవసరమైనంత రక్తం ఉత్పత్తి కాదు. ఇదే తలసేమియా.





**ఏంటీ తలసేమియా?**

ఎముక మూలుగలో హిమోగ్లోబిన్ ఉండే ఎర్రరక్తకణాల ఉత్పత్తి నిలిచిపోవడాన్ని తలసేమియా వ్యాధి అంటారు. మేనరికపు వివాహాలు చేసుకున్న తల్లిదండ్రుల వల్ల జన్యుపరంగా ఇది సంక్రమిస్తుంది. సెంటర్ ఫర్ డిసీజ్ కంట్రోల్ లెక్కల ప్రకారం ప్రపంచంలో 4.5% మంది చిన్నారులు ఈ వ్యాధితో బాధపడుతున్నారు. 25% మంది పుట్టుకతోనే ఈ వ్యాధిగ్రస్తులయ్యే ప్రమాదం ఉంది. మిగతా 25% మంది సంపూర్ణ ఆరోగ్యవంతులు కావచ్చు. మరో 50% కేవలం వాహకులుగా మిగిలిపోవచ్చు. వీరికి పెద్దగా సమస్యలు ఉండవు. కానీ మరో వాహకుడి ద్వారా కలిగిన సంతానానికి మాత్రం తలసేమియా వస్తుంది.

**ఎన్ని రకాలు? తలసేమియా రెండు రకాలు.**

**1.ఆల్ఫా తలసేమియా ఇది రెండు రకాలు.**

హిమోగ్లోబిన్ హెచ్: ఎముకల సంబంధిత సమస్యలు వస్తాయి. నుదురు, దవడల వద్ద ఎముకలు పరిమాణానికి మించి పెద్దగా ఉంటాయి. బుగ్గలు పెరుగుతుంటాయి. కామెర్లు సోకి, చర్మం పసుపురంగులోకి మారిపోతుంది. కళ్లల్లోని నల్ల గుడ్డు పెద్దగా కనిపిస్తుంది. హైడ్రాప్స్ ఫెటలిస్: ఇది సోకిన శిశువులు జన్మించిన కొద్దిరోజులకే మరణిస్తారు. కొంతమంది గర్భంలోనే చనిపోతుంటారు. 2.బీటా తలసేమియా: ఇది మేజర్ తలసేమియా, ఇంటర్మీడియా తలసేమియా అని రెండు రకాలు. పిల్లలకు రెండేళ్ల వయస్సు రావడానికి ముందే మేజర్ తలసేమియా లక్షణాలు బయటపడతాయి. ఈ వ్యాధివల్ల బీటా గ్లోబిన్ జన్యువులు ప్రభావితమవుతాయి. పిల్లల ప్రాణానికి ప్రమాదం కలిగే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి. ఇది సోకినవారికి తరచుగా రక్తాన్ని ఎక్కిస్తుండాలి. ఇంటర్మీడియా తలసేమియా తీవ్రత బీటా కంటే తక్కువగా ఉంటుంది.

**లక్షణాలు**

-తలసేమియా వ్యాధి సోకిన పిల్లల్లో లక్షణాలు ముందుగా బయటపడవు. కాస్త ఆలస్యంగా బయటపడుతాయి.

-ఈ వ్యాధి చిన్నారులలో మూడు నెలల వయస్సు నుంచి 18 నెలల వయస్సు మధ్య బయటపడుతుంది.

-ముఖం పీక్కుపోయి, బాల్యంలోనే ముడతలు పడినట్టుగా ఉంటుంది.

-తరచుగా అనారోగ్యాలు వస్తుంటాయి.

-ఆకలి సరిగా ఉండదు. మందకొడిగా ఉంటారు.

-శారీరక ఎదుగుదల కనిపించదు.

-పిల్లలు పాలిపోయినట్టుగా ఉంటారు. శరీర రంగులోనూ తేడా ఉంటుంది.

-కామెర్లు సోకి చర్మం పసుపు రంగులోకి మారుతుంది.

-కొన్నిసార్లు కళ్లల్లోని తెల్లగుడ్డు పసుపు రంగులో కనిపిస్తుంది.

-బొడ్డు భాగంలో వాపు ఉంటుంది.

**నిర్ధారణ ఎలా?**

తలసేమియా వ్యాధిని నిర్ధారించడానికి కొన్ని ముఖ్యమైన పరీక్షలు చేయాలి. దంపతులు, గర్భిణులకు హెచ్‌బీ, ఎ2 స్థాయి రక్త పరీక్షలు చేస్తారు. గర్భిణులకు సీవీసీ శాంపిల్ పరీక్షలు చేసి శిశువుకు తలసేమియా ఉందా లేదా? అన్న విషయం నిర్ధారిస్తారు. హిమోగ్లోబిన్ ఎలక్ట్రోఫోరెసిస్ పరీక్ష ద్వారా ఈ వ్యాధి లక్షణాలను తెలుసుకోవచ్చు. ఈ పరీక్ష ద్వారా ఎర్ర రక్తకణాల్లో ఉన్న వివిధ కణజాలాలను వేరుచేస్తారు. వాటిలో విభిన్నంగా ఉన్న కణజాలాలను గుర్తిస్తారు.

**ఎలా వస్తుంది?**

ఆక్సీజన్‌ను రక్తం ద్వారా శరీరంలోని అన్ని భాగాలకూ అందించే బాధ్యత హిమోగ్లోబిన్‌దే. తలసేమియా రోగుల్లో శరీరానికి అవసరమైనంతగా ఎముకల మూలుగల్లో హిమోగ్లోబిన్ ఉత్పత్తి కాదు. కొన్నిసార్లు ఉత్పత్తయినా ఎక్కువకాలం నిల్వ ఉండదు. హిమోగ్లోబిన్ నిల్వలు దారుణంగా పడిపోతాయి. అలా పడిపోయిన ప్రతిసారీ హిమోగ్లోబిన్‌ను కృత్రిమంగా రక్తం ద్వారా అందించాలి. సకాలంలో అందించకపోతే ప్రాణం పోతుంది. తల్లిదండ్రుల్లో ఉండే జన్యుపరమైన లోపాల కారణంగా ఈ వ్యాధి పిల్లలకు సంక్రమిస్తుంది. జన్యువుల్లో వ్యత్యాసాలు ఉన్నప్పుడు తలసేమియా వస్తుంది.

**జాగ్రత్తలు ఏంటి?**

-ఎట్టి పరిస్థితుల్లోనూ మేనరికపు వివాహాలు, రక్త సంబంధీకులు, దగ్గరి బంధువుల మధ్య వివాహాలు చేసుకోకూడదు.

-దూరపు సంబంధాలైనా వివాహానికి ముందుగానే రక్త పరీక్షలు చేయించుకోవడం చాలా అవసరం.

-తలసేమియా ఉన్నట్టు రక్త పరీక్షల్లో తేలితే ముందే జాగ్రత్తపడే అవకాశం ఉంటుంది.

-తలసేమియా సోకిన వారికి రక్తం ఎక్కించిన ప్రతిసారీ ల్యూకో డిప్లీషన్ ఫిల్టర్లు వాడాలి.

-క్రమం తప్పకుండా దంత, గుండె, మూత్రపిండాల, క్యాల్షియం, ఫాస్ఫరస్ స్థాయిలను తెలిపే పరీక్షలు చేయిస్తుండాలి.

-వ్యాధి నిరోధక టీకాలు వేయించాలి. అప్పుడే ఆ బిడ్డ ఆరోగ్యంగా ఉంటాడు.

-తలసేమియా గల పిల్లలకు వ్యాధి నిరోధకశక్తి తక్కువగా ఉంటుంది. అందువల్ల ఎలాంటి ఇన్ఫెక్షన్లు సోకకుండా చూసుకోవాలి.

-నెలకు సుమారు రూ.10 వేల నుంచి రూ.20 వేల వరకు మందుల కోసం తప్పనిసరిగా ఖర్చు చేయాలి.

**చికిత్స ఏంటి?**

తలసేమియా వ్యాధి లక్షణాలను బట్టి చికిత్స చేయాల్సి ఉంటుంది. శరీరంలో ఎర్ర రక్త కణాల సంఖ్యను పెంచడానికి తరచుగా రక్తాన్ని ఎక్కిస్తుండాలి. కొంతమందికి ప్రతి ఇరవైఒక్క రోజులకు ఒకసారి రక్తాన్ని ఎక్కించాలి. ఎముకల్లో ఉన్న కణాలను మార్పిడి చేసి వ్యాధిని నివారించవచ్చు. దీన్ని వైద్య పరిభాషలో బోన్ మ్యారో ట్రాన్స్‌ప్లాంట్ అంటారు. ఐతే.. తలసేమియా రోగులందరికీ ఇది చేయడం సాధ్యం కాదు. రక్తం ఎక్కించిన రోగుల్లో ఐరన్ సాధారణ స్థాయికి మించి ఉంటుంది. ఊపిరితిత్తులు, గుండెపై ప్రభావం చూపుతుంది. అలాంటి రోగులు ఐరన్ కేలేషన్ థెరపీ చేయించుకోవాలి. ఈ థెరపీని ఇంజక్షన్ రూపంలో తీసుకోవాలి. శరీరంలో అదనంగా ఉన్న ఐరన్ కణాలను ఇది బయటకు పంపుతుంది.

# చిన్న వయసులో గుండె సమస్యలా..



వీలైనంత త్వరగా ఆ జాడ్యాలను వదిలించుకోవాల్సిందే!

గుండె.. మానవుని శరీరంలో అత్యంత ప్రధానమైంది. పుట్టిన క్షణం నుంచీ అన్ని అవయవాలకూ నిరంతరం రక్తాన్ని పంపింగ్ చేస్తూనేఉంటుంది. ఒక్క క్షణమైనా విరామం లేకుండా.. మనిషి చనిపోయేంత వరకూ బాధ్యతలు నిర్వర్తించే ఏకైక అవయవం ఇదే. గుండె పనితీరుపైనే మనిషి జీవితకాలం ఆధారపడి ఉంటుంది. అదే సమయంలో మనిషి జీవన శైలి కూడా గుండె ఆరోగ్యాన్ని ప్రభావితం చేస్తుంది. దారి తప్పుతున్న జీవన విధానాన్ని సరిదిద్దుకోలేకపోతే గుండెకు గండమేనంటున్నారు నిపుణులు.

మారుతున్న కాలంతోపాటు మనిషి జీవన విధానం, ఆహారపు అలవాట్లలోనూ అనేక మార్పులు చోటుచేసుకుంటున్నాయి. మన జీవితాల్ని సుఖమయం చేయడానికి అందుబాటులోకి వస్తున్న ఆధునిక సౌకర్యాలు, అత్యాధునిక సాంకేతికత ప్రత్యక్షంగాను, పరోక్షంగాను గుండెకు గునపపు పోట్లు పొడుస్తున్నాయి. ఒకప్పుడు 60-70 ఏండ్లు నిండిన వారిలోనే కనిపించిన గుండె సమస్యలు నేడు పాతికేండ్ల యువతలో కూడా బయటపడుతున్నాయి. వయసు పైబడిన వారిలో హృద్రోగ సమస్యలకు ప్రత్యేకమైన కారణాలంటూ ఉంటాయి. కానీ చిన్న వయసులో ఇబ్బందిపెట్టే హృద్రోగాలకు మానవ తప్పిదాలే మూలమని హెచ్చరిస్తున్నారు వైద్యనిపుణులు. వీలైనంత త్వరగా ఆ జాడ్యాలను వదిలించుకోవాలని సూచిస్తున్నారు.

**మానసిక ఒత్తిడి**

ఒకప్పుడు ఉమ్మడి కుటుంబాలు ఉండేవి. ఏవైనా ఇబ్బందులు వస్తే కుటుంబ సభ్యులంతా కలిసి ఆ సమస్య పరిష్కారానికి కృషి చేసేవారు. అనుభవ సంపన్నులైన పెద్దలు సలహాలు, సూచనలు ఇచ్చేవారు. ఎవరికివారు ఉన్నదానితో సంతృప్తి పడేవారు. ప్రస్తుతం ఆ పరిస్థితి లేదు. న్యూక్లియర్ ఫ్యామిలీస్ పెరిగిపోతున్నాయి. ఏదైనా సమస్య వచ్చిపడితే చెప్పుకొని బాధపడటానికి, ఏదైనా పరిష్కారం అడగటానికి పెద్దదిక్కు లేకుండా పోయింది. కెరీర్‌లో పోటీతత్వం అధికమైంది. ఫిట్ ఆర్ క్విట్.. రెండే మార్గాలు. మనుగడ కోసం పోరాడాల్సిందే. ఒత్తిడిని భరించాల్సిందే. ఆ ప్రభావం చదువుల మీదా పడుతున్నది. ప్రాథమిక పాఠశాల స్థాయిలోనే అపసవ్య ధోరణి ఆరంభం అవుతున్నది.

**ఆ ఒక్కటే కాదు**

ప్రపంచ వ్యాప్తంగా గుండెపోటు మరణాలకు కార్డియో వాస్క్యులర్ డిసీజ్(సీవీడీ) ప్రధాన కారణమని చెబుతారు. కానీ అన్ని సందర్భాల్లోనూ సీవీడీ వల్లే గుండెపోటు వచ్చే అవకాశం తక్కువ. గుండె అనేది ఒక యంత్రం లాంటిది. అది పనిచేయడానికి వేర్వేరు విభాగాల సహకారం అవసరం. గుండెలోని నాలుగు ప్రధాన భాగాలకూ నిర్దిష్టమైన విధి విధానాలు ఉంటాయి.

**1. కండరాలు**

ఇవి పంపులా పనిచేస్తాయి. శరీరంలోని ఇతర భాగాలకు రక్తాన్ని సరఫరా చేసే శక్తిమంతమైన గూడ్సు బండిలా కూడా వ్యవహరిస్తాయి. ఈ కండరాలు బలహీనమైనప్పుడు గుండె విఫలం అవుతుంది.

**2. కవాటాలు**

గుండె గదిలో నాలుగు కవాటాలు ఉంటాయి. ఇవి తెరుచుకోవడం, మూసుకోవడం ద్వారా హృదయ స్పందన జరుగుతుంది. రక్తం ఒకే దిశలో ప్రవహించేందుకు ఈ కవాటాలు దోహదపడతాయి. తెరుచుకోవడం, మూసుకోవడం అనే ప్రక్రియ సరిగ్గా జరగకపోతే గుండె పనితీరుకు అవరోధం ఏర్పడుతుంది. ఎకో కార్డియోగ్రామ్(2డి-ఎకో), ఎంఆర్ఐ పరీక్షల ద్వారా గుండె కవాటాల పనితీరు, గుండె పంపింగ్ సామర్థ్యాన్ని తెలుసుకోవచ్చు.

**3.విద్యుత్ వ్యవస్థ**

గుండె కండరాలలోని సన్నని క్లిష్టమైన ఫైబర్స్ ద్వారా గుండె లోలోపల విద్యుత్ ప్రసరణ జరుగుతుంది. రక్తాన్ని పంపింగ్ చేసి.. బయటికి పంపడానికి ఈ విద్యుత్ ప్రసరణ వ్యవస్థ ఉపయోగపడుతుంది. అయితే, ప్రసరణలో ఏర్పడే అసాధారణ పరిణామాల్ని 'అరిత్మియా' అంటారు. ఈసీజీ పరీక్షల ద్వారా ఈ మార్పులను గుర్తించవచ్చు.

**4. రక్తప్రవాహ వ్యవస్థ**

గుండె బయటి ఉపరితలంపై రక్తనాళాల సమూహం ఉంటుంది. వీటినే కరొనరీ ధమనులు అంటారు. ఇవి గుండె కండరాలకు రక్తాన్ని సరఫరా చేస్తాయి. ఈ రక్తనాళాల్లో లేదా ఇతర భాగాల్లో కొలెస్ట్రాల్ వంటివి పేరుకుని పోయినప్పుడు..రోగులు గుండెపోటుతో మరణించే అవకాశం ఉంది.

**జీవనశైలి ప్రభావం**

సాధారణంగా గుండెపోటుకు రక్తపోటు, మధుమేహం ప్రధాన కారణాలని చెబుతారు. కానీ ఈ రెండు సమస్యలూ లేనివారికి కూడా గుండెపోటు వస్తున్నది. ప్రత్యేకించి, యుక్తవయసు వారిలోనూ హృద్రోగాలు అధికంగా కనిపిస్తున్నాయి. దీనికి ప్రధాన కారణాలు.. మారుతున్న జీవన శైలి, ఆహారపు అలవాట్లు, శారీరక శ్రమ, వ్యాయామం లేకపోవడం.

**రక్తనాళాలు.. ధూమపానం**

పొగ తాగడం వల్ల రక్తం చిక్కబడుతుంది. ఫలితంగా గడ్డకట్టే తత్వం పెరిగిపోతుంది. మృదువుగా ఉండాల్సిన రక్తనాళాలు కఠినంగా మారుతాయి. రక్తపోటు పైపైకి లేస్తుంది. మంచి కొలెస్ట్రాల్ తగ్గి, చెడు కొలెస్ట్రాల్ పెరిగిపోతుంది. రోగి పీల్చిన పొగ నేరుగా రక్తనాళాలను దెబ్బతీస్తుంది. దీనివల్ల రక్తం తక్షణమే గడ్డకట్టిపోయి.. గుండెపోటు వచ్చే అవకాశాలు అధికం. ఇక పొగతాగని వారిలో.. ఇతరులు వదిలే పొగను పీల్చడం వల్ల గుండెపోటు వచ్చే ప్రమాదం 20 శాతం వరకూ ఉంటుంది. ఈ పరిస్థితిని పాసివ్ స్మోకింగ్ అంటారు.

**రక్షణ కవచాలు..**

డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి.

ధూమపానం మానేయాలి.

తాజా పళ్ళు, కూరగాయలు తీసుకోవాలి.

తీపి, ఉప్పు, నెయ్యి తగ్గించాలి.

ప్రాసెస్డ్, ప్యాకేజ్డ్ ఫుడ్ వద్దు.

బరువు పెరగకుండా చూసుకోవాలి.

వారానికి ఐదు రోజులు.. రోజూ కనీసం 30 నిమిషాలు వాకింగ్, జాగింగ్, స్విమ్మింగ్ చేయాలి.

షుగర్, కొలెస్ట్రాల్ నియంత్రణలో పెట్టుకోవాలి.

తరచూ బీపీ పరీక్షించుకోవాలి.

మితిమీరిన వ్యాయామమూ వద్దు.

ఒత్తిడిని తగ్గించే యోగా, ధ్యానం తదితర మార్గాలు ఎంచుకోవాలి.

పాజిటివ్ దృక్పథాన్ని అలవరచుకోవాలి. ఆనందంగా ఉండాలి.

ఏడాదికి ఒకసారైనా కంప్లీట్ బాడీ చెకప్ చేయించుకోవాలి.

కనీసం ఏడుగంటలు నిద్రపోవాలి. లేకపోతే, జీవ గడియారం తీవ్రంగా దెబ్బతింటుంది.

చిన్న చిన్న పనులకే ఆయాసంగా అనిపించడం, గుండె స్పందన వేగం పెరగడం.. తదితర సమస్యలు కనుక ఉంటే వైద్యులను సంప్రదించాలి.

ఆహ్లాదాన్ని కలిగించే అలవాట్లను పెంపొందించుకోవాలి.

**కొలెస్ట్రాల్‌తో తిప్పలు**

నాణ్యత లేని ఆహారం వల్ల చెడు కొలెస్ట్రాల్ పెరిగిపోతుంది. వ్యాయామం లేకపోవడంతో మంచి కొలెస్ట్రాల్ తగ్గిపోతుంది. ఈ అసమ తౌల్యం గుండెపోటుకు దారితీస్తుంది. నిజానికి, కొలెస్ట్రాల్ స్థాయిలో హెచ్చుతగ్గులు ఓ పట్టాన బయటపడవు. రక్త పరీక్షల ద్వారా మాత్రమే తెలుస్తాయి.

**ఆహారపు అలవాట్లు**

రోజురోజుకూ యువత ఆహారపు అలవాట్లు మారిపోతున్నాయి. డీప్ ఫ్రై, బేకరీ ఐటమ్స్, ప్రాసెస్డ్ ఫుడ్ .. ఫ్యాషన్ అయిపోయింది. దీనివల్ల బరువు పెరిగి కొలెస్ట్రాల్, షుగర్ స్థాయులు అధికం అవుతున్నాయి. అంతిమంగా గుండె సమస్యలకు దారితీస్తున్నాయి.

**శ్రమ లేకపోవడం**

పెరుగుతున్న సాంకేతిక పరిజ్ఞానం వల్ల మనిషి శారీరక శ్రమకు దూరమవుతున్నాడు. గతంలో మహిళలు ఇంటి పనుల్ని స్వయంగా చేసుకునేవారు. కానీ ఇప్పుడు పిండి రుబ్బడానికి, బట్టలు ఉతకడానికి, అంట్లు తోమడానికి కూడా యంత్రాలు వచ్చాయి. ఫలితంగా శారీరక శ్రమ తగ్గిపోయింది. పురుషుల విషయానికొస్తే.. ఆ రోజుల్లో వ్యవసాయమే ప్రధాన వృత్తి. భౌతికమైన శ్రమ ఎక్కువగా ఉండేది. ఇప్పుడు కంప్యూటర్లు రాజ్యమేలుతున్నాయి. గంటల తరబడి ఒకే చోట కూర్చోవాల్సి వస్తున్నది. కదలికలు మందగించాయి. దీనివల్ల బీపీ, మధుమేహం దాపురిస్తున్నాయి. ఈ పరిస్థితి హృద్రోగాలకు దారితీస్తున్నది.

**అధిక బరువు, ఊబకాయం**

ఉండాల్సిన దానికంటే ఎక్కువ బరువు ఉన్నారంటే.. ఊబకాయానికి చేరువ అయినట్టే. దీన్ని బీపీ, మధుమేహం తదితర రుగ్మతలకు ప్రారంభ దశగా భావించాలి. ఎవరికైనా, బరువు హఠాత్తుగా పెరిగిపోదు. క్రమంగా అధికం అవుతూ వస్తుంది. ప్రారంభంలోనే దాన్ని నియంత్రించాలి.

**దురలవాట్లు**

ధూమపానం, మద్యపానం స్టేటస్ సింబల్‌గా మారాయి. చాలామంది డ్రగ్స్‌కు బానిసలు అవుతున్నారు. చిన్నవయసు గుండెపోట్లకు ఇదో కారణం. మాదక ద్రవ్యాల ప్రభావంతో గుండె రక్తనాళాలు కుంచించుకుపోతాయి. గుండెకు రక్త సరఫరా మందగించి గుండెపోటుకు దారితీస్తుంది. అంటే, మన గుండెకు మనమే శత్రువులుగా మారుతున్నాం. మన జీవన విధానం, ఆహారపు అలవాట్లు గుండె పనితీరుకు ఇబ్బందులు కలిగిస్తున్నాయి.

సగానికి సగం మంది.. అపసవ్య జీవన విధానం, అనారోగ్యకర ఆహారం, ధూమపానం, మద్యపానం, డ్రగ్స్ తదితర దురలవాట్ల వల్లనే గుండె వ్యాధులకు గురవుతున్నారు. తప్పులను సరిదిద్దుకుంటే.. గుండెను భద్రంగా కాపాడుకోవచ్చు. ధర్మో రక్షతి రక్షితః ధర్మాన్ని కాపాడితే ధర్మమూ మనల్ని కాపాడుతుంది. గుండెకూ ఈ పోలిక వర్తిస్తుంది. గుండెను మనం రక్షించుకుంటే, మనల్ని గుండె రక్షిస్తుంది.



# జీఎస్టీ తగ్గింపు: నిత్యావసరాల ధరలు తగ్గుతాయా?




మనం రోజూ ఇంట్లో ఉపయోగించే వస్తువులు
హెయిర్ ఆయిల్
షాంపూ
టూత్‌పేస్ట్‌జి
టాయిలెట్ సోప్ బార్
టూత్ బ్రష్
షేవింగ్ క్రీమ్

ఉదాహరణకు, ఒక టూత్‌పేస్ట్ ధర ఇప్పటిదాకా జీఎస్టీతో కలిపి 100రూపాయలనుకుంటే, కొత్త రేట్ల అమలు తర్వాత దాని ధరను 13రూపాయలు తగ్గించాలి. అప్పుడు మాత్రమే జీఎస్టీ తగ్గింపు ప్రయోజనం వంద శాతం ప్రజలకు చేరుతుంది.కానీ మార్కెట్ ఆర్థిక వ్యవస్థలో అది అన్నిసార్లూ జరగదని ఆర్థికవేత్త వి.నాగప్పన్ అంటున్నారు."కంపెనీలు కూడా కొంత లాభాన్ని ఆశిస్తాయి. ఇలా ఆశించడం సహజం. ప్రభుత్వానికి ఇది తెలుసు. ఇక్కడ గమనించాల్సిన విషయం ఏంటంటే, పన్నును 10 శాతం తగ్గిస్తే కంపెనీలు తమ లాభం కోసం ఆ మొత్తాన్ని తీసుకుంటాయా లేదా దానిని ఎనిమిది శాతం తగ్గించి రెండు శాతం లాభం తీసుకుంటాయా అన్నది. పన్ను తగ్గింపు లాభం చాలా మంది ప్రజలకు చేరే విధంగా ధరలు నిర్ణయించాలి. ప్రభుత్వం దానిని పర్యవేక్షించాలి. లేకపోతే, ప్రభుత్వ లక్ష్యం విఫలమవుతుంది" అని ఆయన అన్నారు.ఒకటి లేదా రెండు సంవత్సరాల కంటే తక్కువ వయస్సు పిల్లలు ఉన్న ఇంట్లో, నెలవారీ బడ్జెట్‌లో డైపర్‌ల కోసం భారీగా ఖర్చుపెట్టాల్సి ఉంటుంది. ప్రస్తుతం డైపర్‌లు సహా కొన్ని పిల్లల వస్తువులపై జీఎస్టీ తగ్గింది.

బేబీ ఫీడింగ్ బాటిళ్లు
నాప్కిన్లు
క్లినికల్ డైపర్లు

వీటిపై జీఎస్టీ 12 శాతం నుంచి 5 శాతానికి తగ్గించారు.

"ఆర్థికంగా బలహీన వర్గాల ప్రాథమిక అవసరాలను సాధారణంగా ప్రభుత్వం చూసుకుంటుంటుంది. ఎక్కువ డబ్బు సంపాదించే సంపన్న వర్గాల ప్రజలకు కూడా వారి దైనందిన జీవితంలో ఎలాంటి సమస్య ఉండదు. అధిక పన్నుల వల్ల ఎక్కువగా నష్టపోయేది మధ్యతరగతి ప్రజలే. నెల జీతం కోసం కష్టపడేవారే ఎక్కువగా ప్రభావితమవుతారు. జీఎస్టీలో మార్పులు వారికి కొంత ఊరటనిస్తాయి" అని ఆర్థికవేత్త నాగప్పన్ అంటున్నారు.సంవత్సరానికి 12 లక్షల 75 వేల రూపాయల వరకు ఆదాయం ఉన్నవారికి ఆదాయపు పన్ను మినహాయింపు (కొన్ని షరతులతో కూడిన), ఇప్పుడు ప్రకటించిన జీఎస్టీ పన్ను తగ్గింపు మధ్యతరగతికి ఎంతో ప్రయోజనకరంగా ఉంటుందని ఆయన అంటున్నారు.

"సంవత్సరానికి సుమారు 12 లక్షల రూపాయలు సంపాదించే వ్యక్తికి ఆదాయపు పన్ను సవరణలతో కొంత శాతం, జీఎస్టీ తగ్గింపుతో 10 శాతం ఆదా చేసుకునే అవకాశం లభిస్తుంది. దీనివల్ల ప్రజలు ఎక్కువ ఖర్చు చేయడానికి వీలు కలుగుతుంది" అని వి. నాగప్పన్ అభిప్రాయపడ్డారు.

ఈ ఆర్థిక సంక్షోభం 'రాజకీయ-సామాజిక సంక్షోభం'గా మారనుందా
1 సెప్టెంబర్ 2020
కొత్త పన్ను విధానంతో వేతన జీవులకు లాభమేనా
15 ఆగస్టు 2020
నిజాయితీగా పన్ను చెల్లించేవారికి కొత్త ప్రయోజనాలు ఉంటాయన్న మోదీ
13 ఆగస్టు 2020
జీఎస్టీ, సుంకాలు, నిర్మలా సీతారామన్, ప్రధాని మోదీఫొటో సోర్స్,%+వ్ఎ ×ఘుస్త్రవం
%సున్నా శాతం జీఎస్టీ
జీఎస్టీ లేని ఆహార పదార్థాలు
ప్రాసెస్డ్ మిల్క్ (అల్ట్రా హై టెంపరేచర్ మిల్క్)
పనీర్‌జి
చపాతీ, రోటీ, పరాఠాతో పాటు అన్ని రకాల బ్రెడ్లు.

ఈ వస్తువులపై ఇప్పటివరకు ఉన్న 5 శాతం జీఎస్టీ తొలగించారు.జీఎస్టీ నుంచి మినహాయింపు పొందిన వస్తువులలో ఆరోగ్య బీమాను అత్యంత ముఖ్యమైనదిగా భావించాలి.ఇప్పటివరకు వ్యక్తిగత ఆరోగ్య బీమా, జీవిత బీమా 18 శాతం జీఎస్టీ పరిధిలోకి వచ్చేవి."గతంలో చాలా మంది దీనిని విమర్శించారు. ఇప్పుడు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఈ పన్నును తొలగించడంపై ఏకాభిప్రాయంతో ఉండడం స్వాగతించదగినది. దీని వల్ల సంవత్సరానికి సగటున 30,000రూపాయల నుంచి 35,000 రూపాయల వరకు చెల్లించాల్సిన కుటుంబాలకు ప్రీమియం దాదాపు 4,000రూపాయల నుంచి 5,000 రూపాయల వరకు తగ్గుతుంది. ఇది ప్రజలు బీమా వైపు మొగ్గు చూపేలా చేస్తుంది" అని నాగప్పన్ తెలిపారు.

ఈ వస్తువులపై జీఎస్టీ రేటు 40 శాతం కానుంది. వీటిలో కొన్ని వస్తువులు ఇప్పటిదాకా 28 శాతం జీఎస్టీ పరిధిలో ఉన్నాయిఇలాంటి ప్రకటన ఉంటుందన్న వార్తలు రావడం మొదలైనప్పటి నుంచి.. అంటే గత రెండు మూడు వారాలుగా కార్ల అమ్మకాలు తగ్గుతున్నాయని కోయంబత్తూరుకు చెందిన ఒక కార్ డీలర్ చెప్పారు."జీఎస్టీ తగ్గింపు వల్ల కార్ల ధరలు తగ్గుతాయనే అంచనా ఉండడంతో, కారు కొనుక్కోవాలనుకుంటున్నవారు కొంతకాలంగా నిరీక్షిస్తున్నారు. అందువల్ల, కొన్ని వారాలుగా అమ్మకాలు మందగించాయి" అని ఆయన తెలిపారు.ప్రస్తుతం, 1200 సీసీ సామర్థ్యానికి మించని, 4,000 మిల్లీమీటర్ల పొడవుకు మించని పెట్రోల్, ఎల్‌పీజీ లేదా సీఎన్‌జీ-ఆధారిత కార్లపై.. 1500 సీసీ సామర్థ్యం మించని, 4,000 మి.మీ. మించని డీజిల్ కార్లపై పన్నులు 28 శాతం నుంచి 30 శాతం వరకు ఉన్నాయి."ఇప్పుడు వీటిని 18 శాతం జీఎస్టీ పన్ను పరిధిలోకి తీసుకొచ్చారు. చాలా మంది మధ్యతరగతి ప్రజలు ఈ రకమైన కార్లను కొనగలరు. కాబట్టి రాబోయే వారాల్లో కార్ల అమ్మకాలు పెరుగుతాయనుకుంటున్నాం" అని ఆయన చెప్పారు.

కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ వస్తు సేవల పన్ను (జీఎస్టీ) రేట్లలో మార్పులను ప్రకటించారు. కొత్త రేట్లు సెప్టెంబర్ 22 నుంచి అమల్లోకి వస్తాయి.జీఎస్టీ మండలి 56వ సమావేశంలో ఆమోదించిన కొత్త రేట్ల ప్రకారం, ఇప్పటి వరకు ఉన్న 12%, 28% ట్యాక్స్ శ్లాబులు రద్దు అవుతాయి. 5%, 18% శ్లాబ్ రేట్లు కొనసాగుతాయి.రోజూవారీ వస్తువులపై జీఎస్టీ రేట్లలో ఉపశమనం కల్పించగా, కొన్ని వస్తువులను ఎంపిక చేసి, వాటికి జీఎస్టీని 40% వరకు పెంచారు.సిగరెట్లు, జర్దా వంటి పొగాకు ఉత్పత్తులు, ప్రాసెస్ చేయని పొగాకు, బీడీలపై జీఎస్టీ రేట్లు, కాంపెన్సేషన్ సెస్ యథాతథంగా కొనసాగుతాయి. ఔషధాలను పూర్తిగా జీఎస్టీ నుంచి మినహాయిస్తే, తయారీదారులు లేదా డీలర్లు ఇన్‌పుట్ ట్యాక్స్ క్రెడిట్‌ను క్లెయిమ్ చేయలేరు.దీనివల్ల వారిపై పన్ను భారం, ఉత్పత్తి వ్యయం పెరిగిపోతుంది. ఈ భారం, అధిక ధరల రూపంలో వినియోగదారులు, రోగులపై పడవచ్చు.దిల్లీలో 35 ఏళ్లుగా చార్టర్డ్ అకౌంటెంట్‌గా పనిచేస్తోన్న, ఆర్థికవేత్త డీకే మిశ్రా ఈ అంశం గురించి బీబీసీతో మాట్లాడారు.

"కొత్త జీఎస్టీ రేట్లలో కొన్ని వైద్య పరికరాలు, సర్జికల్ పరికరాలు, కళ్లద్దాలు వంటి వాటిని తక్కువ ధరలకు లభించేలా చేయాలని ప్రయత్నించారు. రోజువారీగా అవసరమయ్యే ఈ వైద్య సామగ్రిని చౌకగా లభించేలా చేయడంతో ప్రజలకు ఉపశమనం లభిస్తుంది" అని అన్నారు.కు ఇంజిన్ సామర్థ్యం, 4000 ఎంఎం వరకు పొడవు ఉన్న కార్లు.అలాగే, 1500 సీసీ వరకు ఇంజిన్ సామర్థ్యం, 4000 ఎంఎం వరకు పొడవు ఉన్న డీజిల్ కార్లను ఈ విభాగంలోనే చేర్చారు.ప్రస్తుతం మధ్యస్థ-పెద్ద కార్లపై 28% జీఎస్టీతో పాటు 17-22% వరకు కాంపెన్సేషన్ సెస్ విధిస్తున్నారు. అంటే ఓవరాల్‌గా పన్ను 45-50%కి చేరుతుంది.ఇప్పుడు, 1500 సీసీ కంటే ఎక్కువ ఇంజిన్ సామర్థ్యం లేదా 4000 ఎంఎం కంటే ఎక్కువ పొడవు ఉన్న అన్ని మధ్యస్థ, పెద్ద కార్లపై 40% జీఎస్టీ రేటు వర్తిస్తుంది.అంతేకాకుండా యుటిలిటీ వాహనాల కేటగిరీలోకి వచ్చే అన్ని మోటార్ వాహనాలకు సెస్ లేకుండా 40 శాతం జీఎస్టీ వర్తిస్తుంది. అంటే స్పోర్ట్స్ యుటిలిటీ వెహికల్ (ఎస్‌యూవీ), మల్టీ యుటిలిటీ వెహికల్ (ఎమ్‌యూవీ), మల్టీ-పర్పస్ వెహికల్ (ఎమ్‌పీవీ) లేదా క్రాస్-ఓవర్ యుటిలిటీ వెహికల్ (ఎక్స్‌యూవీ) వంటి 1500 సీసీ కంటే ఎక్కువ ఇంజిన్ సామర్థ్యం, 4000 ఎంఎం కంటే ఎక్కువ పొడవు, 170 ఎంఎం లేదా అంతకంటే ఎక్కువ గ్రౌండ్ క్లియరెన్స్ ఉన్న వాహనాలు ఈ కేటగిరీలోకి వస్తాయి.'రేషనలైజేషన్‌లో భాగంగా చిన్న, పెద్ద కార్ల పన్ను శ్లాబుల్లో మార్పులు చేశారు. సాధారణంగా చిన్న కార్లు, మధ్యతరగతి ప్రజలకు అవసరంగా మారాయి. చిన్న కార్లను చౌకగా అందిస్తే, ఆ మేరకు ఆదా అయిన డబ్బును ప్రజలు ఇతర వినియోగ వస్తువుల కోసం పొదుపు చేస్తారు" అని మిశ్రా అభిప్రాయపడ్డారు.ఇంజిన్ సామర్థ్యం 350 సీసీ వరకు ఉన్న మోటార్‌సైకిళ్లపై 18% జీఎస్టీ రేటు వర్తిస్తుంది.అంతకంటే ఎక్కువ ఇంజిన్ సామర్థ్యం ఉన్న మోటార్‌సైకిళ్లపై జీఎస్టీ రేటును 28% నుంచి 40%కి పెంచారు."గతంలో సైకిల్ అనేది ప్రతి వ్యక్తికి ఒక అవసరంగా ఉండేది. ఇప్పుడు సైకిల్ స్థానాన్ని మోటార్‌సైకిల్ తీసుకుంది. కానీ బైక్‌ల విషయానికొస్తే, ఖరీదైన బైక్‌లు కొనుగోలు చేసి, వాటిపై పన్ను చెల్లించగల ఒక వర్గం ఉందని ప్రభుత్వం భావిస్తోంది" అని మిశ్రా వివరించారు.ఎంపిక చేసిన కొన్ని వస్తువులకు మాత్రమే ఈ స్పెషల్ రేటు జీఎస్టీ వర్తిస్తుంది. ఈ శ్లాబులో వ్యసనాలుగా మారే (సిన్ గూడ్స్), కొన్ని విలాసవంతమైన వస్తువులను చేర్చారు. అందుకే దీనిని 'ప్రత్యేక రేటు' జీఎస్టీ అని పిలుస్తున్నారు.వీటిలో చాలా వస్తువులకు జీఎస్టీతో పాటు కాంపెన్సేషన్ సెస్ కూడా ఉండేది. ఇప్పుడు కాంపెన్సేషన్ సెస్‌ను జీఎస్టీలో కలిపేశారు. దీనివల్ల చాలా వస్తువులపై పన్ను భారం అలాగే ఉంటుంది."వ్యసనంగా ఉపయోగించే వస్తువులపైనే ఈ ప్రత్యేక జీఎస్టీ రేట్లు విధించారు. పొగాకు వంటి వాటిని ప్రభుత్వం ప్రోత్సహించాలనుకోవట్లేదు. వీటిని సిన్ గూడ్స్ అని కూడా అంటారు. ధనవంతులు పన్ను చెల్లించగల ఖరీదైన వస్తువులను కూడా ప్రత్యేక రేట్ల కిందకు తీసుకువచ్చారు" అని మిశ్రా చెప్పారు.ఇటీవల జీఎస్టీని మరింత తార్కికంగా మార్చారు. అంటే ఒకే రకమైన వస్తువులను ఒకే శ్లాబులో ఉంచారు. తద్వారా తప్పుడు వర్గీకరణ, వివాదాలు తలెత్తవు.

ఇదే సూత్రాన్ని 'ఆల్కహాల్ రహిత పానీయాల'కు వర్తింపచేశారు.కానీ, ఫ్రూట్ డ్రింక్స్ లేదా పండ్ల రసాలతో కూడిన కార్బోనేటెడ్ పానీయాలపై జీఎస్టీ రేటు పెంచారు.వీటిపై జీఎస్టీతో పాటు కాంపెన్సేషన్ సెస్ కూడా ఉండేది. ఇప్పుడు దాన్ని రద్దు చేసి, పన్ను భారం ముందులాగే ఉండేలా పన్ను రేటును పెంచారు. 'జీఎస్టీ వ్యవస్థను తార్కికంగా చేయడానికి సెస్‌ను రద్దు చేశారు. కొత్త రేట్ల వల్ల సుమారు 48 వేల కోట్ల రూపాయల రాబడి నష్టం జరుగుతుందని అంచనా వేశారు. ప్రత్యేక రేట్లు విధించడం ద్వారా దీన్ని పూడ్చే ప్రయత్నం చేశారు" అని మిశ్రా అని అన్నారు. రేట్లను తార్కికంగా మార్చడానికి ముందు ప్యాకేజీ చేయని, లేబుల్ లేని పనీర్‌పై ఇదివరకు సున్నా పన్ను రేటు వర్తించేది.అందుకే ప్యాకేజ్ చేసిన, లేబుల్ ఉన్న పనీర్‌కు మాత్రమే మార్పులు వర్తింపచేశారు. దేశీయ చీజ్ పరిశ్రమలో పనీర్ ఒక భాగం. ఎక్కువగా చిన్న స్థాయిలోనే పనీర్‌ను తయారు చేస్తారు.దేశీయ చీజ్ పరిశ్రమను ప్రోత్సహించడానికి ఈ చర్య తీసుకున్నారు.స్ప్రింక్లర్లు, బిందు సేద్యం వ్యవస్థలు, వ్యవసాయం, ఉద్యానవనం మొదలైన వాటిలో నేలను సిద్ధం చేయడానికి లేదా సాగు చేయడానికి ఉపయోగించే యంత్రాలు, లాన్ లేదా క్రీడా మైదాన రోలర్లు, కోత, నూర్పిడి యంత్రాలు, గడ్డి కోసే యంత్రాలపై జీఎస్టీ రేట్లను 12% నుంచి 5%కి తగ్గించారు.

ఇతర వ్యవసాయం, ఉద్యానవనం, అటవీశాస్త్రం, పౌల్ట్రీ పెంపకం, తేనెటీగల పెంపకం యంత్రాలు, కంపోస్టింగ్ యంత్రాలు మొదలైన వాటిపై ఇంతకు ముందు ఉన్న 12% జీఎస్టీ రేట్లను 5%కి తగ్గించారు.రైతులకు ఉపశమనం కల్పించేటప్పుడు దేశీయ తయారీ రంగంపై ప్రతికూల ప్రభావం పడకుండా చూడటం కూడా ముఖ్యం.జీఎస్టీ నుంచి వీటికి మినహాయింపు ఇస్తే, ఈ వస్తువుల తయారీదారులు, డీలర్లు ముడిసరుకుపై చెల్లించిన జీఎస్టీపై ఇన్‌పుట్ ట్యాక్స్ క్రెడిట్‌ను క్లెయిమ్ చేయలేరు. దీని భారం చివరికి వినియోగదారులపై పడుతుంది.లిక్విడ్ సోప్, బార్ సోప్ మధ్య తేడాను గుర్తించారు. టాయిలెట్ సోప్ బార్‌పై కొత్త జీఎస్టీ రేటును 5%గా నిర్ణయించారు. దీని ఉద్దేశ్యం దిగువ మధ్యతరగతి, పేద వర్గాల నెలవారీ ఖర్చును తగ్గించడం.ఈ వస్తువులు దాదాపు అన్ని వర్గాల ప్రజలకు రోజువారీగా అవసరమే.అయితే, ఖరీదైన ఫేస్ పౌడర్, షాంపూలను విక్రయించే బహుళజాతి కంపెనీలు లేదా లగ్జరీ బ్రాండ్‌లు కూడా దీని నుంచి లబ్ధి పొందుతాయి. కానీ పన్ను రేట్లను తార్కికం చేయడం వెనక ఉద్దేశ్యం పన్ను వ్యవస్థను మరింత సరళీకృతం చేయడమే.బొగ్గుపై జీఎస్టీ రేటు పెరగడం వల్ల విద్యుత్ ధరపై ప్రభావం పడుతుందా?ఇంతకుముందు బొగ్గుపై 5% జీఎస్టీతో పాటు టన్నుకు రూ.400 కాంపెన్సేషన్ సెస్ విధించేవారు.జీఎస్టీ కౌన్సిల్, సెస్ రద్దు చేయాలని సిఫార్సు చేసింది. అందుకే ఈ రేటును జీఎస్టీలో కలిపేశారు. వినియోగదారులపై ఎలాంటి అదనపు భారం వేయలేదు.జీవిత బీమాకు వర్తింపచేసిన మినహాయింపు పరిధిలోకి అన్ని వ్యక్తిగత జీవిత బీమా పాలసీలు వస్తాయి.వీటిలో టర్మ్, యూఎల్ఐపీ, ఎండోమెంట్ పథకాలు, వాటి రీ-ఇన్సూరెన్స్ సేవలు న్నాయి.ఆరోగ్య బీమాపై సూచించిన మినహాయింపు పరిధిలోకి అన్ని వ్యక్తిగత ఆరోగ్య బీమా పాలసీలు వస్తాయి. వీటిలో ఫ్యామిలీ ఫ్లోటర్ ప్లాన్స్, సీనియర్ సిటిజన్ల పాలసీలు కూడా ఉన్నాయి.వాటి రీ-ఇన్సూరెన్స్ సేవల్ని కూడా ఇందులో చేర్చారు."జీవిత బీమా, ఆరోగ్య బీమాపై జీఎస్టీని 5 శాతం లేదా సున్నాకు తగ్గించాలని ప్రజలు చాలా కాలం నుండి డిమాండ్ చేస్తున్నారు. ప్రభుత్వం సున్నాకు తగ్గించడం ద్వారా పెద్ద ఉపశమనం కల్పించింది" అని ఆర్థికవేత్త డీకే మిశ్రా అన్నారు.

# ప్రపంచంలోనే అత్యంత ఖరీదైన లిప్‌స్టిక్.. దీని ధరతో ఏకంగా లగ్జరీ కార్లు కొనేయొచ్చు..!

ప్రపంచంలోనే అత్యంత ఖరీదైన లిప్‌స్టిక్.. దీని ధరతో ఏకంగా లగ్జరీ కార్లు కొనేయొచ్చు..! అత్యధికంగా అమ్ముడవుతున్నది లిప్ స్టిక్. బ్యూటీ ప్రొడక్ట్స్‌లో అమ్మాయిలు లిప్‌స్టిక్‌ను ఎక్కువగా ఇష్టపడతారు. దాని వివిధ షేడ్స్, రంగులు వారిని ఆకర్షిస్తాయి. చిన్నపిల్లల నుండి పెద్దవాళ్ళ వరకు అన్ని వయసుల మహిళలు దీనిని వేసుకోవడానికి ఇష్టపడతారు. అయితే, ప్రపంచంలోనే అత్యంత ఖరీదైన లిప్ స్టిక్ ఏది..? దాని ధర ఎంత ఉంటుందో మీకు తెలుసా?%అందం ఉత్పత్తుల(బ్యూటీ ప్రొడక్ట్స్) గురించి మాట్లాడుకుంటే ప్రపంచంలో చాలా కంపెనీలు తమ ఉత్పత్తులను ప్రజలకు అనుగుణంగా తయారు చేస్తాయి. వీటిలో, అత్యధికంగా అమ్ముడవుతున్నది లిప్ స్టిక్. బ్యూటీ ప్రొడక్ట్స్‌లో అమ్మాయిలు లిప్‌స్టిక్‌ను ఎక్కువగా ఇష్టపడతారు. దాని వివిధ షేడ్స్, రంగులు వారిని ఆకర్షిస్తాయి. చిన్నపిల్లల నుండి పెద్దవాళ్ళ వరకు అన్ని వయసుల మహిళలు దీనిని వేసుకోవడానికి ఇష్టపడతారు. అయితే, ప్రపంచంలోనే అత్యంత ఖరీదైన లిప్ స్టిక్ ఏది..? దాని ధర ఎంత ఉంటుందో మీకు తెలుసా?గెర్లైన్ కిస్ కిస్ గోల్డ్ అండ్ డైమండ్స్ లిప్‌స్టిక్‌ను అందం పరిశ్రమలో విలాసానికి చిహ్నంగా పరిగణిస్తారు. దీని ధర దాదాపు %వి%62,000 అంటే రూ. 54.56 లక్షలు. ఈ విలాసవంతమైన లిప్‌స్టిక్ కేసు 110 గ్రాముల బంగారంతో తయారు చేయబడింది. దానిపై 2.2 క్యారెట్ల 199 వజ్రాలు పొదిగి ఉన్నాయి.డియోర్ రూజ్ ప్రీమియర్ లిప్‌స్టిక్, ధర- రూ. 44,000:డియోర్ ఈ క్లాసిక్ లిప్‌స్టిక్ సిరీస్ దాని 12 రంగులు, హైడ్రేటింగ్ ఫార్ములాకు ప్రసిద్ధి చెందింది. ఇందులో మందార, 24 క్యారెట్ బంగారు సారాలు ఉన్నాయి. దీనితో పాటు, ఇది రూయిబోస్ టీ, బెర్గామోట్ వాసనను కలిగి ఉంటుంది. దీని అతిపెద్ద లక్షణం ఏమిటంటే దీనిని తిరిగి నింపవచ్చు. దీని ధర 500 డాలర్లు అంటే 44000 రూపాయలు.బాండ్ నెం. 9 స్వరోవ్స్కీ స్ఫటికాలతో రీఫిల్ చేయగల లిప్‌స్టిక్, ధర- రూ. 35,200:ఈ లిప్‌స్టిక్‌పై స్వరోవ్స్కీ స్ఫటికాలతో అలంకరించబడిన కేసు ఉంటుంది. ఇది దీనికి భిన్నమైన మెరుపును ఇస్తుంది. ఈ లిప్‌స్టిక్ నోలిటా, మాడిసన్ అవెన్యూ అనే రెండు ఎరుపు రంగు శ్రేణులలో వస్తుంది. దీనిని కూడా రీఫిల్ చేయవచ్చు. దీని ధర 400 డాలర్లు అంటే 35200 రూపాయలు.విలాసవంతమైన ప్యాకేజింగ్, విభిన్న షేడ్స్‌కు ప్రసిద్ధి చెందిన క్రిస్టియన్ లౌబౌటిన్, దాని అత్యంత ఖరీదైన లిప్‌స్టిక్‌లలో ఒకదాన్ని ఆభరణాల ముక్కలాగా విక్రయిస్తుంది. ఈ లిప్‌స్టిక్‌లో మూడు రూజ్ లౌబౌటిన్ షేడ్స్ ఉన్నాయి. ఇవి ప్రతి చర్మ రకానికి అనుకూలంగా తయారు చేయబడతాయి. బ్రాండ్ ఎరుపు రంగు లిప్‌స్టిక్‌ను గొప్ప బహుమతిగా మార్చింది. రూజ్ లౌబౌటిన్ 001%వీ%, రూజ్ లౌబౌటిన్ 001, రూజ్ లౌబౌటిన్ 001%+% అత్యంత అనుకూలమైన ఎంపికలు. దీని ధర సుమారు %వి% 300 అంటే రూ. 26,000.

గెర్లైన్ రూజ్ జి లక్కీ బీ లిప్‌స్టిక్, ధర- రూ. 25,500:గెర్లైన్ రూజ్ జి లక్కీ బీ లిప్‌స్టిక్ దాని అద్భుతమైన పనితనానికి ప్రసిద్ధి చెందింది. ఈ ఖరీదైన లిప్‌స్టిక్‌లో హైలురోనిక్ ఆమ్లం, గుగ్గల్ రెసిన్



వంటి అనేక అంశాలు ఉపయోగించబడ్డాయి. ఇవి పెదాలను మృదువుగా చేస్తాయి. అలాగే, అవి పెదవులను హైడ్రేట్ గా ఉంచుతాయి. జోజోబా, మామిడి వెన్న దీర్ఘకాలిక సౌకర్యాన్ని అందిస్తాయి. దీనితో పాటు, దీనిలో ఉన్న వెండి మైక్రోక్రిస్టల్స్ ప్రతిబింబించే శక్తిని కలిగి ఉంటాయి. ఇది లోతైన, మెరిసే రంగును సృష్టిస్తుంది. దీని ధర సుమారు 290 డాలర్లు అంటే 25000 రూపాయలు.

వాల్డే బ్యూటీ సోర్ కలెక్షన్ రిచువల్ క్రీమీ శాటిన్ లిప్‌స్టిక్, ధర- రూ. 17,500:లోతైన రంగు, వెన్నలాంటి నునుపు ఆకృతి, అందమైన పెట్టెతో ఈ వాల్డే బ్యూటీ ఉత్పత్తి మీ సేకరణకు జోడించదగిన అత్యంత ఖరీదైన లిప్‌స్టిక్‌లలో ఒకటి. ఈ లిప్‌స్టిక్ ఏ దుస్తులకైనా ఒక అందమైన స్పర్శను జోడించగలదు. ఇది అద్భుతమైన వాల్డే ఆర్మర్ కేసులో వస్తుంది. ఇది నలుపు, బంగారం, గన్‌మెటల్, బంగారు ఎంపికలలో లభిస్తుంది. దీని ధర %వి%199 లేదా రూ.17,500.లా బౌష్ రూజ్ ప్యాషన్ లిప్‌స్టిక్ (లెదర్ కేస్‌తో లా బౌష్ రూజ్ ప్యాషన్), ధర- రూ. 14,400:ఇది ముదురు ఎరుపు రంగు మ్యాట్ లిప్‌స్టిక్, ఇది ప్రతి చర్మ రంగుకు సరిపోతుంది. దీనిని కంపెనీ లగ్జరీ డిపార్ట్‌మెంటల్ స్టోర్ బెర్గ్‌డార్ఫ్ గుడ్‌మాన్‌లో ఉమెన్స్ ఫ్యాషన్ డైరెక్టర్ లిండా ఫార్గో రూపొందించారు. దీనిని రీఫిల్ కూడా చేయవచ్చు. దీని ధర %వి%164 అంటే దాదాపు రూ. 14400.చానెల్ 31 లె రూజ్ లిప్‌స్టిక్, ధర- రూ. 13,200:లగ్జరీ ఫ్యాషన్ హౌస్ చానెల్ బ్యూటీ విభాగం ఈ లిప్‌స్టిక్‌ను సెప్టెంబర్ 2023లో ప్రారంభించింది. మృదువైన ముగింపుతో కూడిన ఈ దీర్ఘకాలం ఉండే లిప్‌స్టిక్‌ను తిరిగి నింపవచ్చు. ఈ సేకరణలో ఈ లగ్జరీ డిజైనర్ అటెలియర్ నుండి ప్రేరణ పొందిన 12 షేడ్స్, గాబ్రియెల్ చానెల్ సిల్హౌట్‌లు ఉన్నాయి. దీని ధర సుమారు %వి% 150 అంటే రూ. 13000. రూజ్ లౌబౌటిన్ వెల్వెట్ మ్యాట్ లిప్‌స్టిక్, ధర- రూ. 8,800:క్రిస్టియన్ లౌబౌటిన్ నుండి మరో ఖరీదైన లిప్‌స్టిక్ కూడా ఈ జాబితాలో ఉంది. 11 కంటే ఎక్కువ షేడ్స్‌తో, రూజ్ లౌబౌటిన్ వెల్వెట్ మాట్టే అనేది మెరిసే కలెక్షన్, స్నేహితులతో బ్రంచ్, ప్రత్యేక డేట్ నైట్‌కి ఇది సరైనది. ఈ లిప్‌స్టిక్ కేస్ పైన బంగారు అంచు, వెండి అలంకరణ ఉంటుంది. హైలురోనిక్ ఆమ్లం, విటమిన్ %దీ%5 సమృద్ధిగా ఉన్న ఈ లిప్‌స్టిక్ చాలా కాలం పాటు ఉంటుంది. పెదవుల తేమను కూడా నిర్వహిస్తుంది. దీని ధర 100 డాలర్లు అంటే 8800 రూపాయలు.

## ఎడిటోరియల్

# 'కారు'లో తకరారు!

తెలంగాణ రాజకీయాల్లో బిఆర్ఎస్ పార్టీలో ఇటీవల చోటుచేసుకున్న పరిణామాలు దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించాయి. పార్టీ వ్యవస్థాపకుడు కల్వకుంట్ల చంద్రశేఖరరావు కుమార్తె, ఎంఎల్సి కల్వకుంట్ల కవిత పార్టీ నుంచి సస్పెన్షన్, ఆపై ఆమె చేసిన సంచలన ఆరోపణలు, తదుపరి రాజీనామా.. ఇవన్నీ బిఆర్ఎస్‌లోని అంతర్గత కలహాలను బట్టబయలు చేశాయి. ఈ వివాదం కేవలం కుటుంబ రాజకీయాలకు పరిమితమా? లేక పార్టీ భవిష్యత్తును ప్రశ్నార్థకం చేసే సమస్యలా? ముందుగా, ఈ ఘటనల నేపథ్యాన్ని చూస్తే, బిఆర్ఎస్ పార్టీలో కవిత సస్పెన్షన్‌కు ముందు నుంచి అంతర్గత విభేదాలు ఉన్నాయి. 'తెలంగాణ జాగృతి' సంస్థ వ్యవస్థాపకురాలిగా, మాజీ ఎంపిగా కవిత పార్టీలో కీలక పాత్ర పోషించారు. అయితే, ఢిల్లీ మద్యం పాలసీ కేసులో ఆమె అరెస్ట్ అయి, ఆరునెలలు జైలు శిక్ష అనుభవించిన తర్వాత పార్టీలో ఆమె స్థానం ప్రశ్నార్థకమైంది. ఈ నేపథ్యంలో సెప్టెంబర్ 2న బిఆర్ఎస్ పార్టీ ఆమెను సస్పెండ్ చేసింది. కారణం.. ఆమె పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే పార్టీ చాలా కాలంగా ఓపిక పట్టి, ఆమె శృతిమించి పార్టీ పై, ఇతర పార్టీ నేతలపై చేసిన ఆరోపణల ప్రభావంతో ఆమెను బిఆర్ఎస్ నుంచి సస్పెండ్ చేశారు. ఇది కవితకు షాక్‌గా మారింది. దీనితో ఆమె వెంటనే ప్రెస్‌మీట్ పెట్టి మరికొన్ని సంచలన ఆరోపణలు చేశారు.కవిత ముఖ్య ఆరోపణలు హరీశ్ రావు, సంతోష్ రావుపైనే ఎక్కువగా సాగాయి. వీరిద్దరూ బిఆర్ఎస్ పార్టీని హస్తగతం చేసుకోవాలని కుట్రలు పన్నుతున్నారు. కాళేశ్వరం ప్రాజెక్టులో అవినీతికి వీరే కారకులు. నా తండ్రి కెసిఆర్‌ను బలి పశువుగా చేస్తున్నారు అని ఆమె అన్నారు. మరో వైపు, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో హరీశ్ రావు కుమ్మక్కై తన సస్పెన్షన్‌కు కారణమయ్యారని ఆరోపించారు. 'నాన్నా, (కెసిఆర్) రామన్నా (కెటిఆర్) జాగ్రత్త' అంటూ ఆమె వారిని హెచ్చరించడం విశేషం. ఇంకా, పార్టీని బిజెపిలో విలీనం చేయాలని వీరు ప్రయత్నిస్తున్నారు. నేను జైలులో ఉన్నప్పుడు ఇలాంటి ప్రతిపాదనలు వచ్చాయి అని ఆమె వెల్లడించారు. ఈ ఆరోపణలు బిఆర్ఎస్‌లో మాత్రమే కాకుండా, రాష్ట్ర రాజకీయాల్లోనూ పెద్ద చర్చకు దారితీశాయి. ఈ ప్రెస్‌మీట్ తర్వాత కవిత బిఆర్ఎస్ పార్టీకి, ఎంఎల్సి పదవికి రాజీనామా చేశారు. నేను వేరే పార్టీలో చేరడం లేదు, కానీ పార్టీలోని కుట్రదారులు నన్ను బయటకు తోసేశారు' అని అన్నారు.

# 'షాంఘై'లో భారత్ సాధించిందేమిటి?

చైనాలోని తియాన్‌జిన్‌లో జరిగిన షాంఘై సహకార సదస్సు ప్రపంచ దేశాలను విశేషంగా ఆకట్టుకుంది. సోషల్ మీడియాలో ఈ సదస్సు ఫోటోలు వెల్లువలా వైరల్ అయ్యాయి. అమెరికాకు, అధ్యక్షుడు ట్రంప్‌కు గట్టి సందేశం పంపడమే ఈ సదస్సు లక్ష్యం. కానీ ఈ ప్రతీకవాదానికి అతీతంగా భారత దేశానికి సంబంధించి ఏదైనా నిజమైన ప్రాముఖ్యతను కలిగి ఉందా? భారతదేశం తన లక్ష్యాలను ఏవైనా సదస్సులో ప్రస్తావించగలిగిందా? అన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయి. అంతర్జాతీయ సంస్థలు చాలా తక్కువగా పాల్గొనే సదస్సుల్లో షాంఘై ఒకటి. అమెరికా టారిఫ్‌ల షాక్‌కు గురవుతున్న భారత్‌కు ఈ పరిస్థితుల్లో అనుకూల ప్రత్యామ్నాయ అవకాశం చైనా అనిపించింది.చైనా ఆతిథ్యంలో షాంఘై సదస్సులో భారత్ అమితాసక్తితో పాల్గొనడం భారత్‌కు ఇతర అవకాశాలు ఉన్నాయని అమెరికాకు గట్టి సందేశం ఇచ్చినట్టయింది. భారత దేశ వ్యూహాత్మక స్వయం ప్రతిపత్తికి పర్యాయ వేదికలుగా షాంఘై, బ్రిక్స్ సదస్సులు ఉంటున్నాయి. కొంతమందికి అవి భారత సార్వభౌమత్వాన్ని, ఆత్మాభిమానాన్ని నొక్కి చెబుతాయి. భారత దేశం రష్యా, చైనా వంటి గొప్పశక్తుల వైపు మొగ్గు చూపుతోందనే సందేశం అందిస్తోంది. భారత్ భౌగోళిక రాజకీయ, ఆర్థిక భవిష్యత్ అవసరాల దృష్టా షాంఘై సదస్సు ప్రయోజనాన్ని ప్రశ్నించడానికి ఇదే సరైన సమయం. షాంఘై సదస్సు యురేసియా దేశాల కూటమి. ఇందులో రష్యా, చైనా, ఇరాన్, మధ్య ఆసియా దేశాల భాగస్వామ్యం ఉంటోంది.ఈ కూటమిలో భారత్, పాక్ కూడా ఉన్నాయి. భారత్ వలె కాకుండా ఈ దేశాలన్నీ అప్రజాస్వామికమైనవి. మానవ హక్కులపై ప్రశ్నించే రికార్డు వీటికి ఉంది. ఇవి తమ విదేశీ విధానంలో పశ్చిమదేశాలపై వ్యతిరేకత ప్రతిబింబిస్తుంది. పశ్చిమదేశాలపై ఇవి తిరుగుబాటు సభ్యదేశాలుగా ప్రచారం పొందాయి. ఉక్రెయిన్‌తో రష్యా యుద్ధం ఈ మూడు దేశాలను మరింత సన్నిహితం చేశాయి. భారత్ మాత్రం పశ్చిమదేశాలకు వ్యతిరేకం కాదు కానీ, పశ్చిమేతర దేశం. ఈ విషయాన్ని స్పష్టం చేయడానికి భారత్ చాలా కష్టపడుతోంది. అయితే షాంఘై సదస్సు తన వైఖరిలో పశ్చిమదేశాలపై వ్యతిరేకతను స్పష్టంగా చూపిస్తోంది. ప్రపంచ దేశాల వ్యవహారాల్లో అమెరికా ఆధిపత్యం పెరిగిపోతున్న కాలం లోనే ఈ షాంఘై సదస్సు ఆవిర్భవించింది.అమెరికా విధానంలో మార్పులపై భారత్ ఆందోళన చెందుతున్నప్పటికీ, టెహ్రాన్, మాస్కో, బీజింగ్ దేశాల వారితో భారత్ సహజంగా పొత్తు పెట్టుకోలేదు. చైనా తప్ప ఈ దేశాలేవీ భారత్‌కు ప్రధాన ఆర్థిక భాగస్వాములు కావు. 2022లో ఉక్రెయిన్‌పై దాడి తరువాత రష్యా ఒక్కటే భారత్‌కు మిత్రదేశంగా నిలిచింది. భారత్ రష్యా ద్వైపాక్షిక వాణిజ్యం ద్వారా రష్యా నుంచి మనం చమురు తీసుకుంటున్నా మొత్తం వాణిజ్యం గణాంకాలు చాలా సూక్ష్మమైనవే. యురేసియన్



ఎకనామిక్ యూనియన్‌లో భారత ప్రాతినిధ్యం ఉన్నప్పటికీ బ్రిటన్, దక్షిణ కొరియా, వంటి ప్రధాన ఆర్థిక దేశాల స్వేచ్ఛా వాణిజ్యంతో సరిపోల్చలేం. అందువల్ల షాంఘై సహకార సదస్సు వినియోగం ఆర్థిక రంగంలో పరిమితమే. ఇది ప్రధానంగా రాజకీయ భద్రతా కూటమిగా కొనసాగుతుంది.ఆ కోణంలో చూసినా భారత్ ఏం పొందగలుగుతుంది? భద్రతాపరంగా చైనా, పాకిస్తాన్ దేశాల నుంచే సవాళ్లను భారత్ ఎదుర్కొంటోంది. ఈ దేశాల సవాళ్లలో ఏదైనా పరిష్కరించడానికి షాంఘై సదస్సు సహకరిస్తుందా? అన్నది ప్రశ్నార్థకం. తూర్పు లద్దాఖ్ సరిహద్దు ప్రతిష్టంభన లేదా ఆపరేషన్ సిందూర్‌లో కానీ చైనా నుంచి భారత్‌కు మద్దతు లేదా సానుభూతి ఏదీ లభించడం లేదు. ప్రస్తుతం భారత్ చైనా సంబంధాలు మళ్లీ పెనవేసుకుంటున్నప్పటికీ భారత్‌కు వ్యతిరేకంగా తమ విధానాలను అనుసరించడమే చైనా, పాకిస్థాన్ లక్ష్యాలుగా గత కొన్నేళ్లుగా కొనసాగుతున్నాయి. షాంఘై సదస్సు నుంచి పహల్గాం ఉగ్రదాడిపై నిరసన ప్రకటన వెలువడినప్పటికీ, అలాంటి సంయుక్త ప్రకటన పాకిస్థాన్ లోని జాఫర్ ఎక్స్‌ప్రెస్‌పై దాడి విషయంలోనూ వెలువడిన విషయం గుర్తుంచుకోవాలి.అందువల్ల పహల్గాం ఉగ్రదాడిని ఖండిస్తూ షాంఘై సదస్సులో ప్రతీకాత్మక ప్రస్తావన ఒక స్వల్ప ఎత్తుగడ మాత్రమే. ఈ సదస్సు రాజకీయంగా భారీ సంకేతాలు అందించినా, అసలు వాస్తవ విషయాల ప్రస్తావన మాత్రం కంటితుడుపుగా మిగిలాయి. పశ్చిమ దేశాల నుంచి పెట్టుబడులు రాబట్టడం, సాంకేతిక సహకారం పొందడం, వాణిజ్యాభివృద్ధి ఇవే భారతదేశ పరివర్తనకు కీలకం. ఇవి సాధించాలంటే అమెరికా, ఐరోపా, ఆస్ట్రేలియా, తూర్పు ఆసియా దేశాలతో సంబంధాలు పెంపొందించుకోవడం తప్పనిసరి. ఈ దేశాలతో షాంఘై సదస్సు సభ్యదేశాలకు పోలిక ఏమాత్రం లేదు. టారిఫ్‌ల అస్తవ్యవస్త ప్రపంచంలో భారత్ ఐరోపా యూనియన్ దేశాలతో స్వేచ్ఛా వాణిజ్య బంధాలను వేగంగా పెంపొందించుకోవడమే ప్రత్యామ్నాయం.
అలాగే ఆగ్నేయాసియా, తూర్పు ఆసియా దేశాలతో ఆర్థిక మైత్రీ బంధాలు పటిష్టం కావలసి ఉంది. చైనాపాకిస్థాన్ సంబంధాలు మరింత గాఢంగా బలపడడం, అమెరికా వ్యూహాత్మక భాగస్వామ్యంలో పాకిస్థాన్‌కు చోటు కల్పించడం భారత్‌కు మంచి పరిణామాలు కావు. అయినప్పటికీ అమెరికా నుంచి భారత్ దూరం కావాలనుకోవడం సరైన వ్యూహం కాదు. అలాగే భారత్ ఎదుర్కొంటున భౌగోళిక రాజకీయ, ఆర్థిక సమస్యల విషయంలో షాంఘై సదస్సు ఉపయోగపడుతుందని భావించడం ఎండమావి వంటిది. కానీ షాంఘై సదస్సులో పాల్గొనడానికి చైనా వెళ్లడం ఉత్పాదక ప్రయోజనం కలిగించిందని భారత ప్రధాని మోడీ అభివర్ణిస్తున్నారు. కానీ మోడీ పర్యటన కొన్ని అవకాశాలను కోల్పోయిందన్న వ్యాఖ్యలు వస్తున్నాయి.

# ఎరువులకు ఎందుకీ కరవు?

భూమి మీద మానవుని జీవనం సాగుతో ముడిపడి ఉంది, సాగుకు సారవంతమైన నేలలు కీలక పాత్రపోషిస్తాయి. కావున భూమిపై సాగుకు సారవంతమైన నేలలు ఇంధనం లాటివి. సాధారణంగా ఒక సెంటీమీటర్ సారవంతమైన నేలల తయారీకి వివిధ రకాల వాతావరణ పరిస్థితులలో అనేక వందల సంవత్సరాలు పడుతుంది. మన దేశంలో వివిధ ప్రాంతాలలో వివిధ రకాల నేలలు ఉన్నాయి. భారత వ్యవసాయ పరిశోధన మండలి(ఐసిఎఆర్) ప్రకారం మన దేశంలో ఉండే ముఖ్యమైన నేలలు ఒండ్రు, నలుపు, ఎరుపు, లాటరైట్, శుష్క/ఎడారి, అడవి/పర్వత, పీటీ/చిత్తడి, లవణ/ఆల్కలీన్ లాంటి నేలలు ఉన్నాయి. తెలంగాణలో ఎర్రనేలలు, నల్ల నేలలు, ఒండ్రు నేలలు, లాటరైట్ నేలలు ప్రధానమైనవి. మొక్కలు వృద్ధి చెందడానికి అనేక పోషకాలు అవసరం అందులో నత్రజని (ఎన్), భాస్వరం (పి), పొటాషియం(కె) లు మొక్కల ఎదుగుదలకు ముఖ్యమైన పోషకాలు. అయితే నేటికీ దేశ నేలలలో మొక్కలకు అవసరమైన ప్రధాన పోషకాల లోపం వుంది. నేలల సారవంతాన్ని నిర్ధారించడానికి నేలల ఆరోగ్య పట్టి (ఎస్‌హెచ్‌సి) పథకం కింద సేకరించిన (2015- 2019) నేల నమూనాల పరిశీలించగా వెలువడ్డ ఫలితాల ప్రకారం మన దేశ నేలల్లో చాలా రాష్ట్రాల్లో నత్రజని స్థాయి చాలా తక్కువగా ఉంటుంది, భాస్వరం స్థాయి అనేక రాష్ట్రాలలో తక్కువగా లేదా మధ్యస్థంగా ఉంది. పొటాషియం స్థాయి వివిధ రాష్ట్రాల్లో మధ్యస్థంగా ఉంది.సాధారణంగా నేలలు వాటి ఉత్పాదకతలో విభిన్నంగా ఉంటాయి. పెరుగుతున్న దేశ జనాభాకు సరిపడా ఆహారం ఉత్పత్తి చేయాలంటే సాగు దిగుబడి పెరగాలి. అందుకు ఆరోగ్యకరమైన పంటలకు సరిపడా ఎరువులు ముఖ్యం. అయితే, గత కొన్ని సంవత్సరాలనుండి ఎరువుల కొరత గమనిస్తున్నాం. ప్రపంచంలో ఎక్కడ చిన్న ఘర్షణలు జరిగినా దేశ ఎరువుల ఉత్పత్తి, సరఫరాపై ప్రతికూలంగా ప్రభావితమవుతున్నాయి. తెలంగాణలో మళ్లీ ఎరువుల గందరగోళం కొనసాగుతున్నది. ఎరువుల కోసం రైతులు రేయింబగళ్లు వరసలో చెప్పులు, పాసు పుస్తకాలు లేదా స్వయంగా రైతులే మండుటెండలో నిల్చొని పడిగాపులు గాస్తున్నారు. ఇక రాష్ట్రంలో ఎరువుల అమ్మకాల్లో అక్రమాలు కొనసాగుతున్నాయి. రైతుల అవసరాలను ఆసరా చేసుకొని కొందరు డీలర్లు షరతులతో కూడిన యూరియా అమ్మకాలను కొనసాగిస్తున్నారు. యూరియా కొనుగోలు చేస్తున్న రైతులకు గడువు ముగిసిన, నకిలీ పురుగు మందులను అంటగట్టుతున్నారు. మరోవైపు రాయితీ మీద సాగుకై రైతులకు ప్రభుత్వం కేటాయించిన యూరియాను రాజకీయ నాయకులు పారిశ్రామికవేత్తలకు సంబంధించిన రెసిన్ తయారీ, ఫెవికాల్, పశువుల దాణా లాంటి పరిశ్రమలకు అక్రమంగా తరలిస్తున్నారు.ఎరువుల నియంత్రణ ఉత్తర్వు-1985, ఎరువుల (అక్రమ రవాణా నియంత్రణ) ఉత్తర్వు-1973 ప్రకారం వ్యవసాయేతర ప్రయోజనాల కోసం ఎరువుల మళ్లింపును, నిబంధనలను ఉల్లంఘించి ఎరువులను బ్లాక్ మార్కెటింగ్/ అక్రమ రవాణాలో పాల్గొన్న ఏ వ్యక్తి / ఎరువుల కంపెనీపైనా శిక్షార్హమైన చర్యలు తీసుకోవడానికి ఎఫ్‌సిఓ కింద రాష్ట్ర ప్రభుత్వాలకు తగిన అధికారం ఉంది. ఎరువుల సరఫరాలో అక్రమాలను అరికట్టడానికి పోలీసుల, వ్యవసాయ అధికారుల సమక్షంలో ఫర్టిలైజర్ ఫ్లయింగ్ స్క్వాడ్ల ద్వారా అక్రమ యూరియా అమ్మకాలు, రవాణా, నిల్వలను కొంతమేరకు అడ్డుకుంటున్నప్పటికీ, ఇంకా ఆశించిన లేదా అవసరమైన స్థాయిలో తనిఖీలు జేరగట్లేదు దానికి తోడు రాజకీయ



వత్తిళ్లు వల్ల పూర్తి స్థాయిలో అడ్డుకోలేకపోతున్నారు. దేశంలో ఎరువుల వినియోగం గత కొన్ని సంవత్సరాలనుండి పెరిగింది. దేశంలో ఎరువుల వినియోగం చూసినట్లైతే భారత ఎరువుల సంఘం, ప్రకారం 202324లో ప్రధాన ఎరువుల (ఎన్‌పికె) వినియోగం 30.64 మిలియన్ మెట్రిక్ టన్నులు కాగా, మన దేశంలో ఉత్పత్తి అయిన ఎరువులు సుమారుగా 50.50 మిలియన్ మెట్రిక్ టన్నులతో ప్రపంచంలోనే ఎరువుల వినియోగంలో రెండవ స్థానంలో, ఉత్పత్తిలో మూడవ స్థానంలో కొనసాగుతోంది. 2022- 23 తో పోలిస్తే వినియోగంలో 2.7% పెరుగగా, ఉత్పత్తి కూడా 3% పెరిగింది. అయినప్పటికీ తెలంగాణలో ఎరువుల కొరతతో రైతులు అల్లాడుతున్నారు. మన రాష్ట్రంలో ఎరువులు సరైన సమయంలో అందడంలేదు. అందుకు కేంద్ర ప్రభుత్వం చెప్తున్నా కారణాలు రాష్ట్రంలో రైతులు ఎరువులు ఎక్కువగా వినియోగం చేస్తున్నారని, అది నేలల సారవంతతకు ప్రమాదమని, ప్రపంచంలో కొనసాగుతున్న ఘర్షణలవల్ల కూడా ఎరువుల సరఫరాలో అంతరాయాలు ఏర్పడుతున్నాయని వివరణ ఇస్తున్నారు.వాస్తవానికి రాష్ట్రంలో ఎరువుల వినియోగం పెరిగిన మాట వాస్తవమే. అయితే, అందుకు ప్రధాన కారణం రాష్ట్రంలో వరిసాగు పెరగడం. ఇక్కడ గమనించాల్సిన విషయం ఏమిటంటే, తెలంగాణ రైతాంగం కష్టం వల్ల 2023-24లో దేశంలో మొత్తం బియ్యం ఉత్పత్తిలో సుమారు 16.87 మిలియన్ టన్నుల బియ్యం ఉత్పత్తి చేసి తెలంగాణ అగ్రగామిగా ఉంది. రాష్ట్ర సాగు, రాష్ట్రం ఏర్పడిన ప్రారంభం నుండి వరి సాగు మొగ్గు చూపించి అందుకనుగుణంగా అధికార రాష్ట్ర ప్రభుత్వాలు సాగు సంక్షేమ పథకాలను రూపొందించబడ్డాయి. అందుకు తగు ఫలితాలు కూడా ఆశించదగ్గ లభించాయి. దానికి నిదర్శనం రాష్ట్ర వరిసాగు విస్తీర్ణం, ఉత్పత్తిలో రెండు కూడా ఉమ్మడి రాష్ట్రంలో కంటే పెరిగాయి. ఈ విధంగా సాగు సస్యశ్యామలంగా సాగుతున్న తెలంగాణ రైతాంగంపై ఎరువుల కొరత, కోతలు భవిష్యత్ సాగుకు భయాందోళనకు గురిచేస్తున్నాయి. దానికి తోడు మరోవైపు సాగు ప్రారంభంలోనే వరిసాగుకు కనీసం మద్దతు ధరలు తెలంగాణ రైతులు ఆశించినంత పెంచకపోవడంతోపాటు అరకొరకు ఎరువులతో రైతులు భయాందోళనకు గురి అవుతున్నారు. దేశంలో ఎరువుల ఉత్పత్తి పెరిగింది. కాని అది రైతులకు సరిపడినంత లేదా సరైన సమయానికి తగినంతకు చేరలేదు.దేశంలో ప్రైవేట్ పెట్టుబడులు సమాచార, సాంకేతికత, బ్యాంకింగ్, ఆర్థిక సేవలు, తయారీ, టెలీకమ్యూనికేషన్లు, వినియోగ వస్తువులు, ఆరోగ్య సంరక్షణ రంగాలకే పరిమితమవుతున్నాయి. కానీ నేటికీ ఎరువుల ఉత్పత్తిలో ప్రైవేట్ సంస్థలు పెట్టుబడులు చాలా తక్కువగా వున్నాయి. దేశంలో ఎరువుల ఉత్పత్తిలో ప్రభుత్వ రంగం వాటా దాదాపు 17.43 %, సహకార రంగం వాటా 24.81%, ప్రైవేట్ రంగం వాటా కేవలం 57.77 శాతంగా ఉంది. ఇక ప్రస్తుతం నెలకొన్న ఎరువుల సమస్యలకు మూల కారణాలను పరిశీలించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. మన దేశంలో ఎరువుల వినియోగం, ఉత్పత్తి, ఎరువుల రాయితీలు, పంటల సాగు విధానం లాంటి అనేక అంశాలతో ముడిపడివున్నాయి. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత ప్రధాన ఎరువుల (ఎన్‌పికె) వినియోగం 1950-51 లో 69.8 వేల టన్నులు మాత్రమే ఉండగా, 2023 - 24 నాటికి 30.64 మిలియన్ టన్నులు చేరుకుంది. అయితే వినియోగానికి అనుగుణంగా ఎరువుల ఉత్పత్తి కుడా పెరిగింది. మొత్తం అన్ని రకాల ఎరువుల ఉత్పత్తి 1950 -51లో 201. 6. వేల టన్నుల ఉండగా, 2023 -24 లో 50.50 మిలియన్ మెట్రిక్ టన్నులకు చేరుకుంది.
దేశంలో ఎరువుల వినియోగం అధికమవడానికి ప్రధాన కారణాల్లో సాగు వంగడాల్లు కూడా కారణమవుతున్నాయి.దేశంలో హరిత విప్లవం తర్వాత స్వదేశీ సాగు రకాలను స్థానంలో హరిత విప్లవంలో భాగంగా రూపొందించిన సంకర సాగు రకాలు సాగు చెయ్యడం అధికమైంది. ఈ నూతన వంగడాలు మారిన వాతావరణ పరిస్థితులను తట్టుకొని అధిక దిగుబడులు సాధించాలంటే ఎరువుల వినియోగం తప్పనిసరైంది. అదే విధంగా ఎరువులపై రాయితీ ప్రకటించడం వల్ల కూడా ఎరువుల వినియోగం పెరిగింది. ఈ నేపథ్యంలో దేశంలో ఎరువుల వినియోగం తగ్గించేందుకు ప్రభుత్వం అనేక విధాలుగా ప్రయత్నిస్తుంది. అందులో భాగంగానే అధికంగా ఎరువులు వినియోగిస్తున్న రాష్ట్రాలపై ఎరువుల సరఫరాలో కోత పెడుతుంది. ఈ తరుణంలో ప్రస్తుత ఎరువుల గందరగోళాన్ని సమర్ధవంతంగా ఎదుర్కోవాలంటే రైతుల అవసరాలను రాజకీయాలు చేయకుండా అర్హులైన ప్రతిరైతుకు ఎరువులు అందించాలి. ఉత్పత్తిలో ముందున్న రాష్ట్రాలకు అధికంగా వినియోగిస్తున్నారు అన్న కారణంతో ఎరువుల కోత ఆయా రాష్ట్రాల రైతులను నిరుత్సాహపరిచినట్లే. అక్రమ ఎరువుల సరఫరా, నిల్వను అడ్డుకొని సాగుకై కేటాయించిన ప్రతి ఎరువు బ్యాగ్ రైతుకే చేరేటట్లు చేస్తే ఎరువుల కొరత అనేది ఉండదు.

# భారత్-పాక్ సహా పలు ఆసియా దేశాల్లో ఇంటర్నెట్ సేవలకు అంతరాయం.. కారణం అదేనా?



ఎర్ర సముద్రంలో సముద్రగర్భ కేబుల్ తెగిపోవడం వల్ల భారతదేశం, పశ్చిమ తూర్పు సహా ఆసియాలోని కొన్ని ప్రాంతాల్లో ఆదివారం (సెప్టెంబర్ 7) ఇంటర్నెట్ సదుపాయం అంతరాయం ఏర్పడింది. అయితే ఈ సంఘటనకు కారణమేమిటో వెంటనే స్పష్టంగా తెలియలేదు. ఈ వైర్లను రిపేర్ చేయడానికి సమయం పట్టవచ్చు. కాబట్టి ప్రస్తుతం ఇతర మార్గాల ద్వారా డేటాను పంపుతున్నారు.ఎర్ర సముద్రంలో సముద్రగర్భ కేబుల్ తెగిపోవడం వల్ల భారతదేశం, పశ్చిమ తూర్పు సహా ఆసియాలోని కొన్ని ప్రాంతాల్లో ఆదివారం (సెప్టెంబర్ 7) ఇంటర్నెట్ సదుపాయం అంతరాయం ఏర్పడింది. అయితే ఈ సంఘటనకు కారణమేమిటో వెంటనే స్పష్టంగా తెలియలేదు.ఎర్ర సముద్రంలో నీటి అడుగున ఆప్టిక్ కేబుల్స్ తెగిపోతున్నట్లు వార్తలు వస్తున్నాయి. దీని కారణంగా ప్రపంచవ్యాప్తంగా అనేక దేశాలు ఇంటర్నెట్ సమస్యను ఎదుర్కొంటున్నాయి. ఇది మైక్రోసాఫ్ట్ అజూర్‌పై కూడా పెద్ద ప్రభావాన్ని చూపింది. ఎర్ర సముద్రంలో వేసిన కేబుల్ ప్రపంచవ్యాప్తంగా ఇంటర్నెట్ యాక్సెస్ లో కీలక పాత్ర పోషిస్తోంది. యూరప్-ఆసియా మధ్య నడిచే ఇంటర్నెట్‌లో ఎక్కువ భాగం ఈ వైర్లకు అనుసంధానించబడి ఉంటుంది. ఈ సమయంలో ప్రపంచ ఇంటర్నెట్ ట్రాఫిక్‌లో 17% అంతరాయం కలిగించడానికి ఇదే కారణం. దెబ్బతిన్న కేబుల్స్‌లో %ాజూాజూవీ/ó+చీ-జూా, ాాజు-1, జు×+% వంటి ప్రధాన వ్యవస్థలు ఉన్నాయి. ఇవి ఖండాల మధ్య డేటా ప్రవాహంలో ఎక్కువ భాగాన్ని అంతరాయం కలిగించాయని నిపుణులు చెబుతున్నారు.ఇంటర్నెట్ కేబుల్ విచ్ఛిన్నం మైక్రోసాఫ్ట్ వారి అజూర్‌పై పెద్ద ప్రభావాన్ని చూపింది. మైక్రోసాఫ్ట్ అజూర్ వినియోగదారులు ట్రాఫిక్‌లో, ముఖ్యంగా ఆసియా-యూరప్ మధ్య సమస్యలను ఎదుర్కోవచ్చని తెలిపింది. కంపెనీ ప్రకారం, ఈ వైర్లను రిపేర్ చేయడానికి సమయం పట్టవచ్చు. కాబట్టి ప్రస్తుతం ఇతర మార్గాల ద్వారా డేటాను పంపుతున్నారు. వినియోగదారులపై ఈ సమస్య ప్రభావాన్ని తగ్గించడానికి టెక్నికల్ సిబ్బంది ప్రయత్నిస్తున్నారు.

అయితే, కేబుల్స్ ఎలా తెగిపోయాయో అధికారులు ఇంకా కనుగొనలేకపోయారు. ఎర్ర సముద్రంలో జరిగిన మునుపటి సంఘటనలు తరచుగా వాణిజ్య నౌకలు వేసిన యాంకర్లు కారణంగా జరుగుతాయని చెబుతున్నారు. కానీ కొన్ని సందర్భాల్లో ఉద్దేశపూర్వక విధ్వంసం సరికి ఉండవచ్చని అంటున్నారు. ఈ ప్రాంతంలో కొనసాగుతున్న వివాదం కారణంగా, ముఖ్యమైన డిజిటల్ మౌలిక సదుపాయాలను ఉద్దేశపూర్వకంగా లక్ష్యంగా చేసుకుని, ప్రపంచ కనెక్టివిటీని ప్రభావితం చేస్తాయని నిపుణులు అనుమానిస్తున్నారు.దీంతో పాటు, యెమెన్ హౌతీ తిరుగుబాటుదారులు ఎర్ర సముద్రంలోని ఇంటర్నెట్ కేబుల్‌లను దెబ్బతీసే అవకాశం ఉందని ఆందోళనలు కూడా వ్యక్తమవుతున్నాయి. గాజా యుద్ధాన్ని ముగించడానికి ఇజ్రాయెల్‌పై ఒత్తిడి తీసుకురావడానికి ఈ చర్య తీసుకున్నారని వారు అంటున్నారు. అయితే, హౌతీ తిరుగుబాటుదారులు దీని గురించి ఏమీ స్పందించలేదు.ఇంటర్నెట్ యాక్సెస్‌ను పర్యవేక్షించే కంపెనీ నెట్‌బ్లాక్స్, ఎర్ర సముద్రం కింద ఏర్పాటు చేసిన అనేక కేబుల్‌లలో సమస్యల కారణంగా, అనేక దేశాలలో ఇంటర్నెట్ కనెక్షన్ నెమ్మదిగా మారిందని తెలిపింది. ఇందులో భారతదేశం-పాకిస్తాన్ కూడా ఉన్నాయి. సౌదీ అరేబియాలోని జెడ్డా సమీపంలోని కేబుల్ వ్యవస్థలో లోపం దీనికి కారణమని కంపెనీ తెలిపింది.

## వ్యాపారం

### మీరు ధనవంతులో కాదో ఈ చిన్న లెక్క చెప్పేస్తోంది! మీకు మీరే తెలుసుకోవచ్చు..



ఈ ఆర్టికల్ మీ నికర విలువను సులభంగా లెక్కించే ఒక సూత్రాన్ని వివరిస్తుంది. మీ వయస్సును మొత్తం ఆదాయంతో గుణించి, ఫలితాన్ని 20తో భాగించండి. వచ్చిన సంఖ్య మీ నికర విలువకు సమానం. మీ ఆస్తులు ఈ సంఖ్యకు సమానమో లేదా అంతకంటే ఎక్కువో ఉంటే మీరు ధనవంతులు.మీరు నిజంగా ఎంత ధనవంతులో ఎప్పుడైనా ఆలోచించారా? తరచుగా మనం సంపదను బ్యాంక్ బ్యాలెన్స్, ఇల్లు, కారు లేదా ఆభరణాలతో మాత్రమే కొలుస్తాం. కానీ ఈ రోజు మనం ఇంట్లో కూర్చొని సాధారణ లెక్కల ద్వారా మీ నికర విలువను లెక్కించగల ఒక సూత్రం ఒకటి ఉంది. ఈ సూత్రం సహాయంతో మీరు ఎంత ధనవంతులో మీరే తెలుసుకోవచ్చు. దీన్ని అర్థం చేసుకోవడానికి ఒక సాధారణ సూత్రం ఉంది, దీనిని నికర విలువ నియమం అంటారు.నికర విలువ నియమం ప్రకారం.. మొదట మీరు మీ వయస్సును, ఇప్పటివరకు మీ మొత్తం ఆదాయాన్ని అంటే స్థూల ఆదాయాన్ని గుణించాలి. ఆ తర్వాత ఆ మొత్తాన్ని 20తో భాగించాలి. బయటకు వచ్చే సంఖ్య మీ నికర విలువ. మీ మొత్తం ఆస్తులు ఆ మొత్తానికి సమానంగా లేదా అంతకంటే ఎక్కువ ఉంటే మీరు మిమ్మల్ని ధనవంతులుగా పరిగణించవచ్చు. కానీ మీ ఆస్తులు దీని కంటే తక్కువగా ఉంటే, ఇప్పుడు మీరు మీ ఆర్థిక ప్రణాళిక, పొదుపులపై ఎక్కువ శ్రద్ధ వహించాలి. ఉదాహరణికి.. మీ వయస్సు 30 సంవత్సరాలు, మీ మొత్తం ఆదాయం రూ.12 లక్షలు అనుకుందాం. అటువంటి పరిస్థితిలో నికర విలువ సూత్రం ప్రకారం 30ని 12 లక్షలతో గుణించాలి.ముందుగా వయస్సు (30)ను మొత్తం ఆదాయం (12,00,000)తో గుణించండి. అంటే 30 ఐ 12,00,000 = 3,60,00,000 ఇప్పుడు ఈ మొత్తాన్ని 20 భాగించాలి. అంటే.. 3,60,00,000, 20 = 18,00,000. అంటే రూ.18 లక్షలు మీ నికర ఆస్తి ఉండాలి. అంతకంటే ఎక్కువ కూడా ఉండొచ్చు. మీ ఆస్తుల విలువ రూ.18 లక్షలు లేదా అంతకంటే ఎక్కువ ఉంటే, మీరు ధనవంతులుగా పరిగణించబడతారు. కానీ మీ ఆస్తులు ఈ సంఖ్య కంటే తక్కువగా ఉంటే, మీరు మరిన్ని పెట్టుబడులు, పొదుపులపై దృష్టి పెట్టాలి.ఈ పద్ధతి మనం ధనవంతులమో కాదో చెప్పడమే కాకుండా, మన ఆర్థిక ఆరోగ్యం ఎలా ఉందో కూడా చూపిస్తుంది. ఇప్పటివరకు మనం చేసిన కృషి, సంపాదనతో పోల్చితే మనం ఎంత ఆదా చేయగలిగామో, పెట్టుబడి పెట్టగలిగామో అర్థం చేసుకోవడానికి కూడా ఇది సహాయపడుతుంది.

# ఆసియా కప్ 2025లో ఆ ఏడుగురు ఆటగాళ్ల క్రికెట్ భవిష్యత్తు ప్రశ్నార్థకమేనా?




ఆసియా కప్ 2025 కోసం పాల్గొనే 8 దేశాలు తమ జట్లను ప్రకటించాయి. ఈ టోర్నమెంట్ సెప్టెంబర్ 9 నుంచి సెప్టెంబర్ 28 వరకు జరుగుతుంది. ఈ టోర్నమెంట్‌లో బాబర్ అజామ్, శ్రేయస్ అయ్యర్, మహ్మద్ రిజ్వాన్ వంటి ప్రముఖ ఆటగాళ్లు ఆడటం లేదు. అన్ని దేశాలు తమ అత్యంత బలమైన జట్లను సెలక్ట్ చేసుకోవడానికి ప్రయత్నించాయి.ఆసియా కప్ 2025 కోసం మొత్తం 8 దేశాలు తమ జట్ల వివరాలను ప్రకటించాయి. ఈ టోర్నమెంట్ సెప్టెంబర్ 9 నుండి 28 వరకు జరుగుతుంది. ఈ టోర్నమెంట్‌లో బాబర్ అజామ్, శ్రేయస్ అయ్యర్, మహమ్మద్ రిజ్వాన్ వంటి ప్రముఖ ఆటగాళ్లు ఆడటం లేదు. అన్ని దేశాలు తమ స్ట్రాంగ్ టీంను రెడీ చేయడానికి ప్రయత్నించాయి. కానీ కొందరు ఆటగాళ్లకు ఈ టోర్నమెంట్‌లో ఒక మ్యాచ్ కూడా ఆడే అవకాశం లభించకపోవచ్చు. ఈ జాబితాలో భారత్‌కు చెందిన ఇద్దరు ఆటగాళ్లు కూడా ఉన్నారు.ఆసియా కప్ కోసం భారత జట్టులో ఎంపికైన రింకూ సింగ్, హర్షిత్ రాణాకు ఒక మ్యాచ్ కూడా ఆడే అవకాశం దక్కకపోవచ్చు. భారత జట్టులో ఇప్పటికే మిడిల్ ఆర్డర్‌లో బ్యాటింగ్ చేసే ఆల్‌రౌండర్లు చాలామంది ఉన్నారు. హార్దిక్ పాండ్యా, అక్షర్ పటేల్, శివమ్ దూబే ఉండటంతో రింకూ సింగ్‌కు ప్లేయింగ్ ఎలెవన్‌లో చోటు దొరకడం కష్టమే. మరోవైపు, భారత పేస్ బౌలింగ్ బాధ్యతలను జస్‌ప్రీత్ బుమ్రా, అర్ష్‌దీప్ సింగ్ చూసుకుంటారు. హార్దిక్ పాండ్యా, శివమ్ దూబే రూపంలో మరో ఇద్దరు ఫాస్ట్ బౌలింగ్ ఆప్షన్లు కూడా జట్టుకు అందుబాటులో ఉంటాయి. యూఏఈ పిచ్‌లపై ఐదుగురు పేస్ బౌలింగ్ ఆప్షన్ల అవసరం లేదు, కాబట్టి హర్షిత్ రాణా అన్ని మ్యాచ్‌లకు బయటే ఉండాల్సి రావచ్చు.బంగ్లాదేశ్ జట్టులో ఇప్పటికే చాలామంది పేస్ బౌలింగ్ ఆప్షన్స్ ఉండటం వల్ల మహమ్మద్ సైఫుద్దీన్ కూడా బయట కూర్చోవాల్సి రావచ్చు. అదేవిధంగా పాకిస్థాన్కు హారిస్ రవూఫ్, షాహీన్ అఫ్రిది, మహ్మద్ వసీం జూనియర్ రూపంలో ముగ్గురు ప్రధాన పేస్ బౌలర్లు ఉన్నారు. వీరితో పాటు సల్మాన్ మీర్జాకు ప్లేయింగ్ ఎలెవన్‌లో చోటు దొరకడం కష్టమే. ఒకవేళ ఎవరైనా గాయం లేదా ఫిట్‌నెస్ సమస్యతో బయటకు వెళ్తేనే మీర్జాకు అవకాశం లభిస్తుంది. పాకిస్థాన్కు చెందిన ఖుష్దిల్ షా టీ20 గణాంకాలు అంతగా బాగాలేవు. ఈ ఏడాది 10 టీ20 మ్యాచ్‌లలో అతను కేవలం 86 పరుగులు చేసి 3 వికెట్లు మాత్రమే తీసుకున్నాడు. ఆఫ్ఘనిస్తాన్ స్పిన్నర్ ముజీబ్ ఉర్ రెహ్మాన్ బౌలింగ్‌లో కూడా ఇప్పుడు పదును కనిపించడం లేదు. 2024 నుంచి అతను ఆఫ్ఘనిస్తాన్ తరపున 9 టీ20 మ్యాచ్‌లలో కేవలం 9 వికెట్లు మాత్రమే తీశాడు.శ్రీలంకకు చెందిన కమిల్ మిశారా ఈ నెలలోనే టీ20ల్లో అరంగేట్రం చేశాడు. అతను ఓపెనింగ్ బ్యాట్స్‌మెన్. శ్రీలంకకు ఇప్పటికే పతుమ్ నిస్సాంక, కుసల్ మెండిస్ వంటి ప్రమాదకర ఓపెనింగ్ జోడీ ఉంది. అందుకే మిశారాకు ప్లేయింగ్ ఎలెవన్‌లో అవకాశం రాకపోవచ్చు.

## క్రీడలు

### హార్దిక్ పాండ్యా వాచ్ ధర ఎంతో తెలుసా? పాకిస్థాన్ ప్లేయర్ల జీతం కలిపినా దానిని కొనలేరు!






సెప్టెంబర్ 9 నుంచి ఆసియా కప్ ప్రారంభం కానుంది. ఈ టోర్నమెంట్ ప్రారంభం కావడానికి ముందే, భారత ఆల్ రౌండర్ హార్దిక్ పాండ్యా వాచ్ గురించి చర్చలు జరుగుతున్నాయి. ఆ వాచ్ ధర చాలా ఎక్కువగా ఉండడమే అందుకు ప్రధాన కారణం. ఆ వాచ్ ధర.. ఆసియా కప్‌కు ఎంపికైన 17 మంది పాకిస్థాన్ ఆటగాళ్ల వార్షిక జీతాల కంటే ఎక్కువ.ఆసియా కప్ సెప్టెంబర్ 9 నుండి ప్రారంభం కానుంది. అయితే, అంతకంటే ముందే భారత ఆల్ రౌండర్ హార్దిక్ పాండ్యా ధరించిన వాచ్ చర్చనీయాంశంగా మారింది. పాండ్యా వాచ్ చర్చల్లోకి రావడానికి కారణం దాని ధర. ఆసియా కప్ కోసం ఎంపికైన పాకిస్థాన్లోని 17 మంది ఆటగాళ్ల సంవత్సరం జీతం కలిపినా కూడా హార్దిక్ వాచ్ ధర కంటే తక్కువే ఉంటుంది. దుబాయ్‌లో ప్రాక్టీస్ చేయడానికి వచ్చినప్పుడు హార్దిక్ పాండ్యా ధరించిన ఆ ఖరీదైన వాచ్ అందరి దృష్టిని ఆకర్షించింది.పాక్ ఆటగాళ్ల జీతాల కంటే హార్దిక్ వాచ్ ఖరీదు ఎక్కువ హార్దిక్ పాండ్యా వాచ్ ధర ఎంత అనేది ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. ఆసియా కప్‌కు ఎంపికైన పాకిస్థాన్ ఆటగాళ్ల వార్షిక జీతం ఎంత అనేది కూడా అందరూ ఆసక్తిగా తెలుసుకోవాలని చూస్తున్నారు. దానిపై ఉన్న లెక్కలు ఇలా ఉన్నాయి. ఆసియా కప్ కోసం పాకిస్థాన్ సెలక్ట్ చేసిన 17 మంది ఆటగాళ్లలో, ఏడుగురు ఆటగాళ్లు గ్రేడ్-బిలో ఉన్నారు. ఈ జాబితాలో అబ్రార్ అహ్మద్, ఫఖర్ జమాన్, హారిస్ రౌఫ్, హసన్ అలీ, సామ్ అయూబ్, సల్మాన్ అఘా, షాహీన్ అఫ్రిది ఉన్నారు. వీరందరికీ వార్షిక జీతం ఒక్కొక్కరికి రూ.1,69,02,540. ఈ విధంగా, ఏడుగురు ఆటగాళ్ల వార్షిక జీతం మొత్తం రూ.11,83,17,780లు అవుతుంది.పాకిస్థాన్ నుంచి 5 మంది ఆటగాళ్లు గ్రేడ్ సీలో ఉన్నారు. వీరు ఫహీమ్ అష్రఫ్, హసన్ నవాజ్, మహ్మద్ హారిస్, మహ్మద్ నవాజ్, షాహిబ్జాదా ఫర్హాన్. వీరిలో ఒక్కొక్కరి వార్షిక జీతం భారత కరెన్సీలో రూ.93,90,300.

# వీసా రూల్స్: ట్రంప్ కొత్త నిబంధనలతో భారతీయ విద్యార్థులకు మరిన్ని ఇబ్బందులు తప్పవా?

ఇతర దేశాల విద్యార్థుల వీసా దుర్వినియోగాన్ని నియంత్రించడానికి డోనల్డ్ ట్రంప్ ప్రభుత్వం కొత్త నిబంధనలను ప్రతిపాదించిందని హోమ్‌ల్యాండ్ సెక్యూరిటీ తెలిపింది.సాధారణంగా, చదువుకోవడానికి అమెరికా వెళ్లే విద్యార్థులకు ఎఫ్1 వీసా ఇస్తుంటారు. అంతేకాకుండా ఎక్స్ఛేంజ్ ప్రోగ్రామ్ ద్వారా వెళ్లే విద్యార్థులకు జే1 వీసా ఇస్తారు.చంద్ర గ్రహణం 2025: భారత్‌లో ఎప్పుడు, ఎక్కడ కనిపిస్తుంది.. మనం కళ్లతో నేరుగా చూడొచ్చా?శిశువుకు పొత్తికడుపులో రెండు వికృత పిండాలు ఉండటంతో ఉబ్బిపోయి ఆహారం తీసుకోలేకపోయిందిఇప్పటివరకు, ఈ విద్యార్థి వీసాల కోసం 'డ్యురేషన్ ఆఫ్ స్టేటస్' అనే పద్ధతి ఉండేది. అంటే, ఒక విద్యార్థి అమెరికాలో కోర్సును అభ్యసిస్తున్నంత కాలం, వారి స్టేటస్ 'స్టూడెంట్' గా ఉంటుంది. వారు అన్ని వీసా నియమాలను పాటిస్తే అరు.ఈ 'డ్యురేషన్ ఆఫ్ స్టేటస్' వ్యవస్థను తొలగించాలనే ప్రతిపాదన ఇప్పుడు తీసుకొచ్చారు. విద్యార్థి వీసాల వ్యవధిని 4 సంవత్సరాలకు పరిమితం చేయాలని ప్రతిపాదించారు.దీని తర్వాత కూడా, విద్యార్థి అమెరికాలో ఉండాలనుకుంటే, ఆ వ్యక్తి 'డ్యురేషన్ ఆఫ్ స్టేటస్' పొడిగింపు కోసం దరఖాస్తు చేసుకోవాలి. లేకపోతే, ఈ విద్యార్థులు యునైటెడ్ స్టేట్స్ వదిలి వెళ్లి, మళ్లీ వీసా కోసం దరఖాస్తు చేసుకోవాలి. అంటే బ్యాచిలర్ డిగ్రీని అభ్యసించి, ఆపై మాస్టర్స్ లేదా పీహెచ్‌డీ చేయాలనుకునే వారు తమ కోరకు ముందే కొత్త వీసా ప్రక్రియ పూర్తి చేయాల్సి ఉంటుంది.అమెరికాలో చదువుతున్న విద్యార్థులకు మరో ముఖ్యమైన మార్పు ఏమిటంటే, అండర్ గ్రాడ్యుయేట్ విద్యార్థులు ఇకపై ఒక విశ్వవిద్యాలయంలో ప్రవేశం పొందిన వెంటనే మరొక విశ్వవిద్యాలయానికి బదిలీ కాలేరు. ఎఫ్-1 వీసాలపై ఉన్న విద్యార్థులు తమ మొదటి సంవత్సరం పూర్తి చేసిన తర్వాత మాత్రమే మరొక విశ్వవిద్యాలయానికి బదిలీ కాగలరు.గ్రాడ్యుయేట్ విద్యార్థులు అమెరికాలోకి ప్రవేశించిన తర్వాత వారి ప్రోగ్రామ్ లేదా విశ్వవిద్యాలయాన్ని వెంటనే మార్చుకోలేరు. వీసా జారీ చేసేటప్పుడు వారు వారి ఐ-20 ఫారమ్‌లో సూచించిన ప్రదేశానికి వెళ్లాలి.అంతేకాకుండా, ఒకే స్థాయి బహుళ డిగ్రీలను పొందడం ఇకపై సులభం కాదు. అంటే, అమెరికాను విడిచిపెట్టి కొత్త వీసా కోసం దరఖాస్తు చేసుకోకుండా, ఒక సబ్జెక్టులో మాస్టర్స్ ప్రోగ్రామ్‌ను, తర్వాత మరొకదానిలో మాస్టర్స్ ప్రోగ్రామ్‌ను ఒకదాని తర్వాత ఒకటి చేయడం సాధ్యం కాదు.అంతేకాదు, ఆప్షనల్ ప్రాక్టికల్ ట్రైనింగ్(ఓపీటీ) తర్వాత విద్యార్థులు తీసుకునే కాల వ్యవధినీ తగ్గించారు. గతంలో ఓపీటీ పూర్తి చేసిన తర్వాత కూడా విద్యార్థులు అమెరికాలో 60 రోజులు ఉండడానికి అనుమతి ఉండేది. ఇప్పుడు ఆ వ్యవధిని 30 రోజులకు తగ్గించాలని ప్రతిపాదించారు. కాబట్టి, లాంగ్వేజ్ స్టడీస్ కోర్సులకు మీరు 24 నెలలు మాత్రమే అనుమతులు పొందుతారు.ఓపెన్ డోర్స్ డేటా ప్రకారం, ప్రస్తుతం అమెరికాలో 11 లక్షలకు పైగా అంతర్జాతీయ విద్యార్థులు ఉన్నారు. వారిలో 3,30,000 మందికి పైగా భారతీయులే. ట్రంప్ ప్రభుత్వం ప్రతిపాదించిన మార్పులను ఆమోదించి, అమలు చేసే వరకు ఎలాంటి సమస్యా



ఉండదు.అయితే, నియమాలు అమలైన తర్వాత, వారి వీసా వ్యవధి పరిమితం కావొచ్చు. ఇక, విశ్వవిద్యాలయాలను మార్చుకోలేకపోవడం అనే నిబంధన, ఈ ఆగస్ట్ నెలలో అడ్మిషన్(ఫాల్ అడ్మిషన్) తీసుకునే విద్యార్థులకూ వర్తించే అవకాశం ఉంది.అమెరికాలో మాస్టర్స్ పూర్తి చేసిన తర్వాత ఉద్యోగం లేదా హెచ్-1బీ వీసా పొందని చాలామంది విద్యార్థులు 'సెకండ్ మాస్టర్స్' చేస్తారు. అంటే, వారు రెండో మాస్టర్స్ కోర్సు పూర్తి చేస్తూ అమెరికాలోనే ఉండేవారు. ఆ ఆప్షన్ ఇప్పుడు తొలగిస్తున్నారు.అంతేకాకుండా, మొదట 5-6 సంవత్సరాలు పట్టే పీహెచ్డీ వంటి ప్రోగ్రామ్‌ల కోసం, ఎఫ్-1 వీసాలపై ఉన్న విద్యార్థులు ఇప్పుడు 4 సంవత్సరాల తర్వాత మళ్లీ వీసా ప్రక్రియ పూర్తిచేయాల్సి ఉంటుంది. అంటే, వీసా రుసుము చెల్లించడం, బయోమెట్రిక్స్ తీసుకోవడం, ఆర్థిక సహాయాన్ని చూపించే పత్రాలను సమర్పించడం వంటి అన్ని ప్రక్రియలు ఉంటాయి.ఈ మార్పులు మొదట 2020లో ట్రంప్ అధ్యక్షుడిగా ఉన్న సమయంలోనే ప్రతిపాదించారు. కానీ, బైడెన్ ప్రభుత్వం 2021లో ఈ ప్రతిపాదనను ఉపసంహరించుకుంది. ఇప్పుడు ట్రంప్ ప్రభుత్వం మళ్లీ తీసుకొస్తోంది.

# పాశ్చాత్య ప్రపంచంలో జ్యోతిష్యంపై మొగ్గు పెరిగిందా, ప్రపంచ సంక్షోభాలకు జ్యోతిష్యంలో సమాధానం

మన స్నేహితుల్లో ఎవరో ఒకరు వారి నక్షత్రం ఆధారంగా, కాబోయే బాయ్‌ఫ్రెండ్ లేదా గర్ల్ ఫ్రెండ్, భార్య, భర్తో ఒకరితో ఒకరు ఎలా ఉంటారో తెలుసుకోవడానికి ప్రయత్నిస్తుంటారు.మామూలుగా ఇది సరదాగా ఉంటుంది కానీ, కొంతమంది జ్యోతిష్య శాస్త్రాన్ని తీవ్రంగా పరిగణిస్తారు. వ్యక్తి పుట్టిన సమయంలోని గ్రహాలు, నక్షత్రాల స్థానం వాస్తవానికి వారి జీవితాన్ని, వ్యక్తిత్వాన్ని, ఇతరులతో పరస్పర చర్యలను ప్రభావితం చేస్తాయని నమ్ముతారు.చైనా, భారత్ వంటి దేశాలలో శతాబ్దాలుగా జ్యోతిష్య శాస్త్రం విస్తృతంగా ఉంది. భారతదేశంలోని కొంతమంది రాజకీయ నాయకులు ఎన్నికల్లో గెలిచే అవకాశాలను తెలుసుకోవడానికి జ్యోతిష్కులను కూడా సంప్రదిస్తారు.అయితే జ్యోతిష్య శాస్త్రాన్ని మూఢనమ్మకమని, అశాస్త్రీయమని కొట్టిపారేసేవారూ ఉన్నారు.పశ్చిమ దేశాలలో కొంతమంది ఇప్పుడు రాజకీయాలను, ప్రపంచ సంఘటనలను అర్థం చేసుకోవడానికి ఆస్ట్రాలజీ సహాయం తీసుకోవడం ప్రారంభించినట్లు కనిపిస్తోంది. ఈ ధోరణి యూరప్, అమెరికాలో పరిమితమే కావచ్చు కానీ, దానిపై ప్రజలకు ఆసక్తి పెరుగుతున్నట్లు కనిపిస్తోంది.టిక్‌టాక్‌లో లెక్కలేనన్ని జ్యోతిష్కుల వీడియోలు కనిపిస్తున్నాయి, వాటిలో చాలావరకు ఉత్తర అమెరికాకు సంబంధించినవి. ఈ వీడియోలలో జ్యోతిష్కులు భౌగోళిక రాజకీయాలపై అంచనాలు వేస్తున్నట్లు ఉంది. తరచుగా వారు చార్టుల ముందు కూర్చుంటున్నారు. అమెరికా, ఇరాన్, యూరప్ దేశాలు ఏర్పడిన సమయంలో సూర్యుడు, చంద్రుడు, నక్షత్రాలు ఏ స్థానంలో ఉన్నాయో ఈ చార్టులు వివరిస్తాయని వారు చెబుతున్నారు.అలాంటి ఒక వైరల్ వీడియోలో జ్యోతిష్కుడు మాట్లాడుతూ "డోనల్డ్ ట్రంప్‌కు ఇరాన్‌లో యురేనస్ తిరోగమన రేఖలో ఉంది. ఇది అస్థిర సంబంధాలను సూచిస్తుంది" అని చెప్పారు.ఇరాన్‌పై అమెరికా దాడి చేసిన తర్వాతి రోజు ఈ వీడియో పోస్ట్ చేశారు. అదే రోజు, ఇరాన్ జూలై 1 లేదా 2 తేదీల్లో ప్రతీకారం తీర్చుకుంటుందని మరొక ఇన్‌ఫ్లుయెన్సర్ ఒక వీడియోలో ఆరోపించారు. ఇటువంటి అంచనాలు తరచుగా తప్పుగా తేలాయి. కానీ అలాంటి కంటెంట్‌కు కొరత లేదు.గత ఐదు సంవత్సరాలుగా గూగుల్ ట్రెండ్స్‌లో "జ్యోతిష్య శాస్త్రం", "యుద్ధం" వంటి పదాలతో కూడిన శోధనలు పెరిగాయి. కోవిడ్, రష్యా-యుక్రెయిన్ యుద్ధం, భారత్-పాకిస్తాన్ వివాదం, ఇరాన్‌పై అమెరికా దాడి సమయంలో ఇటువంటి పోకడలు కనిపించాయి.తెహ్రాన్‌లో 2025 జూన్‌లో బాంబు దాడి జరిగినప్పుడు లండన్‌లో నివసిస్తున్న ఒక ఇరానియన్ మహిళ తాను ఒక జ్యోతిష్కుడిని సంప్రదించానని చెప్పారు. ఇరాన్‌లో నివసిస్తున్న ఆమె సోదరి కూడా అదే చేసినట్లు చెప్పారు. ఇద్దరూ భవిష్యత్తు గురించి భరోసా, స్పష్టత కోసం ఎదురు చూస్తున్నారు."ప్రధాన భౌగోళిక రాజకీయ సంక్లిష్టతలను అర్థం చేసుకోవడానికి జ్యోతిష్య శాస్త్రాన్ని ఉపయోగించడమనే ది అంత మంచి ఆలోచన కాదు" అని కెనడాలోని వాటర్లూ విశ్వవిద్యాలయంలో కల్చరల్ సోషియాలజీ, రిలీజియన్ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ గాలెన్ వాట్స్ అన్నారు.న్యూయార్క్‌కు చెందిన జ్యోతిష్కురాలు అలీజా కెల్లీ తన పనిపై పెరుగుతున్న ఆసక్తిని స్వాగతిస్తున్నారు. కానీ, సోషల్ మీడియాలో తాను చూసే కొంత సమాచారం నైతికత గురించి ఆందోళన చెందుతున్నట్లు తెలిపారు."అణు దాడి లేదా మూడో ప్రపంచ యుద్ధం ప్రారంభం విషయానికి వస్తే, 90 సెకన్ల వీడియో చూపించడం నైతిక మార్గం కాదు" అని కెల్లీ అభిప్రాయపడ్డారు."ఇటువంటి వీడియో క్లిప్‌లు సంచలనాత్మకంగా ఉంటాయి కాబట్టి ఆకర్షిస్తాయి" అని ఆమె అన్నారు.అయితే, ప్రజలు తమ దేశంలోని రాజకీయ సంఘటనలను అర్థం చేసుకోవడానికి నక్షత్రాల వైపు మొగ్గు చూపుతుండటం కెల్లీ గమనించారు.ట్రంప్ 2016లో హిల్లరీ క్లింటన్‌ను ఓడించి అమెరికా అధ్యక్ష పదవిని గెలుచుకున్నప్పుడు ఆమెకు మొదటిసారిగా ఇలా అనిపించింది. ఆ సమయంలో ఆమె ఒక వాచ్ పార్టీలో ఉన్నారు, అక్కడ అతిథులందరూ టీవీకి అతుక్కుపోయారు."నేను జ్యోతిష్కురాలిని కాబట్టి, జనం నా దగ్గరకు వచ్చారు. ఇపుడేం జరుగుతుంది, హిల్లరీ చార్ట్ ఏం చెబుతుంది, ట్రంప్ చార్ట్ ఏం చెబుతుంది? అని అడగడం ప్రారంభించారు. భౌగోళిక రాజకీయ సంఘటనలను ఇంత స్పష్టంగా, నిర్దుష్టంగా అర్థం చేసుకోవడానికి ప్రజలు జ్యోతిష్యశాస్త్రాన్ని ఆశ్రయించడం మొదటిసారి చూశాను" అని కెల్లీ అన్నారు.కోవిడ్ కూడా ఒక మలుపు, అప్పుడు చాలామంది జ్యోతిష్య శాస్త్రం వైపు మొగ్గు చూపారు. ఈ సమయంలోనే కాస్సీ



లెవెంతల్ అనే మహిళ జ్యోతిష్య శాస్త్రం సహాయం తీసుకోవడం ప్రారంభించారు. ఆ సమయంలో ఆమె తల్లిదండ్రులు క్యాన్సర్‌కు చికిత్స పొందుతున్నారు.తన తల్లిదండ్రులు ఎప్పుడు మరింత జాగ్రత్తగా ఉండాలో తెలుసుకోవడానికి గ్రహ స్థానాలను మార్గదర్శకంగా ఉపయోగించానని కాస్సీ తెలిపారు.
అమెరికన్ రాజకీయాలను అర్థం చేసుకోవడానికి కూడా కాస్సీ జ్యోతిష్యాన్ని ఉపయోగించడం ప్రయత్నించారు. "భావోద్వేగాలు, వివరణలతో ముడిపడి ఉన్న డోనల్డ్ ట్రంప్ జాతకం ప్రకారం ధనురాశిలో చంద్రుడు ఉన్నాడు. ఇది అగ్ని రాశి.
అందుకే ట్రంప్ భావోద్వేగాలు తక్షణ ప్రతిస్పందనలుగా కనిపిస్తుంటాయి."సాంకేతికంగా చెప్పాలంటే, జ్యోతిష్య శాస్త్రం ఆధ్యాత్మికమైనది, మతపరమైనది కూడా" అని డాక్టర్ గాలెన్ వాట్స్ప్రపంచవ్యాప్తంగా జ్యోతిష్య శాస్త్రం గురించి భిన్నమైన అభిప్రాయాలున్నాయి. భారతదేశంలో చాలామంది జ్యోతిష్య శాస్త్రాన్ని సీరియస్‌గా పరిగణిస్తారు. వివాహానికి ముందు జాతకాలను సరిపోల్చుతారు. జ్యోతిష్కుడి సలహా ఆధారంగా కుటుంబ సభ్యులు వివాహ సంబంధాన్ని ఏర్పరచుకోవాలా, వద్దా అని నిర్ణయించుకుంటారు.అయితే, పాశ్చాత్య దేశాలలో మాత్రం జ్యోతిష్య శాస్త్రాన్ని స్వీయ అవగాహన కోసం ఉపయోగిస్తున్నారని డాక్టర్ వాట్స్ చెప్పారు.పశ్చిమ దేశాలలో జ్యోతిషశాస్త్రానికి పెరుగుతున్న ప్రజాదరణ గురించి వార్తలు ఉన్నప్పటికీ, ప్యూ సెంటర్ నుంచి వచ్చిన డేటా ప్రకారం, అమెరికాలో దీనిని ఉపయోగించే వారి సంఖ్య దాదాపు స్థిరంగా ఉంది. 2017, 2024లలో దాదాపు 27 శాతం మంది అమెరికన్లు జ్యోతిష్య శాస్త్రాన్ని నమ్ముతామని చెప్పారు.
గణాంకాలు భిన్నమైన చిత్రాన్ని చూపిస్తున్నప్పటికీ, నమ్మకం పెరిగిందనే ఎందుకు అనుకుంటున్నారు? మతం, ఆధ్యాత్మికతను గతంలో చర్చనీయాంశంగా పరిగణించలేదని, ముఖ్యంగా మీడియాలో ఈ ధోరణి లేదని డాక్టర్ వాట్స్ చెప్పారు. కానీ, 2016లో ట్రంప్ అధ్యక్షుడిగా ఎన్నికైన తర్వాత, "భౌగోళిక రాజకీయ దృశ్యంలో భారీ మార్పు"వచ్చిందని తెలిపారు."గతంలో చర్చించడం అసాధ్యమని భావించిన విషయాల గురించి మనం ఇప్పుడు మాట్లాడుతున్నాం. అందుకే ప్రజలు ఇప్పుడు జ్యోతిష్య శాస్త్ర గణనలను చూస్తారనే వాస్తవం గురించి మరింత బహిరంగంగా ఉన్నారు" అని అన్నారు.అయితే, చాలామందికి జాతకాలు వినోదం, ఓదార్పు లేదా మార్గదర్శకత్వాన్ని అందించగలవని డాక్టర్ వాట్స్ అన్నారు.ప్రపంచ సంఘటనలు చాలా క్లిష్టంగా ఉండటం వలన నిపుణులు కూడా వాటిని పూర్తిగా అర్థం చేసుకోలేరు. కానీ, సంక్షోభాలను అర్థం చేసుకోవడానికి జ్యోతిషశాస్త్రంపై ఆధారపడటం వల్ల ఇప్పటికే విభజితమైన సమాజం మరింతగా చీలిపోతుందని అభిప్రాయపడ్డారు.

# ఇన్సూరెన్స్ కడుతున్నారా?.. జీఎస్టీ మినహాయింపు మీకు లాభమా.. నష్టమా?

సామాన్యులకు గుడ్ న్యూస్ చెప్పి జీఎస్టీ కౌన్సిల్ అందరినీ ఆశ్చర్యపరిచింది. ఆరోగ్య, జీవిత బీమా పాలసీలపై ఇప్పటివరకు ఉన్న 18 శాతం జీఎస్టీని పూర్తిగా రద్దు చేసింది. ఈ నిర్ణయం వల్ల ప్రీమియంలు గణనీయంగా తగ్గుతాయని అందరూ భావించారు. అయితే, ఒక నివేదిక మాత్రం వినియోగదారులకు షాక్ ఇచ్చేలా ఉంది. జీఎస్టీ మినహాయింపు ఉన్నా, ప్రీమియంలు మాత్రం పెరగవచ్చని ఆ నివేదిక చెబుతోంది. మరి ఈ విచిత్ర పరిస్థితి ఎందుకు వచ్చిందో తెలుసుకుందాం.%జీఎస్టీ కౌన్సిల్ తీసుకున్న ఒక నిర్ణయం ఇప్పుడు ఆరోగ్య బీమా రంగంలో కొత్త చర్చకు దారి తీసింది. వ్యక్తిగత జీవిత, ఆరోగ్య బీమా పాలసీలపై జీఎస్టీని పూర్తిగా తొలగిస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఈ కొత్త నిబంధన సెప్టెంబర్ 22, 2025 నుంచి అమల్లోకి వస్తుంది. ఈ నిర్ణయంతో బీమా ప్రీమియంలు తగ్గుతాయని అందరూ భావించారు. కానీ, దీనివల్ల ప్రీమియంలు పెరగవచ్చని కొందరు నిపుణులు హెచ్చరిస్తున్నారు. సాధారణంగా కంపెనీలు తమ వ్యాపార నిర్వహణ ఖర్చులపై ఇన్‌పుట్ ట్యాక్స్ క్రెడిట్ (%xుజ%) పొందుతాయి. ఈ ఖర్చులలో డిస్ట్రిబ్యూషన్ కమిషన్లు, రీఇన్సూరెన్స్ వంటివి ఉంటాయి. ఇప్పుడు




పాలసీలను పన్ను మినహాయింపు పరిధిలోకి తీసుకురావడంతో, కంపెనీలు ఈ %xుజ% ప్రయోజనాన్ని కోల్పోతాయి. ఈ నష్టాన్ని భర్తీ చేసుకోవడానికి అవి తమ పాలసీల టారిఫ్‌లను 3 నుంచి 5 శాతం వరకు పెంచే అవకాశం ఉందని కొటక్ ఇన్‌స్టిట్యూషనల్ ఈక్విటీస్ నివేదిక తెలిపింది. ఇది బీమా రంగంలో ఒక పెద్ద సవాలుగా మారవచ్చు.ఈ పరిస్థితి వినియోగదారులకు కొంత గందరగోళాన్ని సృష్టించవచ్చు. ప్రీమియంలు పెరిగినా, పాలసీదారులు చెల్లించాల్సిన మొత్తం ధర మాత్రం తగ్గుతుంది. ఎందుకంటే, ఇప్పుడు 18 శాతం ఉన్న జీఎస్టీ పూర్తిగా తొలగిపోతుంది. కంపెనీలు తమ టారిఫ్‌లను 3-5 శాతం పెంచినా, వినియోగదారులకు మొత్తం ఖర్చు 12-15 శాతం వరకు తగ్గుతుంది. ఈ ధరల తగ్గింపు వల్ల దేశంలో ఆరోగ్య బీమాకు గిరాకీ గణనీయంగా పెరుగుతుందని పరిశ్రమ వర్గాలు అంచనా వేస్తున్నాయి. ఈ నిర్ణయం వల్ల బీమా లేని లక్షల మంది ప్రజలు కొత్తగా పాలసీలు తీసుకోవడానికి ముందుకు వస్తారు. తద్వారా ఆరోగ్య బీమా రంగం మరింత విస్తృతమవుతుంది.ఈ కొత్త విధానం సామాన్య ప్రజలకు ఒక రకంగా మేలు చేస్తుంది.